ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, ఆగస్ట్ 28, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము-2, నంబరు-9,

జయనామ సంవత్సరం, భాద్రపదం-6.

**THURSDAY, THE 28th DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 2, NO.9,**

**6TH BHADRAPADAM, 1936 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**గురువారం, ఆగస్ట్ 28, 2014.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు.
(2) సభా సమక్షంలో ఉంచిన పత్రం.
(3) లఘుచర్చ – రాష్ట్రంలో కార్మిక విధానం.

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**THURSDAY, THE 28TH DAY OF AUGUST, 2014**
(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

MR. CHAIRMAN: Now, Question Hour. Question Nos. 7496(81), 7558(82), 7378(83) and 7288(84) are postponed at the request of the Members.

## రెవెన్యూ సదస్సులు

ప్రశ్న నెం. 7439 ( 85 )

సర్వశ్రీ బి. చెంగల్ రాయుడు, రుద్రరాజు పద్మ రాజు, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ సదస్సులు నిర్వపించారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి గారు (శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి):

అ) అవునండీ

ఆ) 1. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 మరియు 2013 సంవత్సరాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది.

2. 2012 సంవత్సరంలో

రెవెన్యూ సదస్సులలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు సంబంధించి 3,65,456 పిటీషన్లు అందాయి. అందులో 2,65,927 పిటీషన్లను ఆమోదించి, 99,529 పిటిషన్లను తిరస్కరించడమయింది.

3. 2013 సంవత్సరంలో

రెవెన్యూ సదస్సులలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు సంబంధించి 5,79,561 పిటీషన్లు అందాయి. అందులో 4,71,103 పిటీషన్లను ఆమోదించి, 94,840 పిటీషన్లను తిరస్కరించడం జరిగింది.

శ్రీ బి. చెంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఆమోదించిన లిస్టును సభ ముందుంచినందుకు ఉప ముఖ్య మంత్రిగారికి మీ ద్వారా ధ్యవాదాలు తెలియజేస్తున్నాను. వాటిపై తీసుకున్న చర్యలను కూడా సభముందుకు తీసుకువస్తే సంతోషిస్తాం. మీరు ప్రస్తుతం ఇచ్చిన లిస్టులోని సమస్యలను గడచిన రెండు సంవత్సరాల్లో ఎన్నిటిని పరిష్కరించారు. ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలేమైనా ఉన్నాయా? రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల కోసం రెవెన్యూ సదస్సులలో చాలా అప్లికేషన్లు వచ్చిన మాట వాస్తవమేనా, వచ్చి ఉంటే వాటిలో ఎన్ని పరిస్కరించబడ్డాయి? సరిహద్దులను సరిగా ఫిక్స్ చేయాలని కూడా సర్వేయర్లకు చాలా పిటీషన్లు ఇచ్చారు. ఇప్పటికీ సర్వే జరుగక చాలా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సర్వేయర్ల కొరత ఇంకా ఉంది, దాని గురించి ఏమైనా పరిష్కార మార్గం ఉన్నదా, ఉంటే, చర్యలేమైనా తీసుకుంటున్నారా?

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి : అధ్యక్షా, నేను ఇచ్చిన సమాధానంలోనే సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఉంది, ఎన్ని పిటీషన్లు తిరస్కరించబడ్డాయి, ఎన్ని అమోదించబడ్డాయి అని. వారు దానిని సరిగా విన్నట్లు లేదు. 2012 సంవత్సరంలో రెవెన్యూ సదస్సులలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు సంబంధించి దాదాపు 2,65,927 పిటీషన్లు ఆమోదించి. 99,529 పిటిషన్లను తిరస్కరించడమయింది. అందులో అందిన పిటీషన్లు 3,65456. 2013లో మొత్తం 5,79,561 పిటీషన్లు అందాయి. అందులో 4,71,103 పిటీషన్లను ఆమోదించి, 94,840 పిటీషన్లను తిరస్కరించడం జరిగింది. సభ్యులు అడిగే ప్రశ్నలో ఇంకా ఏమైనా చర్యలున్నాయా అనే విధంగా అడుగుతున్నట్లు నాకు అర్థమవుతుంది. రాష్ట్ర విభజన దృష్ట్యా, గవర్నరు గారి పాలన అమలులో ఉన్నందున స్వీకరించిన పిటీషన్లను పెండింగ్‌లో పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. మరలా ఫిబ్రవరి మాసం 2014లో రెవెన్యూ సదస్సులను జరపాలను నిర్ణయించాం, కానీ అది వాయిదా పడింది. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ దిశగా ఇంకా ఆలోచన చెయ్యలేదు.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, రెవెన్యూ సదస్సుల ద్వారా అప్లికేషన్లను స్వీకరించే అంశాలను ఏడుగా నిర్ణయించారు, ఆ ఏడు అంశాల పరిధిలో లేని అంశాలను తిరస్కరించారు. ప్రస్తుతం ఈ ఆమోధిత లిస్టులో పరిష్కరించబడిన కేసుల వివరాలు లేవు. వాటి సంఖ్య ఎంత? రెవెన్యూ సదస్సుల్లో రైతులు పట్టాదారు పుస్తకాలకు, టైటిల్ డీడ్‌ల కొరకై పెట్టిన అప్లికేషన్లు ఇంకా పరిష్కారం కాలేదు. ఒకటవ విడతలో రైతులు ఇచ్చిన అప్లికేషన్లు ఇంకా పరిష్కరించబడలేదు, మీరు ప్రస్తుతం ఐదవ విడత రెవెన్యూ సదస్సులను నిర్వహించడం వల్ల ఫలితమేముంటుందని రైతులకు ఇచ్చిన రిసీట్స్‌ను తీసుకెళ్లి అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి శీ రఘువీరా రెడ్డి గారిని ప్రశ్నించడం జరిగింది. కనుక ఈ ఆమోదిత లిస్టులో పరిష్కరించబడిన కేసులెన్ని ఉన్నాయి, పరిష్కారం కానివి ఎన్ని ఉన్నాయి? దయచేసి సభ దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి : మీకు ఇచ్చిన సమాధానాన్ని ఒకసారి సరిగా చదవండి, అందులోనేనే సమాధానం ఉంది. ఎన్ని కేసులు పరిష్కరించబడ్డాయి, ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరించబడ్డాయి అనే వివరాలున్నాయి.

శ్రీ బి. చంగల్ రాయుడు : అందులో స్వీకరించి, ఆమోదించి తిరస్కరించిన వివరాలే ఉన్నాయి, కానీ పరిష్కరించబడిన కేసుల వివరాలు లేవు. యాక్షన్ టేకన్ రిపోర్టు లేదు.

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి : ఇక్కడ చాలా స్పష్టంగా ఉంది, దాన్ని చదువుతాను వినండి. 2012 సంవత్సరంలో రెవెన్యూ సదస్సులలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు సంబంధించి 3,65,456 పిటీషన్లు అందాయి. అందులో 2,65,927 పిటీషన్లను ఆమోదించి, 99,529 పిటిషన్లను తిరస్కరించడమయింది.

ఉ. 10.10

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, రెగ్యులర్ సదస్సులో సివిల్ సప్లైస్ ఇచ్చారు. రెవెన్యూ శాఖవారు అప్లికేషన్స్ రిసీవ్ చేసుకుంది మాత్రం వాస్తవం. సంబంధం లేనటువంటి క్వశ్చన్‌ను, ఆ పిటీషన్స్‌ను రిజెక్టు చేసింది వాస్తవం. పరిష్కరించబడ్డాయని అంటున్నారు. మీరు పరిష్కరించినటువంటి పిటీషన్స్ ఎన్ని? పరిష్కరించాల్సినటువంటి పిటీషన్స్ ఎన్ని?

మిస్టర్ ఛైర్మన్ : 2,60,000 చిల్లర వరకు పిటీషన్స్ ఉన్నాయి.

శ్రీ బి.చంగల్ రాయుడు : అప్రూవ్ ఇవ్వడానికీ, పరిష్కారానికి తేడా ఉంది.

శ్రీ ఎం.వి.యస్ శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం) ః అధ్యక్షా, ఆమోదించడమంటే I am accepting అని. పరిష్కరించడమంటే action taken. అంటే disposed అని. Disposed ఎన్ని అని అడిగితే తెలుస్తుంది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి ః పరిష్కరించడానికి మళ్ళీ రెవెన్యూ సదస్సులు పెట్టాలి. ఆ విషయం ఇంతవరకూ మా ప్రభుత్వ ఆలోచనలో లేదు. ఈ ప్రభుత్వం ఆలోచన చేసిన తరువాత వారడిగినటువంటి దానికి సరైన సమాధానం దొరుకుతుంది. ఇప్పటివరకైతే ఇంకా రిజెక్టు చేసిన దాని గురించి, ఏమి చేస్తున్నారనే దాని గురించి ఏమీ చెప్పలేము. అలాగే ఆమోదించిన వాటి మీద కూడా రెవెన్యూ సదస్సులు మళ్ళీ పెట్టాలి కదా? మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూసదస్సులు పెట్టాలా, వద్దా అనే ఆలోచన చేయలేదు. ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెడితే తప్పనిసరిగా మీరు చెప్పిన పాయింట్‌ను కన్సిడర్ చేస్తాము.

శ్రీ బి.చంగల్ రాయుడు ః అధ్యక్షా, నాకు కృష్ణమూర్తి గారంటే మంచి గౌరవం. ఇక్కడ సబ్జెక్టు ఏమిటి? మీకు అప్లికేషన్స్ వచ్చాయి. అయ్యా, తహశిల్దారుగారూ, మా పేరుతో ఇంత రిజిస్ట్రేషన్ జరిగిందనీ, మాకు పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ ఇవ్వండని ఒక అర్జీ ఇచ్చారు. మళ్ళీ వాటికోసం రెవెన్యూ సదస్సులు అవసరమా? అసలు పర్పస్ పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడానికే ఈ సదస్సులు పెట్టింది. మీకు అర్జీలు వచ్చాయి. దానిని పరిష్కరించడానికి మళ్ళీ రెవెన్యూ సదస్సులెందుకు? రెవెన్యూ సదస్సులు అవసరంలేదు. మీ దగ్గరున్న పిటీషన్స్‌ను పరిశీలించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చేసెయ్యండి. దీనికి సదస్సులు అవసరంలేదు. సర్వేదారుని పిలిపించి కొలతలు వేయించండి. లేదా కొత్తగా మీ పద్ధతులలో వాటిని సర్వే చేయించండి. మీరు అప్రూవ్ చేసిన దానిమీద యాక్షన్ టేకన్ రిపోర్టు సభ దృష్టికి ఎప్పుడు పెడ్తారు? మీ ముందు అలాంటి ఆలోచన ఏదైనా ఉందా?

MR CHAIRMAN : Approved can be taken as disposed.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి ః యాక్షన్ టేకెన్ అనేది వాళ్ళు అడుగుతున్నారు. మేము తప్పనిసరిగా ఏదైతే ఆమోదించబడినాయో వాటికి సంబంధించి వెంటనే పరిష్కారం చేయాలని యం.ఆర్.ఓలకు, వి.ఆర్.ఓలకు, ఆర్.డి.ఓలకు సూచనలు, ఉత్తర్వులు ఇస్తాము. ఈ మధ్యలో డివిజన్ వల్ల ఈ గ్యాప్ ఏర్పడిందని మీకందరికీ బాగా తెలుసు. ఈ డివిజన్‌వల్ల వచ్చిన గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేసి తప్పనిసరిగా రెవెన్యూ డిపార్టుమెంట్ చర్య తీసుకుని ఆమోదిస్తుంది.

## రాష్ట్రంలో 104, 108 సేవలు

ప్రశ్న నెం. 7326 (86)
శ్రీ ఆదిరెడ్డి అప్పారావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో 104, 108 సేవలు సక్రమంగా పనిచేయడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, సహాయ సేవలను పటిష్టవంతంగా అమలుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రిగారు (డా. కామినేని శ్రీనివాస్):

అ) లేదండీ, ఇది వాస్తవం కాదు.

ఆ) సేవలను మెరుగుపరచడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1) వాహన శ్రేణిని పటిష్ఠపరచేందుకు 145 కొత్త అంబులెన్సులను ప్రవేశపెట్టడమయింది.
2) శిశుపరమైన ఎమర్జెన్సీలను పటిష్ఠపరచేందుకు ఏడు నియోనాటల్ అంబులెన్సులను మంజూరు చేయడమయింది.
3) అత్యవసర చికిత్స నిర్వహణలో అత్యవసర చికిత్స నిర్వహణ టెక్నీషియన్లకు, పైలట్లకు నియతకాలిక శిక్షణను ఇవ్వడం
4) ప్రగతి సూచికలపై క్రమబద్ధ పర్యవేక్షణ
5) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ద్వారా 108 సర్వీసుల నియతకాలిక సమీక్ష.
6) 104 సర్వీసులను సీనియరు ప్రజారోగ్య అధికారులు సునిశితంగా పర్యవేక్షించడం.
7) ఒక్కొక్క ఎంహెచ్‌యుకు నెలకు రూ.17,000 /- నుండి రూ.40,000 /- విలువ మేరకు మందులను పెంపుదల చేయడమయింది

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, 104, 108 సర్వీసులు సక్రమంగా పనిచేయని విషయం వాస్తవం కాదని మంత్రివర్యులు అంటున్నారు. నిజం చెప్పాలంటే 104, 108 వాహనాలు అసలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయా? అవి ఎక్కడున్నాయని ఒకసారి ఆలోచిస్తే అసలు 104 యొక్క ముఖ్య ఉద్దేశం పారా మెడికల్, నాన్ పారామెడికల్ సిబ్బందితోటి పేదల వద్దకు డైరెక్టుగా అనుపత్రినే తీసుకెళ్తారనే ఉద్దేశంతోటి అంటే పేద ప్రజలకు వైద్యం బాగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఆరోజున దివంగత వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు ఈ సేవలను ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే నిర్ణీత సమయంలో అంటే ఆగస్టు 28కు నిర్వహిస్తే, మళ్ళీ నెల 28వ తేదీకి అదే ప్రాంతానికి వెళ్ళి వాళ్ళకి టెస్టులు చేయించి మందులిచ్చి, మళ్ళీ అదే క్రమం తప్పకుండా వెళ్ళి ఒక మండలంలో ఒకచోట పేద ప్రజలందర్నీ రమ్మనమనడం, ఇంకా అవసరమైతే అత్యవసరంగా ఫోన్ చేసి చెప్తే అందుబాటులో ఉండి వైద్యం చేసేటటువంటి క్రమంలో ఉన్నదే 104.

ఇక 108 అంటే ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగితే 108కు ఫోన్ చేసిన ముప్పై నిముషాలలోపే వచ్చి వాళ్ళకి సేవలు అందించేటటువంటి మంచి కార్యక్రమం. రాజమండ్రిలో 108 వాహనాలు ఆర్.డి.ఓ ఆఫీసు వెనకాల ఉన్నాయి. అవి టైర్లు పాడైపోయి హీనస్థితిలో ఉన్నాయి. అసలవి సేవలందిస్తున్నాయా? లేదా అనేది అనుమానమే. ఆ వాహనాలకి పెట్రోల్ కొట్టించుకునే పరిస్థితి కూడా లేదనే విషయం కూడా మా దృష్టికి రావడం జరిగింది. కాబట్టి మీరు మెరుగుపరచడానికి చర్యలు తీసుకున్నామంటున్నారు. వాహన శ్రేణిని పటిష్ఠపరచడానికి కొత్త అంబులెన్స్‌లు, పిల్లలకోసం అంబులెన్స్‌లు మంజూరు చేయడం ఇవన్నీ మంచిదే. అలాగే స్పెషలిస్టులైన డాక్టర్లు కూడా లేరు. రాజమండ్రిలో ఏ.పి.వైద్య విధాన పరిషత్తులో నలుగురు స్పెషలిస్టులకు నలుగురు ఎం.బి.బి.యస్‌లు ఉన్నారు కానీ స్పెషలిస్టులు లేరు. ఈ విధంగా కొరతలో ఉన్నప్పుడు ఈ అంబులెన్స్‌లు మంజూరు చేయడం చాల సంతోషమే. కానీ అందులో డాక్టర్ల పరిస్థితి ఏమిటి?

నిజం చెప్పాలంటే 104, 108 సేవలు సక్రమంగా జరగడం లేదు. అసలవి ఎక్కడున్నాయో వాటిని పట్టించుకునే పరిస్థితి కూడా లేదు. గతంలో 95%, 5% కాంబినేషన్‌తో జి.వి.కె వాళ్ళు చేసేవారు. ఇవాళ కూడా అంత శ్రద్ధ చూపినట్లుగా లేదు. 108 వాహనాలు ఆగిపోయి, మూలనపడి ఆర్‌డిఓ కార్యాలయం దగ్గర మాకు దర్శనమిస్తున్నాయి. కావున అటువంటి పరిస్థితి లేకుండా, ఆనాడు దివంగత రాజశేఖర్‌రెడ్డిగారు పెట్టిన వీటిని పునరుద్ధరించి 104, 108 అనే వాహనాలు ప్రజల్లోకి వచ్చి, ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని తమ ద్వారా మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

ఉ.10.20

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, సర్వీసులు 108, 104 యొక్క ఉద్దేశ్యం సర్తైనదైనప్పటికి, దానిని అమలు చేస్తున్న తీరులో తీవ్రమైన బలహీనతలు చోటు చేసుకుంటున్న దృష్ట్యా ఇది ఒక కార్పొరేట్ బాధ్యత క్రింద ప్రభుత్వం వదలిపెట్టింది. మొత్తం 95 శాతం ఖర్చులు ప్రభుత్వం పెట్టుకుంటూ 4, 5 శాతం ప్రైవేటు సంస్థ పెట్టుకుంటూ పెత్తనం అంతా వారే నిర్వహిస్తున్నటువంటి క్రమంలో ఆశించిన మేరకు దీనివల్ల ప్రజలకు లబ్ది చేకూరడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రధానంగా ఈ వాహనాలు, ప్రైవేటు వైద్యశాలలకు తీసుకునిపోతే ప్రైవేటు వైద్యశాలకు ఎందుకు తీసుకుపోయారు, ప్రభుత్వ వైద్యశాల ఉంది అంటారు. ప్రభుత్వ వైద్యశాలకు తీసుకునిపోతే ఈ రూల్స్ ప్రకారం ప్రమాదం జరిగిన తరువాత వెంటనే ఏది దగ్గర ఉంటే ఆ జరిగినటువంటి ప్రమాదానికి సంబంధించినటువంటి సానుకూల ఫలితాలు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడకు తక్షణమే తీసుకుపోవాలి. ప్రభుత్వ వైద్యశాలలే అనేటటువంటి నిబంధన లేదు అని ఒక వైపు చెబుతారు. మొత్తంమీద ఈ కార్పొరేట్ యజమాన్యాల క్రిందకు దీనిని వదలి పెట్టినందువల్ల జిల్లా కలెక్టరు గారు దీనికి కోఆర్డినేటర్ గా జిల్లాలో ఉంటారు. ఈ నోడల్ ఏజన్సీ గాని లేకపోతే ఈ కార్పొరేట్ సంస్థ గాని ప్రభుత్వం ఇస్తున్నటువంటి డబ్బులకు సంబంధిచిన గత ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన వచ్చింది. ఈ సందర్భంగా నేను గౌరవమంత్రి గారిని కోరేది ఏమిటంటే ఖచ్చితమైనటువంటి కోడ్‌ని వర్క్‌ఔట్ చేసేసి అక్కడ వాహనాలలో పనిచేస్తున్నటువంటి వారికి ఇవ్వాలి. దానికి ఏమ్తైనా వర్క్‌ఔట్ చేశారా? రెండవది, వీటిని నిర్వహణకి సంబంధిచినటువంటి విషయంలో 108 సర్వీసు సిబ్బందికి సంబంధిచినటువంటి సంఘాల ప్రతినిధులు కూడా జిల్లాల వారీగా పెట్లుకున్నట్లయితే దీనిని అత్యంత త్వరితంగా రోగులకు ప్రమాదం అయినటువంటి వారికి వైద్యశాలకు తీసుకుపోయే దానికి అవకాశాలు ఉన్నటువంటి క్రమంలో ఉద్యోగులు పాల్గొనే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ 108 మరియు 104 సర్వీసులకి సంబందించి, ఈ మధ్యకాలంలో అనుకున్న స్థాయిలో జరుగుతున్నట్లుగా అనిపించడం లేదు. దానికి గల కారణాలు ఏమిటో గౌరవనీయులైన మంత్రిగారు తెలియచేయాలి. మరీ ముఖ్యంగా చూసినట్లయితే 108 సర్వీసు అనేటటువంటిది నిజంగా ఎంత గొప్ప సేవలు అందిస్తోందో ఈ మద్యకాలం వరకు కూడా, ఇప్పటికీ అందించవచ్చు కానీ, కాస్త కుంటుపడినట్లు కనిపిస్తోంది. మరీ చిన్న, పెద్ద తేడా లేకుండా అత్యవసర పరిస్థితుల్లో ఒకసారి ఆ నంబర్ నొక్కిన ఖచ్చితంగా 20 నిమిషాలలో అక్కడ వాలి, అక్కడ ఉన్నటువంటి క్షతగాత్రులను తీసుకువెళ్లి, వైద్యశాలలో చేర్పించేటటువంటి పరిస్థితి చాలా గొప్ప విప్లవాత్మకమైనటువంటిది. మన రాష్ట్రంలో

ప్రారంభించిన తరువాత యావత్తు భారతదేశంలో మిగిలిన రాష్ట్రాలలో కూడా ఈ సర్వీసును అమలుపరచడం జరిగింది. ఆ సర్వీసును ప్రారంభించడం తొలిసారిగా మన రాష్ట్రమేనని గర్వంగా చెబుతున్నాను. దీనికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం యొక్క వాటా 95 శాతం, మిగిలిన 5 శాతం మిగతావారు. అది ఎవరైనా కావచ్చు. 95శాతం నిధులను రాష్ట్రప్రభుత్వం భరించినతరువాత 5 శాతం ప్రయివేటు వారు చేసినప్పటికీకూడా ఏ విధమైనటువంటి సరియైనటువంటి రీతిలో ఇది జరగకపోవడం అత్యంత శోచనీయం. దీని మీద ఖచ్చితంగా రాష్ట్రప్రభుత్వంలోని ఆరోగ్యశాఖ తగిన చర్యలు తీసుకోవాలి. దానిని సక్రమంగా జరిపించేలా మరలా పట్టాలమీదకుతీసుకురావాలని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

డా . కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, 104 అనేది రెండు సర్వీసులు, ఒకటి కాల్ సెంటర్ అది ఇప్పుడు ఆరోగ్యశ్రీ నిర్వహిస్తున్నది. పూర్వము ఆయన చూసే వారు. దానికి రోజు పదివేల నుండి పన్నెండువేల కాల్స్ వస్తాయి. అది ఏ వైద్యశాలకి వెళ్లాలి, రక్తం గురించి అలాగే మందుల గురించి విచారణ చేస్తూ ఉంటారు. రెండవది ఫిక్స్‌డ్ డే సర్వీసు. ఒక పి.హెచ్.సి మూడు కిలోమీటర్లు దాటిన గ్రామాలన్నీ, నెలలో ఒకసారి కవర్ చేయాలి. రెండవ దాంట్లోఒక డ్రైవర్, టెక్నీషియన్, అటెండర్, 7 రకాల పరీక్షలు చేస్తారు అక్కడ. 42 రకాల మందులు ఉంటాయి. ఈ సర్వీసు ప్రతిరోజు ఫిక్స్‌డ్ సర్వీస్. ఇకపోతే, 108 సర్వీసు గురించి ఇప్పుడు వంద శాతం నిధులను ప్రభుత్వమే భరిస్తుంది. కాకపోతే, 2011వ సంవత్సరంలో వాళ్లతో ఒక ఒప్పదం 2016వ సంవత్సరం వరకు చేసుకోవడం జరిగింది. ఇప్పుడు ఆ సర్వీసు క్రింద 436 వాహనాలు పని చేస్తున్నాయి. దాంట్లో కొన్ని కొన్ని లోపాలు మా దగ్గర కూడా వచ్చాయి. అవి సవరించడానికి మావంతు ప్రయత్నము చేస్తాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః ఈ మధ్య కాలంలో పత్రికలలో ఈ 108 సర్వీసుకి వేరే నంబరు ఇవ్వాలని అక్కడక్కడ చూశాము, 999 అని 555 గా మార్చే ఆలోచన ఏమైనా ఉంది అంటారా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్)ః అధక్షా, ఈ 104 సర్వీసు బేసికల్లీ ప్రిస్క్రిప్షన్ గురించి వివరిస్తుంది. గ్రామాలలో most of the people are illiterates and not that much educated people. వారికి ఏదైనా కడుపునొప్పి వస్తే ఏమందు వాడాలో చూసుకోవాలి. మొత్తం ఏడు పరీక్షలు జరుగుతాయని మంత్రిగారు చెప్పారు కానీ అవి జరుగుతున్నట్లుగా కనిపించడం లేదు. Practically what is happening just you can check. రెండవది 108 సర్వీసు, Gradually 108 service is losing its importance. నిజంగా ఆ విధంగా జరుగుతుందా? మంత్రిగారు ఇది నా అభిప్రాయమే కాదు, మొత్తం రాష్ట్రం లోని అందరి అభిప్రాయం ఏమిటంటే ఈ 108 సర్వీసు అనేది ఎక్కడున్నా పోన్ చేసిన ఇరవై నిమిషాలలో వస్తుంది. ఈ ఫీలింగ్ మాత్రం పోవడానికి వీలులేదు సార్. ఎందుకంటే ఈ రోజుకీ ప్రమాదాలు పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదు. ద్విచక్రవాహనాలు కానీ, లేకపోతే డ్రైవర్స్‌కి సివిక్ సెన్స్ తగ్గడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. కాబట్టి ఆ ఫీలింగ్ పోకుండా ఉండడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారో అంటే దీనిని సామాన్య ప్రజలకు ఎలా తీసుకుపోతారో, లేకపోతే ప్రత్యక్షంగా జరిగినప్పుడు తీసుకునేటటువంటి చర్యలు ఏమిటి? ప్రత్యేకంగా చూడమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డా. ఎమ్. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు): అధ్యక్షా, మీద్వారా నేను మంత్రిగారిని కోరేదేమిటంటే 104 సర్వీస్ చాలా ఉన్నతమైన సర్వీసు. పి.హెచ్.సిల చుట్టూ 3,4 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలకు వైద్య సర్వీసులు అందించడానికి ఈ సర్వీసును పెట్టారు. అంటే ఎంతో కీలకం. కానీ మూడు ప్రశ్నలు అడగదలచాను.

మొదటిది 104 సర్వీసులో ఇంతకు ముందు ఎన్ని మందులు ఇచ్చేవారు? ప్రస్తుతం ఎన్ని మందులు ఇస్తున్నారు? మందుల కొరత ఉందా,లేదా? లేదు అంటే ఒకసారి అనంతపురానికి రమ్మనండి, వస్తే ఎంత కొరత ఉన్నది చూస్తారు.

రెండవది, 104 సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాలు సక్రమంగా ఇస్తున్నారా? సక్రమంగా ఇవ్వడం లేదు, అనంతపూర్ వస్తే చూడొచ్చు.

మూడవది, వాహనాల నిర్వహణ. అనంతపురంలో వాహనాల నిర్వహణకి సంబంధించి బకాయిలు ఉండడం వల్ల వాటిని రిపేర్ చేయడానికి ఆ ప్రైవేటు సంస్థలు ముందుకురావడం లేదు. అంటే మెంటెనెన్సుకి సంబంధించిన నిధులేవీ దానికి పెట్టడం లేదు. కాబట్టి వాటిని బలోపేతం చేయడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారో మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : అధ్యక్షా, 108 సర్వీసు వాహనాలు పాతబడిపోయాయి. జిల్లాలో చాలా వాహనాలు తిరగడంలేదు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఎన్ని వాహనాలు పనికిరాకుండా పోయాయి. పనికిరాకుండా పోయిన వాహనాల స్థానంలో 145 కొత్తవి అని చెప్పారు కానీ, పనికిరాకుండా పోయిన వాహనాల సంఖ్య ఎంతో చెప్పలేదు. చాలా మండలాలలో ఆవాహనాలు తిరగడం లేదు. కనుక పాతబడిన వాహనాల స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

రెండవది 108 వ్యవస్థ బలహీనపడింది. కాల్ సెంటర్లు రిసీవ్ చేసుకోవడం గానీ, కాల్ సెంటర్ నుండి ఆ ఏరియాకు సమాచారం అందించడంగాని, ఇదివరకు జరిగినట్లుగా జరగడం లేదు. ఇటీవల మంత్రిగారి నియోజకవర్గంలో నేను అర్ధరాత్రి 12 గంటలకు వస్తున్నప్పుడు ముదినేపల్లి దగ్గర ఒక ప్రమాదం జరిగింది. గంటన్నరవరకు కూడా అక్కడికి 108 వాహనం రాలేదు. దానిని సరిచేయడానికి తగిన చర్యలను తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN: After Question Hour, since the concerned Ministers sought time on Items-1 and 2 listed for Short Discussion, we will take-up Short Discussion on Item No.3 i.e. Labour Policy.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రతిరోజూ ఈ సర్వీసు ద్వారా 1856 ఎమర్జెన్సీ కేసులను అటెండ్ అవడం జరుగుతోంది. నెలకు 14,645 గర్భిణీ స్త్రీలను వైద్యశాలకు తీసుకువెళ్లడం జరుగుతుంది, ఈ వాహనాల బెంచ్ మార్కు పట్టణప్రాంతాలలో 20 నిమిషాలలో వెళ్లవలసింది 17.48 నిమిషాలలో, అలాగే గ్రామాలలో 20 నుండి 25.14 నిమిషాలలో వెళుతోంది, అలాగే

ట్రైబల్ ఏరియాలో 30 నిమిషాలలో వెళ్లాల్సింది 28.0 నిమిషాల్లో  వెళుతోంది, ప్రస్తుతం 42 రకాల మందులను ఇస్తున్నారు, ఇంతకుముందు ఎన్నిరకాల మందులు ఇస్తున్నారో నాకు తెలియదు, ఆ వివరాల గురించి తెలుసుకుని  చెబుతాను.

శ్రీ డా. ఎమ్. గేయానంద్ :  అంతకు ముందు ఎక్కువ ఇచ్చేవారు, సుమారు 70 వరకు ఇచ్చేవారు.

డా. కామినేని శ్రీనివాస్ : 17 రూపాయలు విలువచేసేవి ఇచ్చేవాళ్లు అన్నారు.  అది ఎలాగో తెలుసుకుని సభ్యులకు తెలియజేస్తాను.  జీతాలు మే నెల వరకు ఇచ్చాము, మిగతావి ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: సార్ వారికి ప్రతీనెలా జీతాలు ఇవ్వరా?

డా. కామినేని శ్రీనివాస్ : మేము జి.వి.కె. సంస్థకు ఇస్తాము.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, వారికి ఇచ్చే జీతాలు రూ. 3000,4000 ఉంటాయి. నాలుగు నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం అంటే, what type of services that fellow will render to the Society? ఇక్కడెక్కడో కంట్రోల్ తీసుకురావాలి.  అంటే ఇది జరిగిందని కాదుకానీ, ఎలా మనం expect చేస్తాం? ఒక పేదవాడు ఏదో ఒక ఉద్యోగం చేస్తూ, అది కాంట్రాక్టో, ఇంకొకటో కావచ్చు.  మూడు నెలలు జీతాలు లేకుండా How the people work?

ఉ.10.30

శ్రీ జూపూడి ప్రభాకర రావు: Sir, not only on humanitarian grounds, it is unfair also.  Even laws will not agree for that.  ఈ డిపార్ట్‌మెంట్ ఒక్కటే కాదు. There are so many Departments like this. కొన్ని చోట్లకు వెళ్లినప్పుడు వాళ్లు చెబుతుంటే కడుపు మండిపోతుంది.  8 నెలల నుండి జీతాలు లేవు అని చెప్పారు.  8 నెలల నుండి జీతాలు లేకపోతే ఎందుకు పని చేస్తున్నారని అని అడిగితే ఎప్పుడైనా పర్మినెంట్ చేస్తారనే ఆశతో చేస్తున్నామని వాళ్లు చెప్పడం జరిగింది.  ఆ ఆశను పణంగా పెట్టి ఎలా తీసుకుంటాం? ఎవరైనా సరే. ఇది చాలా inhuman attitude. దయచేసి, సభ దీనిని సీరియస్‌గా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఇది ఆవేశంతో చెప్పింది కాదు. ఆవేదనతో చెబుతున్నాను.

శ్రీ కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వంలో నెగ్లెక్ట్ చేసిన మాట వాస్తవం. తప్పకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, వాహనాల నిర్వహణ గురించి అడిగాను. మంత్రి గారు సమాధానం చెప్పలేదు.  మరమ్మతులు వచ్చినప్పుడు వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, 104 కు సంబంధించిన వాహనాల నిర్వహణకు, పెట్రోలుకు, సిబ్బంది జీతాల కోసం నెలకు రూ.1.04లక్షలు ఇస్తున్నాం. 108 కు రూ.1.20 లక్షలు ఇస్తున్నాం.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, వాహనాలకు మరమ్మతులు చేయించవలసి వస్తే వాళ్లు వెళ్లి బాగుచేయించుకోవాలి. దానికి సంబంధించి ఉన్న బకాయలను ఏ విధంగా తీరుస్తారని అడిగాను.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, పాడైపోయిన వాహనాలను ఏమి చేస్తున్నారు? గుంటూరు జిల్లాలో పాడైపోయిన వాహనాలు చాలా ఉన్నాయి. వాటిని రీ ప్లేస్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? దీని మీద మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, పాడైపోయిన వాహనాలను రిప్లేస్ చేయాలి. డాక్టర్లను కూడా రిక్రూట్ చేయాలి కాబట్టి వాటి మీద చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రి గారిని ఉద్దేశించి) పీరియాడికల్‌గా జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించి, లెజిస్లేటర్లను కూడా ఆహ్వానిస్తే కొన్ని సమస్యలు అక్కడనే పరిష్కారమవుతాయి కాబట్టి పీరియాడికల్‌గా రెవ్యూ చేయండి.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, అలాగే.

## బారైటీస్ త్రవ్వకం

ప్రశ్న నెం. 7285(87)
శ్రీ బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎపిఎండిసి మంగంపేట బైరైటీస్ ప్రాజెక్టు నుండి వివిధ గ్రేడుల బైరైటీస్‌ను తవ్వుతున్నందన్న విషయం వాస్తవమేనా?
ఆ) కాంట్రాక్టరు అంగీకరించిన విధంగా బైరైటీస్ పరిమాణాన్ని తవ్వలేదన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) అవునండీ.

ఆ) 5 సంవత్సరాల కాంట్రాక్టు కాలంలో అంగీకరించిన పరిమాణాలను కాంట్రాక్టరు తప్పుకున్నారు. తరువాత, 08-08-2013 తేదీ నుండి మరో రెండు సంవత్సరాలకు కాంట్రాక్టును పొడిగించడమయింది. ఈ కాలంలో సదరు కాంట్రాక్టరు ప్రదర్శన ఆశించిన మేరకు లేదు.

ఇ) పొడిగింపు కాలంలో కాంట్రాక్టరు ప్రదర్శనను 19-04-2014 తేదీన జరిగిన 372వ డైరెక్టర్ల మండలి సమావేశ సమక్షంలో ఉంచడమయింది. ఒప్పందం ప్రకారం శిక్షాత్మక నిబంధనలను నివారించడానికి ఆయన నిర్వహణను మెరుగు పరచుకునేందుకు, కాంట్రాక్టరుకు ఒక అవకాశం ఇవ్వడం జరిగింది. దరిమిలా కార్పొరేషన్ 08-08-2013 నుండి 31-03-2014 వరకు గల కాలానికి కాంట్రాక్టరు నుండి రూ.71,61,900/-ల జరిమానా బకాయిని రాబట్టడమయింది.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఇప్పుడు స్వర్గీయ కాసు బ్రహ్మానందరెడ్డి గారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే.. ఆయన రెడ్డి కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా ఉంటూ పార్టీ మారాలని నిర్ణయించుకొని ఏ పార్టీలోకి వెళ్లాలని ఆలోచిస్తూ జనతా పార్టీలో చేరితే చంద్రశేఖర్‌ను, మురార్జీలాంటి వారిని చాలామందిని కలవాల్సివస్తుంది....

మిస్టర్ ఛైర్మన్ : చంగల్ రాయుడు గారూ.. ఈ ప్రశ్నకు సంబంధించి సప్లమెంటరీని అడగకుండా ఇదంతా ఎందుకు చెబుతున్నారు?

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఒక్క నిమిషం నేను చెప్పేది వింటే మీకే అర్థమవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : అర్థం కావలసింది నాకు కాదు. మంత్రి గారికి అర్దం కావాలి. మీరు ఏమి చెబుతున్నారో నాకు అర్థమైంది.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఫైనల్‌గా ఆయన మీడియాకు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : నాకు బాగా అర్థమైంది. ఎందుకంటే.. నేను అప్పుడు ఉన్నాను.

SRI B. CHENGALRAYUDU: It is very easy to win the heart of the woman rather than a man. That is why I am joining in Congress అని అన్నారు. ఇక్కడ నేను, it is very easy to win the heart of the Woman Minister అని...

MR. CHAIRMAN: They are always kind and affectionate towards human beings.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, అదే విధంగా ఇక్కడ నేను వర్తిస్తుందని అనుకున్నాను. మొత్తం మీద కాంట్రాక్టరును భుజం మీద పెట్టుకొని మోస్తున్నారు. మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో బ్రేకప్ ఇవ్వలేదు. మొదటి , రెండు, మూడు సంవత్సరంలో వాళ్లు బాగానే చేశారు.

నాలుగు, ఐదు సంవత్సరాల దగ్గరకు వచ్చేసరికి యావరేజ్‌గా 89 శాతం ఓర్‌ను బయటకు తీశారు. ఈ విధంగా నాలుగు, ఐదు సంవత్సరాలలో తక్కువ తీసుకున్నటువంటి వాళ్లకు జరిమానా విధించి వారిని పొడిగించారు. పొడిగించడమనేది ప్రభుత్వ ఇష్టం. దీని వల్ల వచ్చిన కష్టాల గురించి మాత్రమే నేను చెబుతున్నాను.

అధ్యక్షా, కడప జిల్లాలో దాదాపు 172 pulverise మిల్లులున్నాయి. ఒక్కొక్క పల్వరైజ్ మిల్లులో కనిష్ఠంగా 100 మంది నుండి గరిష్ఠంగా 150 మంది వరకు పని చేస్తున్నారు. దాదాపు 11 నెలల నుండి ఏ గ్రేడు, బి గ్రేడులకు సంబంధించి రూ.169 కోట్లు వాళ్లు బైరైటీస్‌కు చెల్లించి ఉన్నారు. ఈ ఓర్ లోపల నుండి బయటకు రానందున మెటీరియల్‌ను సరఫరా చేయకపోవడంతో అక్కడున్న పల్వరైజింగ్ మిల్లులన్నీ మూత పడ్డాయి. దానితో అనంతపురం, హిందూపురం, మహబూబ్‌నగర్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా నుండి వచ్చిన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారితోపాటు పల్వరైజర్స్ ఎంత దెబ్బ తింటున్నారంటే.. కరెంట్ ఛార్జీల రూపంలో నెలకు రూ.2.00 లక్షలు, లేబర్ నిర్వహణకు రూ.1.00లక్ష, అక్కడుండే సిబ్బంది కోసం రూ.1.00లక్ష చెల్లించవలసి వస్తుంది. సర్, ఒక కాంట్రాక్టర్ యొక్క లోపం వల్ల కార్మికులకు, పల్వరైజర్స్‌కు వచ్చే నష్టం ఒక ప్రక్కన ఉంటే, కార్పోరేషన్‌కు దాదాపు రూ.500కోట్లు నష్టం వచ్చింది. కాంట్రాక్టర్లకు మాత్రం నష్టం రాలేదు. వాళ్ల రాయి మైనింగ్‌లోనే ఉంది. దానిని తీసి అమ్ముకోలేకపోయారు. అంతే. ప్రభుత్వానికి మాత్రం నష్టం వచ్చింది. 5 శాతం వ్యాట్, 5.5 శాతం సెస్సు రావలసి వస్తే ఒక్క రూపాయి కూడా రాకుండా పోయింది. ప్రభుత్వానికి రాకపోయినా పరవా లేదు. పల్వరైజర్స్ బైరైటేస్ కోసం ఇంట్రస్ట్‌కు తీసుకువచ్చి 11 నెలల క్రితం చెల్లించినా ఇప్పుడు పెంచిన ధరలకు రాయి ఇస్తామని చెబుతున్నారు. మెటీరియల్‌ను సరఫరా చేస్తామని, క్వాంటిటీకి సంబంధించి పల్వరైజింగ్ మిల్లుల యజమానులతో ఒప్పందం చేసుకొని రూ.64వేల లక్షలు డిపాజిట్లు పెట్టుకున్నారు. బ్యాంకు గ్యారెంటీలు తీసుకున్నారు. డబ్బులు కట్టించుకొన్నారు. ల్యాప్సెస్‌ను ప్రభుత్వం దగ్గర పెట్టుకొని పల్వరైజర్స్ మీద పెనాల్టీలను విధిస్తే ఎలా? 11 నెలల క్రితం ఏ రేటుకైతే మెటీరియల్‌ను సరఫరా చేస్తామని డబ్బులు తీసుకున్నారో ఆ రేటుకు పల్వరైజర్స్‌కు మెటీరియల్‌ను సరఫరా చేయమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ విధంగా సంబంధిత కాంట్రాక్టరుకు గౌరవ మంత్రి గారు సూచన చేస్తే ఆనందపడతాము. 20 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. దీనికి లింక్ ఓఎన్‌జీసీ. ఈ మెటీరియల్‌ను ఓఎన్‌జీసీకి ఇస్తే, ఓఎన్‌జీసి నుండి ఆయిల్ వస్తుంది. మెటీరియల్ రానందున రెండు సార్లు టెండర్లను పోస్ట్‌పోన్ చేసుకున్నారు. Excavation of oil కు మేజర్ మెటీరియ్ బైరైటీస్. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని డబ్బు చెల్లించినటువంటి వారందరికి పాత రేట్లకే మెటీరియల్ ఇస్తామనే విధంగా శుభమైన పలుకులు పలుకుతారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ముందుగానే నమస్కార బాణాలు వదిలాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మంగంపేట మైన్స్‌లో విచిత్రమైన పరిస్థితి ఉంది. చెంగల్‌రాయుడు గారు చెప్పినట్లు అక్కడ వేల సంఖ్యలో పల్వరైజింగ్ మిల్లులున్నాయి. వాళ్లు మాకు మెటీరియల్ కావాలి. మెటీరియల్ ఇస్తే మేము గ్రైండింగ్ చేసుకుంటామని అంటున్నారు.

అధ్యక్షా, ముందుగానే కడప జిల్లా ఉపాధి తక్కువగా ఉన్న జిల్లా. త్రవ్విన మెటీరియల్ మొత్తాన్ని పల్వరైజింగ్ మిల్లులకు ఇవ్వకుండా దానిలో సగాన్ని అంటే 50 శాతం మెటీరియల్‌ను

ఎగుమతిదార్లకు ఇవ్వాలని జీ.ఓ ఎందుకు జారీ చేశారో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ స్థానికంగా ఇండస్ట్రీని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంది. అక్కడ కొన్ని వేల పల్వరైజింగ్ మిల్లులను పెట్టారు. వాళ్లకు ఒక ప్రక్కన ఉపాధి లేదు. మరొక ప్రక్క సగం మెటీరియల్‌ను ఎగుమతి దార్లకు ఇవ్వాలనే నిబంధనతో సగం ఎగుమతి దార్లకు ఇస్తున్నారు. తరువాత, ఇంకొక దారుణమైన విషయం ఏమిటంటే.. 10, 11 నెలలుగా డబ్బులు తీసుకున్నా వారికి మెటీరియల్ ఇవ్వకపోవడం ఏమిటి? తరువాత, వచ్చే నెలకు కూడా ఇప్పుడే డబ్బులు చెల్లించకపోతే మీకు మెటీరియల్‌ను ఇచ్చేది లేదని చెప్పే పరిస్థితి కూడా ఉంది. కాబట్టి దీనినంతా స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరముంది. రెండవది, ఎగుమతిదార్లకు ఎందుకు ఇవ్వాలి. ఎగుమతి దార్లకు ఇవ్వకుండా స్థానికంగా ఉండే వారికి ఉపాధిని కల్పించేందుకు పల్వరైజర్స్‌కే ప్రాధాన్యం ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, రెండు నెలలుగా ప్రొడక్షన్ మెరుగైంది. త్రవ్విన మెటీరియల్‌ను డంప్ చేయడానికి అక్కడ నివసించే స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. వాళ్లు సహకరించకపోయేటప్పటికి కొంత ప్రొడక్షన్ తగ్గింది. రెండవది, గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిన మాట వాస్తవం. అయితే, వాళ్లు చెల్లించిందంతా గత ప్రభుత్వంలో జరిగింది కాబట్టి ఆ వివరాలు ఇస్తే ప్రభుత్వం తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, గత ప్రభుత్వంలో రాయి తీయని దానికి మొన్న ఈ ప్రభుత్వం పెనాల్టీని కట్టించుకొని పొడిగించారు. గత ప్రభుత్వం తప్పు చేసి ఉంటే ఇప్పుడు మీ చేతిలో డబ్బులున్నాయి. కార్పోరేషన్‌కు 11 నెలలుగా పల్వరైజర్స్ డబ్బులు చెల్లించి ఉన్నారు. ఏ ధరకైతే సరఫరాచేస్తామని 11 నెలల క్రితం డబ్బును కట్టించుకున్నారో అదే ధరకు మినరల్‌ను ఇస్తామనే ఒక మాటను చెప్పమని మంత్రి గారితో చెప్పండి. వారు ఇచ్చే హామీని సభ దృష్టికి తీసుకురమ్మని చెప్పండి

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, జీ.ఓ.నెం.26 ప్రకారం త్రవ్విన మెటీరియల్‌లో 60 శాతం ఎగుమతిదార్లకు ఇవ్వాలని, 40 శాతం స్థానికంగా ఉన్న మిల్లులకు ఇవ్వాలని ఉంది. సేల్ పీరియడ్ వచ్చేసరికి 7.8.2014 నాటికి అయిపోయింది కాబట్టి ఇప్పుడు మరల టెండర్లను పిలవాలి. బ్యాక్‌లాగ్ ఏమైతే ఉన్నాయో వాటిని పరిశీలించి వాటి మీద ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, గడచిన ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ.26 ప్రకారం 60 శాతం ఎగుమతి దార్లకు, 40 శాతం స్థానికంగా ఉండే పల్వరైజర్స్‌కు ఇవ్వాలని ఉందని అన్నారు. అక్కడ 1400లకు పైగా పల్వరైజ్ యూనిట్లు ఉన్నాయి. మెటీరియల్ లేక అవి మూత పడడంతో ఉపాధి లేక దానిమీద ఆధారపడిన వాళ్లంతా ఖాళీగా ఉన్నారు. ఎందుకు మనం ఎగుమతిదార్లకు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది? దీనిని రెవ్యూ చేసుకొని రూల్స్‌ను రిలాక్స్ చేసుకొని స్థానికంగా ఉండే పల్వరైజర్స్‌కు మొత్తం మెటీరియల్‌ను

ఇవ్వండి. స్థానికంగా ఉండే పల్వరైజర్స్‌కు ప్రాధాన్యత ఇస్తే కడప జిల్లా బాగుపడుతుంది. అక్కడ ఉండే ప్రజలకు ఉపాధి దొరుకుతుంది. ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది. ఈ జీ.ఓను అడ్డం పెట్టుకొని ఎగుమతిదార్లు దోపిడి చేస్తున్నారు. పల్వరైజింగ్ చేసిన మెటీరియల్‌ను మన దేశం ఎక్కడా వాడరు కాబట్టి ఎలాగైనా దానిని ఎగుమతి చేయవలసిందే. దానిని ఎగుమతి చేసుకోవడానికి ఎగుమతిదార్లకు అనుమతి ఇవ్వండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, కనీసం 50 : 50 అయినా చేయమనండి.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా...

మిస్టర్ ఛైర్మన్ : ఇంకా ఎన్నిసార్లు అడుగుతారు. ఇంకా మూడు ప్రశ్నలున్నాయి. Changal Rayudu Garu you send a Question and the Minister concerned will furnish reply.

SRI B. CHENGAL RAYUDU : What does it mean Sir? What a Member can expect from the Hon'ble Minister or from the Government? That is the Question before you Sir. I am expecting proper answer from the Government.

(ఆ సమయంలో బి. చంగల్ రాయుడు తన సీటు వద్ద నుంచి లేచి వచ్చి వెల్ వద్ద కూర్చున్నారు.)

(వెల్ వద్ద నుండి బి. చంగల్ రాయుడు -- "ఇది తేలే దాకా నేను ఇక్కడనే కూర్చుంటాను. అక్కడ 20 వేల మంది కార్మికులకు కూడు లేదు. Proper direction ఇవ్వకుండా మీరు ఏమి చేస్తారు. 20 వేల మంది కార్మికులు రోడ్డు మీద పడి ఉన్నారు. వారికి న్యాయం చేయాలి. ఈ మాదిరి సమాధానం వస్తే ఇక నేను ఈ హౌస్‌కు రాను." )

MR. CHAIRMAN : Chengal Rayudu Garu, please, go to your seat.

Sri R. PADMARAJU : Sir, Hon'ble Minister should give proper answer to the Question.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ విషయం కడప వాళ్లకు very much concerned కాబట్టి మంత్రి గారిని detailedగా ప్రాపర్ సమాధానం చెప్పమనండి.

(ఆ సందర్భంలో బి. చంగల్‌రాయుడు తమ స్థానానికి వెళ్లి కూర్చున్నారు.)

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, 60 శాతం ఎగుమతిదార్లకు ఇవ్వవలసి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా 50 శాతం మాత్రమే ఎగుమతిదార్లకు ఇస్తున్నారు. 50 శాతం స్థానికంగా ఉండే పల్వరైజ్ మిల్లులకు ఇవ్వడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పిన దానిని తప్పకుండా పరిశీలించి తగిన విధంగా వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, పాత ధరకే మెటీరియల్‌ను సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి గారిని చెప్పమనండి. 11 నెలల క్రితం కార్పోరేషన్ వాళ్లు రూ.170కోట్లు కట్టించుకున్నారు. అదే ధరకు మెటీరియల్‌ను ఇస్తామని మంత్రి గారిని చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్ ః చంగల్‌రాయుడు గారూ.. పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి గారు చెప్పారు కదా. What do you mean by justice?

శ్రీమతి పీతల సుజాత ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అన్ని వివరాలను తీసుకొని వస్తే మేము కూర్చుని మాట్లాడి వాటన్నింటిని సరి చేస్తాము.

MR. CHAIRMAN : Changal Rayudu Garu, please try to understand. పరిశీలించి న్యాయం చేస్తామని చెబుతున్నారు.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు)ః డబ్బు తీసుకొని మెటీరియల్ ఇవ్వకపోవడమనేది అన్యాయమని గౌరవ సభ్యులు చంగల్‌రాయుడు గారు అడుగుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః పుల్లయ్య గారు కూర్చోండి. చంగల్ రాయుడు గారూ.. పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు. అంతకన్నా ఇంక ఏమి చెబుతారు. I can understand your anxiety towards the welfare of the Labour. The Minister has invited you for the meeting and assured that in the meting it will be discussed and try to resolve the Labour problems. What more do you want?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, జిల్లా లెజిస్లేటర్లతో ఒక రెవ్యూ మీటింగ్‌ను పెట్టమని చెప్పండి. జిల్లాలలో రెవ్యూ మీటింగులు సకాలంలో జరగనందునందువల్లనే అన్ని సమస్యలు సభ దృష్టికి వస్తున్నాయి. దీని మీద మీరు ఒక డైరెక్షన్ ఇవ్వండి.

MR. CHAIRMAN ః Every day I am telling the same thing.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, జిల్లాలలో జరిగే సమీక్షా సమావేశాలలో రెయిజ్ చేయమని మీరు మాతో చెబుతున్నారు కాని, అసలు అక్కడ సమావేశాలే జరగడం లేదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, మీరు చెప్పినట్లుగా ప్రతి విషయం ముఖ్యమే. ప్రతి విషయం గురించి మనం ఇక్కడ చర్చించాలి. ఇక్కడ ముఖ్యమైన మరో అంశం ఏమిటంటే.. మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా చేస్తున్న మైనింగ్ యాక్టివిటీ ఇది. ఎండీసీ కూడా ప్రభుత్వంలో ఒక భాగమే. మనం కావాలని ఆవేశపడిపోయి ఇప్పుడే పలానా సమాధానం చెప్పాలని కోరుకుంటే కోరుకోవచ్చు కాని, దానికి ప్రభుత్వం వెంటనే yield అయిపోయి మేము చేస్తామని అంటే... apart from this, there are so many burning issues in the State. I will tell you. మైనింగ్ ఒక్కటే కాదు. కడుపు పట్టుకొని కూలీలుగా వెళుతున్న వారు చాలామంది రాష్ట్రంలో ఉన్నారు. ఇది ఒక్క మైనింగ్ యాక్టివిటీకి సంబంధించింది కాదు. Government is there. సతీష్ రెడ్డి గారు చెప్పినట్లు.. మధ్యలో బ్రోకర్లు, మీడియేటర్స్ ఉండవచ్చు. చాలామంది మిల్లర్లు అక్కడ ఉన్నారు.

ఇది ఒక్కటే ఇష్యూ కాదు కదా మనకు. మనం వాళ్ల తరఫున వకాల్తా పుచ్చుకొని గందరగోళం చేయడానికి కాదు ఈ హౌస్ ఉన్నది. There must be some rationality. దయచేసి ఆ యాంగిల్లో మీరు చూడండి. దీనిని బ్లాక్‌మెయిల్ యాంగిల్లో చూస్తే it is highly difficult Sir.

MR. CHAIRMAN : Everybody is giving opinion on this, but there is no time.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ప్రపంచంలో ఉన్న బైరైటీస్‌లో దాదాపు 80 శాతం కడప జిల్లాలో ఉంది. దేశంలో ఉన్న బైరైటీస్‌లో 95 శాతం కడపలో ఉంది. ఇది కడప జిల్లాలో ఎమోషనల్ ఇష్యూ. కాబట్టి బైరైటీస్‌ను ఎఫెక్టివ్‌గా ఉపయోగించుకునే దానికి ఒక ప్రత్యేకమైన విధానాన్ని దేనినైనా మంత్రి గారు తీసుకువస్తారా? ఉదాహరణకు మరో 20 రకాల పరిశ్రమలు బైరైటీస్ ఆధారంగా కడపలో పెట్టవచ్చని ఒక సైన్టిఫిక్ రిపోర్ట్ ఉంది. కడప జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం బైరైటీస్‌ను ఏ విధంగా ఉపయోగిస్తారనే దాని మీద మంత్రి గారు ఏమైనా విధానాన్ని గురించి చెప్పగలరా అని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, డంపింగ్ సమస్య వల్ల ప్రొడక్షన్ సరిగా చేయకపోవడంతో స్థానికంగా పల్వరైజింగ్ మిల్లులకు ఇవ్వలేకపోతున్నాం. గౌరవ సభ్యుల బాధను అర్థం చేసుకున్నాం. త్వరలోనే పరిశీలించి వారికి తగిన న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, వాటి వినియోగం ప్రజలకు ఉపయోగపడాలి కాబట్టి దాని గురించి కూడా చెప్పమని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, ప్రజలకు ఉపయోగపడే విధంగా బైరైటీస్ వినియోగం గురించి అందరితో కూర్చుని మాట్లాడి అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

MR. CHAIRMAN : Question No. 7555 (88) is postponed at the request of the Member.

## అంగన్‌వాడీ నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం.7525(89)
డా. బచ్చుల పుల్లయ్య, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగిన విషయం నిజమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి;

గౌరవనీయులైన మహిళాసాధికారత, శిశు సంక్షేమం, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. బచల పుల్లయ్య ః అధ్యక్షా, అంగన్ వాడీ కేంద్రాలలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అవుతున్నాయా అని అడిగితే గౌరవ మంత్రి గారు లేదండీ అని సింపుల్‌గా జవాబు ఇచ్చారు. ఇక్కడ మనం గమనించినట్లయితే, ఈ మధ్య కాలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి, నిధులు దుర్వినియోగం జరిగిందనే వార్త పత్రికలలో వచ్చింది. పేపర్లలో వచ్చింది వాస్తవమా? కాదా అని దాని గురించి చెప్పేదాని కన్నా దుర్వినియోగం జరిగిందని పేపర్‌లో వచ్చింది కాబట్టి దీని మీద విచారణా కమిటీని వేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా, అంగన్ వాడీ వ్యవస్థలో కాంట్రాక్టింగ్ వ్యవస్థ చాలా ఎక్కువగా ఉంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఏ మెటీరియల్ కావలసి వచ్చినా కంట్రాక్టర్ల ద్వారానే లబ్దిదారులు తీసుకోవడం జరుగుతోంది. దీని వల్ల కూడా పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్న మాట వాస్తవమేనా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.10.50

అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాలలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అవుతున్నాయా అన్న అంశం మీద గౌరవ మంత్రి గారు సింపుల్‌గా "లేదు" అని సమాధానం చెప్పడం జరిగింది. ఈ మధ్యకాలంలో అంగన్‌వాడీ వ్యవస్థలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందనే విషయం వార్తాపత్రికల్లో వచ్చింది. ఆ నిధుల దుర్వినియోగం గురించి వార్తాపత్రికలలో వచ్చింది కాబట్టి, దానిపై ఒక విచారణ కమిటీని వేద్దామనే అభిప్రాయానికి ప్రభుత్వం వారు రావలసి ఉంది. అటువంటి విచారణ కమిటీని నియమించే ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా? అని నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

అదేవిధంగా, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో కాంట్రాక్టు వ్యవస్థ చాలా ఎక్కువగా ఉంది. ఏదైనా ఫుడ్ మెటీరియల్ అంగన్‌వాడీ కేంద్రాలకు చేరాలంటే కాంట్రాక్టర్ల ద్వారానే వెళ్లవలసి ఉంది. ఈ క్రమంలో కాంట్రాక్టర్ల ద్వారా పెద్దఎత్తున మోసం జరగడం వాస్తవమా, కాదా? అన్నది తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. కాంట్రాక్టర్ల వ్యవస్థలో ఇంత దుర్వినియోగం అవుతుంటే, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆయాలకు, అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే జీతం మాత్రం చాలా తక్కువగా ఉంది. కాబట్టి, వారి జీత భత్యాలను పెంచే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, పర్టిక్యులర్‌గా ఏ ప్రాంతంలో నిధుల దుర్వినియోగం జరిగిందో గౌరవ సభ్యులు వివరాలతో సహా ఇచ్చినట్లయితే, ప్రభుత్వం వైపు నుంచి తప్పకుండా అన్ని చర్యలు తీసుకుంటాము. కాంట్రాక్టు వ్యవస్థ వల్ల అంగన్ వాడీ కేంద్రాలకు కేటాయించిన

నిధులు దుర్వినియోగం అవుతున్నాయని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఇదే విషయంపై నిన్న కూడా నేను అధికారులతో మాట్లాడడం జరిగింది, విచారణను కూడా చేపట్టడం జరిగింది. ఎక్కడా కూడా అవినీతికి తావులేకుండా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా మా శాఖను ఇప్పటికే ఆదేశించడం జరిగింది. కాబట్టి, రెవ్యూ చేసి ఎటువంటి అవకతవకలు లేకుండా క్రింది స్థాయి వరకూ ప్రభుత్వమిచ్చే అన్ని సేవలూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలకు, తల్లులకు, పిల్లలకు చేరాలని అధికారలందర్నీ మేము ఆదేశించడం జరిగింది. ఏవైనా పర్టిక్యులర్ అంశాల గురించి గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, మేము తప్పకుండా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.  అదే విధంగా గౌరవ సభ్యులు ఈ జీతాల విషయం కూడా అడిగారు.

అంగన్‌వాడీ హెల్పర్లు, టీచర్లు చాలా కష్టపడి పనిచేస్తున్నారు, వారికి తప్పకుండా మేలు చేయాలి కాబట్టి వారు అడుగుతున్న జీతాలను త్వరలోనే పరిశీలించి, ప్రభుత్వం తగిన న్యాయం చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం)ః అధ్యక్షా, మన అంగన్‌వాడీ సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదన్నారు. దీంట్లో 60 శాతం మిస్‌యూజ్ అవుతోంది. ఈ కేంద్రాల్లో ఇచ్చే పిండిని పశువులకు దాణాగా ఉపయోగిస్తున్నారు. మా అనంతపురం జిల్లాలో కనేకల్‌లో ఈ మధ్యే రెండు కేసులు నమోదు చేయడం జరిగింది. చాలా అవకతవకలు జరుగుతున్నాయి. అదేమంటే అంగన్‌వాడీ టీచర్లకు శాలరీస్ తక్కువని చెబుతున్నారు. కాబట్టి, జీతాలు పెంచి, ప్రభుత్వమిచ్చే నిధులు పిల్లలకు చేరేందుకు గట్టి చర్యలు తీసుకోవాలి. ఇక్కడ జరిగేది వాస్తవం. ఇందులో ఏం అనుమానం లేదు. అక్కడ సిడిపిఓలుంటారు. వాళ్లకు ప్రభుత్వ వాహనం ఇచ్చినా, వారు నెలకు విజిట్ చేసేది 25 సెంటర్లు మాత్రమే. మేం కూడా పిలిచి చెప్పాము. ' ఏమ్మా, ఇది మేజర్ ఇష్యూ కదా. రోజుకి 8 సెంటర్లు విజిట్ చేయండి. నెలకు ఒక రోజు ఆఫీసులో కూర్చోండి, మిగతా రోజుల్లో అంగన్‌వాడీ సెంటర్లను విజిట్ చేయండి ' అని ఆదేశించాము. కానీ, ఎవ్వరూ విజిట్ చేయడం లేదు. ప్రభుత్వమిచ్చే అన్ని నిధులూ దుర్వినియోగం అవుతున్నాయి. కాబట్టి, దీని మీద ప్రత్యేకంగా మీరు శ్రద్ధ వహించాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే తల్లులు మరియు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం కోసం పిండిని ఇక్కడ నుంచి  పంపిస్తారు.  సరైన రీతిలో పిల్లలకు కలిపి మూడు గంటలకో, నాలుగు గంటలకో ఆ ఆహారాన్ని స్నాక్స్ మాదిరిగా ఇస్తారు. అటువంటి పౌష్టికాహారాన్ని జిల్లాల్లో ఉన్నవారు సక్రమంగా వినియోగించకుండా  స్థానికంగా ఉన్న భూస్వాములో, లేక పెద్దవారో వీరిని బెదిరించగానే ఆ పిండి వారి ఇంటికి వెళ్తుంది గానీ, పిల్లలకు మాత్రం చేరడం లేదు. వాళ్లు ఆ పిండిని గేదెలకు, ఆవులకు వేయడం వల్ల అవి బాగా తిని, మంచిగా పాలు ఇవ్వడం జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న  పిల్లలకు మాత్రం పౌష్టికాహారం దొరకడం లేదు. దానిపై మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా నేను కోరుతున్నాను.

రెండవదేమంటే – వృద్ధాప్యపు పెన్షన్లు ఇవ్వడం మరియు జనాభా లెక్కల సేకరణ వంటి రెండు పనులను అంగన్‌వాడీ టీచర్లకు అదనంగా అప్పగించడం జరిగింది. గతంలో ఆ విధంగా చేయడం వల్ల చాలా గ్రామాల్లో ఓటర్ లిస్టులు తయారు కావడం జరిగింది. అంగన్‌వాడీ టీచర్లు చదువు చెప్పే పనులను చేస్తే బాగుంటుంది. కానీ, ఈ వృద్ధాప్య పెన్షన్లు వివరాలు, ఓటర్ లిస్టులు తయారు చేయడం మొదలైన పనులను వారికెందుకు అప్పగించడం? దీనిపై మంత్రిగారిని తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడా కూడా అంగన్‌వాడీ వ్యవస్థ దుర్వినియోగం కాకుండా సి.డి.పి.ఓ.లు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలను విజిట్ చేసి, అంగన్‌వాడీ కేంద్రానికి ఎంతమంది పిల్లలు వస్తున్నారు, ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 4 గంటల వరకూ కేంద్రాన్ని తెరచే ఉంచుతున్నారా, లేదా మూసివేస్తున్నారా, వారికి పౌష్టికాహారం ఇస్తున్నారా, లేదా అనే వాటిని చెక్ చేయడం జరుగుతోంది. వీటి మీద నిఘా కూడా పెట్టడం జరిగింది. ఎక్కడా అవినీతికి తావులేకుండా చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అదేవిధంగా గౌరవ సభ్యురాలు చెప్పినట్లు, 'బాలామృతం' అనే పథకాన్ని 3 నుంచి 6 సంవత్సరాల వారికి వర్తింపజేయడం జరుగుతోంది. అది సెరెలాక్ మాదిరిగా ఉంటుంది. దాని గురించి కొంతమందికి గ్రామాల్లో అర్థంకాక, ఆ విధంగా వృధా జరుగుతున్న మాట వాస్తవం అయి ఉండవచ్చు. ఆ విషయం మా దృష్టికి ఇంకా రాలేదు. అలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే, దాని గురించి కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది.

అలాగే పెన్షన్లు ఇవ్వడం, జనాభా లెక్కలలాంటి పనులన్నీ అంగన్‌వాడీ టీచర్లకు అప్పగించడం వల్ల పనిభారం ఎక్కువగా అవుతుంది కాబట్టి ఒకసారి దానిపై ప్రభుత్వ పరంగా ఆలోచించి, తగిన చర్యలు తీసుకుంటాము. అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. తప్పకుండా వారందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ః ఎక్స్‌ట్రా డ్యూటీస్ విషయం గురించి కూడా చెప్పండి.

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, దాని గురించి కూడా ఆలోచించి, ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, ప్రభుత్వం ఎంతో చక్కగా నడిపిద్దామని అనుకున్నా ఆ సిస్టమ్ సరిగా లేకపోవడం వల్ల ఆ పథకాలు మిస్యూజ్ అవుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో చేరే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు లింక్ అనేది లేదు. కాబట్టి, అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న టీచర్లపై ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న టీచర్లకు పర్యవేక్షణ అప్పజెప్పినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి. మిస్యూజ్ అవకుండా ఉంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ విషయంలో గౌరవ మంత్రిగారు మా ప్రభుత్వం అన్నారు. మా ప్రభుత్వం, మీ ప్రభుత్వం అనేది కాదు, ఇది ప్రజల ప్రభుత్వంగా ఉండాలి. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వారు ఇది మా ప్రభుత్వం అని క్లెయిమ్ చేయడం సరైంది కాదు. ప్రభుత్వం అనేది, it is an entity under the Constitution. రాజకీయపార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి. కాబట్టి, అది పాయింట్ కాదిక్కడ. Change for good. అయితే, ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మన సామాజిక వ్యవస్థ స్వరూప స్వభావాలను మార్చగలిగినటువంటి కెపాసిటీ ఉన్నటువంటి ఏకైక ఆర్గనైజేషన్ అంగన్‌వాడీ కేంద్ర వ్యవస్థ. ఆరోగ్యం, విద్య, భవిష్యత్తులో పిల్లల యొక్క ప్రమాణాలు గానీ పునాదులు పడే అత్యంత కీలకమైనటువంటి సామాజిక అంశంగా అంగన్‌వాడీ కేంద్రాలను పరిగణించవలసిన అవసరముంది. ఆ ఉద్దేశం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు దానిని పాటించకపోవడం వల్ల 35 సంవత్సరాలుగా చేస్తున్న మన ప్రయత్నం పాక్షికంగా మాత్రమే విజయవంతమైన నేపథ్యంలో, నేను మనవి చేసేదేమంటే – క్షేత్రస్థాయిలో ఈ విషయాలన్నీ అమలు చేసేటటువంటి అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాల వేతనాలు గానీ, సర్వీస్ కండీషన్లు గానీ చూస్తే.. ఇంతకుముందు గౌరవ సభ్యురాలు శ్రీమతి శమంతకమణి గారు చెప్పినట్లు ఏ పనులు వచ్చినా వారికే తగిలిస్తున్నారు. ఉదాహరణకు జనాభా లెక్కలు వచ్చినా, వృద్ధాప్యపు ఫించన్లు ఇవ్వాలన్నా, ఊరికి ఎవరన్నా పెద్ద మనిషి వచ్చినా, పుట్టిన పిల్లలు ఎంతమంది ఉన్నారన్నా, గర్భిణీ స్త్రీలను పరిశీలించాలన్నా ఎవరికి ఏది తోస్తే అది. టక్కున కనపడేది మాత్రం అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాలు.

ఉ.11.00

అంగన్‌వాడీ కేంద్రాలను స్థాపించినప్పుడు కేవలం రెండుగంటల పనికోసం గౌరవ వేతనం అనే పేరుతో వాటిని పెట్టడం జరిగింది. ఈ రోజున వారు అంగన్‌వాడీ కేంద్రాలలో మరియు బయట చేస్తున్నటువంటి పనులు ఏ ఇతర ప్రభుత్వ ఉద్యోగి కంటే తక్కువ పని గంటలు కాదు. అయినప్పటికీ ఉపాధ్యాయులకు కేవలం రూ.3,700లు, ఆయాకి రూ.2,500లు ఇస్తున్నారు. ఇంతకుముందు గౌరవసభ్యులు అన్నట్లు ప్రతి దశలోనూ పర్సంటేజీలు ఎస్టాబ్లిష్ అయిపోయాయి. హోటల్‌లో, ఉప్మా, ఇడ్లీ, దోశెలకు ఎలా రేటు ఉంటుందో అదే విధంగా వారికి జీతాలు డిస్ట్రిబ్యూట్ చేసేటప్పుడు ఏ స్థాయివారికి, ఎవరెవరికి ఎంత ఇవ్వాలనేది రేట్లు ఖాయమైపోయి ఉంటుంది. అది మా దృష్టిలోకి రాలేదని అంటే ఎలా? అత్యంత ప్రధానమైన అంశం ఏమిటంటే జిల్లాలలో నోడల్ ఆఫీసర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు గానీ వాళ్ల దగ్గర ఉన్నటువంటి అంగన్‌వాడీ టీచర్ల యొక్క ప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేసుకుంటే చాలా సిస్టమాటిక్‌గా పనులు జరుగుతాయి. అయితే, వాళ్ల సంఘాలను ఇన్‌వాల్వ్ చేయడం గానీ, వారి గ్రీవెన్సెస్ రిడ్రెస్ చేసేది గానీ, జిల్లా స్థాయిలో గానీ, ప్రాజెక్టు స్థాయిలో లేకపోయినందువల్ల ప్రతిది రాష్ట్ర కేంద్రంలోకి రావల్సినందువల్ల ఈ సమస్యలు వస్తున్నాయి. పౌష్టిహారం కల్పించడం, పిల్లలకు చదువు సంధ్యలు నేర్పించడం వంటి ప్రాథమిక మౌలిక బాధ్యతలనుండి వారికి ఇతర బాధ్యతలు అప్పజెప్పినప్పుడు వారికి కనీసం కార్మికులుగా, ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? వారికి appropriate educational standards ప్రకారం కనీస వేతనం ఇచ్చేందుకు గాను ప్రభుత్వం ఏమైనా పరిశీలిస్తుందా? అవినీతిని అరికట్టడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? వారి అసోసియేషన్లను కూడా వివిధ స్థాయిలలో ఇన్‌వాల్వ్ చేసుకుని ఈ విధానాల అమలులో ప్రజల ప్రయోజనాలకు ఉపయోగకరంగా చేసే ఆలోచనలు ఏమైనా ఉన్నాయా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః విద్యా శాఖ ఆధ్వర్యంలోగల ప్రాథమిక పాఠశాలలు రకరకాల కారణాలతో మూతపడుతున్నాయి. 2012-13లో దాదాపు 2,200 పాఠశాలలు మూతపడ్డాయి. ఈ మూతపడిన భవనాలను ఏం చేయాలనే చర్చవచ్చినప్పుడు అంగన్‌వాడీలకు అప్పజెప్పాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. విద్యాశాఖకు, అంగన్‌వాడీలకు మధ్యన ఏదైనా సమన్వయం ఉన్నట్లైతే, మూతపడిన పాఠశాలల గదులు పుష్కలంగా ఉన్నాయి కాబట్టి వాటిని ఉపయోగించుకోవచ్చు. చాలాచోట్ల పిల్లలు లేరు, రూములు ఉన్నాయి. అంతగా కాకపోతే 7 సంవత్సరాల వయసు ఉన్న పిల్లవాడికి ఉండవలసిన రూము 3 సంవత్సరాల పిల్లలకు ఉపయోగపడుతుంది. ఇది వాస్తవం. ఎస్ఎస్ఏ, ప్రాథమిక పాఠశాల విద్య వారితో సమన్వయం చేసుకకుంటే కావలసిన రూములు దొరుకుతాయని మనవిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఈ ప్రశ్నకు 15నిముషాలు పట్టింది. సప్లిమెంటరీలు అడగమంటే అందరూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. We have to adjust somewhere.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లు కలిపి 20,000మంది ఒకసారి, 35000మంది ఒకసారి వచ్చారు. వాళ్లకు ఇచ్చే వేతనం చాలా తక్కువ. జీతం పెంచమని చాలాకాలంనుండి అడుగుతున్నారు. వారి వేతనాలు పెంచే ఆలోచన ఏమైనా ఉన్నద దయచేసి తెలియచేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. ఎమ్. గేయానంద్ ః అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాలకు సంబంధించిన సమస్య గత సంవత్సరం నుండి నానుతోంది. వాళ్లకు రూ.700, 800లు కాకుండా సముచితరీతిలో పెంచవలసిందిగా కోరుతున్నాను. వాళ్లు రూ.10,000నుండి రూ.15,000లు కోరుతున్నారు. కనీసం వారికి రెండువేల రూపాయలను పెంచే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆయాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అసలు లేవు. వారికి వేరే ఆధారం లేదు. ఇంతకుముందు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై చర్చ జరిగింది. దానిగురించి కూడా మంత్రిగారిని తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారిః మా మీద చిన్నచూపు చూస్తున్నారు సార్.

MR. CHAIRMAN: You first withdraw that word. I have already told you that I will call you after the answer by the Minister. You wait for your turn.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి ః విత్‌డ్రా చేసుకుంటున్నాను సార్.

శ్రీమతి పీతల సుజాత ః ఈ ప్రశ్న వేసింది నిధుల దుర్వినియోగం గురించి. కానీ, గౌరవ సభ్యులందరూ అనేక సప్లిమెంటరీలు వేశారు. అన్నింటికి సమాధానం చెబుతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రీప్రైమరీ పాఠశాలలుగా, పిల్లలందరికీ ఏ ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. తప్పకుండా అవన్నీ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. పాఠశాలలకు అనుసంధానం చేయాలని గౌరవ సభ్యులు అడిగారు. ఈ విషయమై విద్యాశాఖామంత్రిగారితో సంప్రదిస్తాము. గౌరవ సభ్యులు అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు పెంచమని అడిగారు. తప్పకుండా వారి బాధలను అర్థం చేసుకున్నాము. చాలామంది వర్కర్లకు గ్రౌండ్‌లెవల్‌లో చాలా పనులు అప్పజెపుతున్నారు. ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకుంటాము.

ఉ.11.10

అదే విధంగా యిప్పుడు స్కూల్స్ క్లోజ్ అయ్యాయి కాబట్టి, గౌరవ సభ్యులు మంచి సలహా యిచ్చారు. కాబట్టి తప్పకుండా యస్.యస్.ఏ. వాళ్లతో కూడా కో– ఆర్డినేట్ చేసుకుని దానికి అనుగుణంగా మాస్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు యస్.యస్.ఏ. ద్వారా కూడా కలిసి, ఎలా పని చేస్తే బాగుంటుందో ఆలోచించి ప్రభుత్వపరంగా ముందుకు వెళ్తాం.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివకుమారిః అధ్యక్షా, యిప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి చోటా వున్నాయి కాని, గౌరవ సభ్యులు చెప్పినట్టు వాటికి భవనాలు మాత్రం లేవు. అంటే వారు చెప్పినట్టు ఎక్కడైనా స్కూల్స్ వుంటే గనుక ఖాళీగా వున్నా ఇవ్వచ్చు, లేని చోటబాగా పల్లెలో వున్నాయి కాబట్టి కనీసం అద్దె గదులలో పెట్టి, ఈ కేంద్రాలను నడిపే పరిస్థితులులేని పల్లెలు కూడా ఉన్నాయి. అలాంటి పల్లెల్లో ఈ గ్రామ కంఠానికి సంబంధించిన స్థలాలు చాలా చోట్ల వున్నాయి. వాటి గురించి ఇదివరకే మాట్లాడడం జరిగింది. దయచేసి వెంటనే ఈ గ్రామ కంఠానికి సంబంధించిన స్థలాలు ఎక్కడ వున్నాయో, అక్కడ అంగన్ వాడీ కేంద్రాలను నిర్మించే విధంగా నిధులు కేటాయించి, తగు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అలాగే ఈ కేంద్రాలకు ఆహారంగా గుడ్లు, పాలు, పిండి, పప్పు రావడం జరుగుతుంది. గుడ్లు నిలువలు తగ్గి, ప్రతిరోజు పిల్లలకు అందడం లేదు. వారానికి ఒక సారి రావడం వల్ల, అప్పుడే వాటిని పిల్లలకు అందజేయడం జరుగుతుంది. ఇలా కూడా పిల్లలకు మంచి ఆహారం అవుతుంది. ఈ విధంగా నిల్వలు తగ్గిన చోట, తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా బయటివారు కాకుండా ఎవరికైతే ఆయా గ్రామ సంఘాలకు సంబంధించి గేదెలు, కోళ్లు వుంటాయో వారికే గుడ్లు, పాలు సరఫరాను కేటాయించి, వారికి గ్రామ సంఘాలలో అకౌంటు ద్వారా రుసుము చెల్లించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఇంతకు ముందే శమంతకమణి గారు అడిగారు.

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, మనకు రాష్ట్ర వ్యాప్తంగాచాలాచోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత ప్రదేశాలు లేవు, దాదాపుగా 35,000 కు పైగా అవసరం వుంది. చాలాచోట్ల పంచాయితీలలో స్థలాల కొరత వుంది. కాబట్టి, పంచాయితీలు గనుక స్థలాలు కేటాయిస్తే ఆ ప్రదేశాలలో

యన్.ఆర్.ఈ.జి.యస్ అనుమతి ద్వారా భవనాల నిర్మాణం చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అదేవిధంగా గుడ్లు,పాలు సరఫరా సరిగా జరగడంలేదనే దానిపైన, వివరాలు తెలియపరచినట్లయితే తనిఖీ చేసి, అందుకు ప్రభుత్వం తరుపున తగిన చర్యలు తీసుకుంటాము. అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ పోషణకు సంబంధించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సరఫరా సరిగా జరగడం లేదని స్కూల్స్ నుంచి కాని, అంగన్‌వాడి కేంద్రాల నుంచి కాని ప్రభుత్వానికి ఏవిధమైన ఫిర్యాదులు అందలేదు. అదేవిధంగా పేదవారికి, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు వీరందరికి పోషకాహారం అందేలాగా పకడ్బందీగా ప్రభుత్వం మెరుగైన పథకాలు ప్రవేశ పెట్టడమే కాక, దానిని గురించి సభ్యులు ఎవరైనా తెలియజేసిన కూడా తగు చర్యలు తీసుకుంటుంది.

## ఎ.పి. కర్ణాటక సరిహద్దు వద్ద ఎన్‌హెచ్-4ను నాలుగు లైనులు చేయుట

ప్రశ్న నెం. 7416(90)
శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవరాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా?

అ) చిత్తూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దు నుండి ఎన్‌హెచ్ 4లో నాలుగు లైన్ల రోడ్డు కోసం సర్వే పూర్తయిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్ధా రాఘవరావు):

అ) అవునండీ.

ఆ) ఎన్‌హెచ్‌డిపి 4వ దశ క్రింద పిపిపి విధానంపై ఒక నాలుగు లైన్ల రోడ్డుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెన్నయ్ – చిత్తూరు – బెంగుళూరు (ఎన్‌హెచ్ 4) రోడ్డు స్ట్రెచ్ లో కి.మీ. 133/360 నుండి 216/975 వరకు అంటే 84 కి.మీ.లలో అభివృద్ధి పరచడానికి ఎంఓఆర్‌టిహెచ్ గుర్తించింది. డిపిఆర్ కన్సల్టెంట్స్ (మెస్సర్స్ సెకాన్ కన్సల్టెంట్స్) రూపొందించిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రూ.1038.84 కోట్లకు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ ఆర్‌టిహెచ్ మంత్రిత్వ శాఖకు సమర్పించడం జరిగింది. 489.0 ఎకరాల కోసం భూసేకరణ చేయాల్సి వుంది.

SRI REDDIVARI REDDAPA REDDY (NOMINATED): I have been bringing this issue before the House in several forms, but progress మాత్రము survey stage లోనే వుండిపోయింది. Bangalore to Chennai, Bangalore to Tirupati route ప్రయాణము చేసి వుంటారు, heavy traffic and there is not a single day without accidents and several deaths have taken place. Karnataka part they have completed the four-lining, Tamilnadu Part they have completed, only Andhra Part is left. So, it is a question of prestige for the State and traffic Tirupati కూడా ఆ నేషనల్ హైవే కూడా చిత్తూరు దగ్గర కలిసి హెవీ ట్రాఫిక్ అయిపోయి, బంగారుపాలెంగానివ్వండి,

number of deaths కనుక తీసుకుంటే it all most only because four lane ని మనం చేయడం లేదు, ట్రాఫిక్ మాత్రం పెరిగింది. రెండు రాష్ట్రాలు చేసినపుడు మన రాష్ట్రం చేయకపోవడము మాత్రం ఒక విధంగా shameful on our part. It has been delayed so much. Similarly, Chittoor to Tirupati, though it is a different highway, four-lining is a must, traffic density heavily increased. Though I am pursing for the last one year, bureaucratic response was very problematic because of various problems of State bifurcation. You can pay attention to this and see that it is completed as early as possible to save so many human lives.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః అలాగే నాయుడుపేట నుంచి తిరుపతికి వెళ్లే రోడ్డు కూడా చాలా ట్రాఫిక్ అయిపోయింది. హైవే మాత్రం నాయుడుపేట దాకా వుంది, తిరుపతికి వెళ్లాలంటే అది డబుల్ రోడ్డు. ఇంకా కాళహస్తి–నాయుడుపేట మధ్య, కాళహస్తి–తిరుపతి మధ్య చాలా కంజెస్టెడ్‌గా వుంది, అంతా రూరల్ వుండేటువంటిది, దాన్ని కూడా 4 లేన్ అవసరమైతే అది కూడా ప్రాజెక్టు వచ్చింది, చేస్తారన్నారు. అది ఏ దశలో ఉందో తెలపమని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః నాయుడుపేట , తిరుపతి వయా కాళహస్తి కదా!.

శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి ః సేమ్ ఎక్స్‌టెన్షన్ సర్, బెంగుళూరు – నాయుడుపేట

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః బెంగుళూరు – నాయుడుపేట వరకు రావాలి. తిరుపతి నుంచి నాయుడుపేటకు మధ్యలో అది ఆగిపోయింది.

మిస్టర్ ఛైర్మన్ః నాయుడుపేట వయా ఏర్పేడు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః అంతే సార్. నాయుడుపేట, కాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, తిరుపతి.

మిస్టర్ ఛైర్మన్ః వయా ఏర్పేడు కదా?

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః అవును సార్.

శ్రీ పి. జె. చంద్రశేఖర్‌రావుః అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఒంగోలు పట్టణానికి బయటనుంచి పోవడానికి తోవగుంట నుంచి సంతనూతలపాడు, కొప్పోలు మీదుగా పెళ్లూరు మీదకు వచ్చేసి దూరం తగ్గించి, ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరణ చేసి అక్కడ ప్రమాదాలు తక్కువ చేసే ప్రణాళిక గత ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దాదాపుగా ఖరారైనటువంటి నేపథ్యంలో మరల అర్థాంతరంగా ఆగిపోయింది. ప్రభుత్వం వారు దానిని సేకరించి, ముగించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః అధ్యక్షా, మంత్రిగారు నేను ఒకే జిల్లాకు సంబంధించిన వారము. There are issues. చంద్రశేఖర్ గారు అన్నట్లు, ఒంగోలు బాగా వెనుకబడ్డ ప్రాంతము, ఈ రోజు పేపరు చూస్తే రాజధానిని కూడా దొనకొండలో పెట్టాలని చెపుతున్నారు. అంగీకరిస్తారో లేదో తెలియదు కాని, It is debatable. Here, my question is very simple. ఒంగోలుకి మీరు చాలా సార్లు వచ్చారు , ఎందుకంటే నాయుడుపేట నుండి తిరుపతి గురించి

మాట్లాడుతుంటే, హైవేల గురించి మీరు చాలా బాగా చెప్పేస్తున్నారు. You have got a vast experience. ఒంగోలు కి ఆల్‌రెడీ ఒక బైపాస్ ఉంది, రెండో బైపాస్ లైన్ తయారు చేసుకున్నారు. చంద్రశేఖర్ గారు చెప్పినట్టు పెళ్లూరు దగ్గర నుంచి సంఘమిత్ర హాస్పిటల్ దగ్గర తీసుకెళ్లి కొప్పోలు మీదుగా దొనకొండ దగ్గర కలుపుతున్నారు.

ఉ.11.20

SRI JUPUDI PRABHAKAR RAO: How this road has been sanctioned? ఎందుకంటే, దానివల్ల చాలా వివాదాలు వస్తున్నాయి. ఇందులో ఎవరి ఇంటరెస్ట్ ఉందో అర్థం కావడంలేదు. దానిని సరిగాచేస్తున్నారో, లేదో చెప్పాలి. రెండవది, ఒంగోలు నుంచి గిద్దలూరుకు చీమకుర్తి మీదుగా వెళ్లే రహదారి చాలా అధ్వాన్నంగా ఉంది. ఆయనకు తెలుసు. ఎందుకంటే, వారి మైన్స్ కూడా అక్కడే ఉన్నాయి. ఒంగోలు నుంచి కందుకూరు వెళ్లేటపుడు మరొక రహదారి ఉంది. ఆ రహదారిలో కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా, మా ఊరి నుంచి వెళ్లే రహదారి గురించి కూడా మంత్రిగారికి తెలుసు. ఒంగోలు నుంచి వెళ్లేటపుడు ఈతముక్కల, కొత్తపట్నం వస్తుంది. ఆ రహదారి కూడా చిన్న వర్షానికే చాలా అధ్వాన్నంగా తయారవుతుంది. రహదారులను నిర్వహించడంలో నాణ్యత అనేది అసలు ఉండడంలేదు. వీటన్నింటిపై మంత్రిగారు విస్తృతమైన సమాధానం ఇస్తారని తమరిద్వారా నేను కోరుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, హైదరాబాదు రాజధాని నగరం కావడం వల్ల అవుటర్ రింగురోడ్డుకు, జాతీయ రహదారులు మరియు ఇతర రహదారుల కోసం వేలాది కోట్ల రూపాయలను ఖర్చు చేయడం వల్ల రహదారులన్నీ చాలా విశాలంగా ఉన్నాయి. గతంలో శ్రీ చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జాతీయ రహదారులు మరియు ఇతర రహదారులను చాలావరకూ అభివృద్ధి చేయడం జరిగింది. అయితే గత కొద్ది కాలంగా ఏదైనా రహదారి దెబ్బతింటే బాగుచేయడానికి దశాబ్దాల కాలం పట్టే పరిస్థితి వచ్చింది. సంబంధిత కాంట్రాక్టర్లు ఎక్కడ ఉన్నారో తెలియదు.

ముఖ్యంగా, బెజవాడ నుంచి తెనాలి వెళ్లే రహదారి కాలువకట్ట మీద ఉంటుంది. మన వార్తాపత్రికలన్నీ కూడా జిల్లాలకు, జిల్లాల నుంచి మండలాలకు, మండలాల నుంచి డివిజన్లకే పరిమితమయ్యాయి. అందువల్ల ఆ వార్తలు మన హైదరాబాదు న్యూస్‌పేపర్ ఎడిషన్‌లో కనిపించవు. విజయవాడ - తెనాలి వెళ్లే ఆ బకింగ్‌హామ్ కెనాల్‌లో ప్రతిరోజూ ఏదో ఒక వాహనం పడిపోవడం జరుగుతోంది. కుటుంబాలు, కుటుంబాలే ఆ కాలువలో పడిపోయి ప్రమాదాలకు గురికావడం జరుగుతోంది. మనం ఒక కమిటీని నియమించి అక్కడికి వెళితే, అక్కడ రహదారికి ఇరువైపులా రాళ్లను పాతుతారు, ఆ రాళ్ల ప్రక్కన పిచ్చిమొక్కలు ఉంటాయి, ఆ రాళ్లు కూడా కనపడవు. ఒక తెల్ల రంగుతో రిబ్బన్‌ను రోడ్డు ప్రక్కన పెడతారు. ఎదురుగా కారు వచ్చినపుడు మన కారు కొంచెం ప్రక్కకు వెళ్లినట్లయితే కారు ఢమాల్ అని కాలువలో పడిపోతుంది. కొత్త ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది కాబట్టి మిమ్మల్ని నిందించడంలేదు. ఈ ప్రమాదకరమైన పరిస్థితిని తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల ఈ విధంగా జరుగుతోంది. నేను ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఆ రహదారి ప్రక్కనున్న పొలాలను తీసుకుని అయినా సరే విజయవాడ - తెనాలి రహదారిని ఆరు లేన్ల రహదారిగా చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

చిలకలూరిపేటు నుంచి మద్రాసుకు వెళ్లడానికి ఒక జాతీయ రహదారి ఉంది. చిలకలూరిపేటకు సమీపంలో ఎడ్లపాడు వద్ద బ్రిడ్జిలు తుఫానులు వచ్చినపుడు కూలిపోవడం జరుగుతోంది. వినుకొండ సమీపంలో గుండ్లకమ్మ వాగు వద్ద ఒక పెద్ద బ్రిడ్జిను నిర్మించడం జరిగింది. చిలకలూరిపేట వద్ద ట్రాఫిక్‌జామ్ అయినప్పుడల్లా వినుకొండ మీద నుంచి కుడిచేతి వైపుగా వాహనాలు వెళ్లడం జరుగుతోంది. ఆ రహదారి కూడా రద్దీ ఎక్కువవడం వల్ల పాడయిపోతోంది. దానికి సరిగా మరమ్మత్తులు కూడా చేయడం లేదు. కాబట్టి ఆ రహదారిని కూడా మీరు పునర్నిర్మాణం చేస్తారో లేక మరమ్మత్తులు చేస్తారో కానీ, ఈ రెండు రహదారుల గురించి ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరముందని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, రహదారులను నిర్మిస్తామంటే మాకు భయమేస్తోంది. ఎందుకంటే, ఈ 4 లేన్లు, 6 లేన్ల రహదారులు వచ్చిన తర్వాత రోడ్డు ప్రమాదాల్లో కొన్ని వందలమంది ప్రజలు జంతువులు చనిపోయినట్లు చనిపోతున్నారు. నా ప్రశ్న ఏమిటంటే, హైదరాబాదు నుంచి బెంగుళూరు జాతీయ రహదారిపై నాలుగుచోట్ల నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గోరంట్ల వద్ద ఉన్న పాయింట్‌లో రెగ్యులర్‌గా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మేము దీనిగురించి ఒక ఉద్యమం కూడా చేశాము. అటువంటి అతి ప్రమాదకరమైన స్పాట్స్ వద్ద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. జాతీయ రహదారి సంస్థ చాలా బాధ్యతారహితంగా వ్యవహరిస్తోంది. అసలు పట్టించుకోవడం లేదు. నార్మ్స్ ప్రకారం అక్కడ చేయవలసిన ఏర్పాట్లు చేయడంలేదు. ప్రభుత్వం దానిపై ఎటువంటి చర్యలు తీసుకుంటుందో నేను తమరిద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మన సభ ప్రక్కనున్న భవనం పోర్టుకో వద్ద రెండు రోజుల నుంచి వర్షం లేకపోయినా కారుతుంది. ఆ విషయం గురించి చెప్పాలని ఉన్నా నేను చెప్పదలచుకోలేదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, మీ బాల్యంలో ఒక రహదారిని నిర్మిస్తే ఆ రహదారి ఈ రోజు వరకూ బాగానే ఉంటుంది. కానీ, ఇప్పుడు రహదారిని నిర్మిస్తే, ఆరు నెలల కాలంలోనే అది పాడయిపోతుంది. టెక్నాలజీ పెరిగినపుడు రోడ్డు మన్నిక కూడా పెరిగే విధంగా ఉండాలి కానీ, రోడ్డు మన్నిక తగ్గకూడదు. దానిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రహదారుల నాణ్యతకు సంబంధించిన చర్యలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, మీకున్నంత అనుభవం లేకపోవడం వల్ల మేము తమరిని ఇబ్బంది పెడుతున్నాము. భవిష్యత్తులో మీ పద్ధతిద్వారానే మేము నడచుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: గౌరవ మంత్రిగారు పూర్వంలో శాసనపరిషత్తు సభ్యునిగానే ఉన్నారు. వారంటే నాకు ప్రత్యేకమైన గౌరవం. శాసనపరిషత్తులో ఉన్న భవనాల యొక్క లీకేజీలకు సంబంధించి సంబంధిత శాఖ సరిగా శ్రద్ధ తీసుకోవడం లేదని అనడానికి నిదర్శనం, ఛైర్మన్‌గారి కార్యాలయంలో ఆయన ప్రయివేటు గదిపై నుంచి పెచ్చులు పడిపోతూ ఉన్నాయి. కనీసం సంస్థ యొక్క ఛైర్మన్లు కార్యాలయంలో కూడా ఈ విధమైన పరిస్థితి ఉంటే అర్థం లేదనేది నా అభిప్రాయం. దయచేసి సంబంధిత ఇంజనీర్లను పిలిపించి తక్షణమే దానిపై చర్యలు తీసుకోవాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, ఇంతకుముందే సోదర సభ్యులు తమరి ప్రయివేటు గదిపై నుంచి పెచ్చులు పడిపోతున్నాయని చెప్పారు. సంబంధిత అధికారులు దాని గురించి చర్యలు తీసుకోవడానికి కొంచెం ఆలస్యం అవ్వవచ్చు. మా అధ్యక్షులను ఈలోగా మేము కాపాడుకోవాలి కాబట్టి గౌరవ మంత్రిగారు ఛైర్మన్‌గారికి ఆ సమయంలో ఏదైనా ఒక హెల్మెట్ ఇస్తారని నేను అడుగుతున్నాను.

MR. CHAIRMAN: The subject is a serious one, don't take it in a lighter manner.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇంతకుముందు రాష్ట్ర హైవేలను form చేసేటపుడు, సంబంధిత కాంట్రాక్టరు ఆ రహదారులను కొంతకాలం పాటు వాటి నిర్వహణ చేపట్టాలని ఒక stipulation ఉండేది. ఇప్పటికీ ఆ విధంగా ఉందా? ఉంటే ఎందుకు ఈ విధమైన maintenance ఉంది? నిర్మించిన రెండు సంవత్సరాలకే రహదారులు గోతులుగా మారి పాడయిపోతున్నాయి. అటువంటి maintenance agreement ఉన్నదా? ఒక వేళ అది లేకుంటే మళ్లీ అటువంటి నిర్వహణ ఒప్పందాన్ని తీసుకువస్తారా?

ఉ.11.30

శ్రీ శిద్దా రాఘవరావు : గౌరవ సభ్యులు శ్రీ రెడ్డెప్పరెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, కేంద్ర ప్రభుత్వ రవాణా శాఖవారు జాతీయ రహదారుల ఆధునీకరణ ఫేస్-4 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా పోవు ఎన్‌హెచ్-4ను పిపిపి మోడల్ క్రింద నాలుగు రోడ్లుగా అమతించుటకు గుర్తించడమైనది. ఇందుకు గాను శ్రీకాంత్ కన్సెల్టెన్సీ వారిచే రిపోర్టు తయారుచేయించడమైనది. ఈ రిపోర్టును కూడా 14 -5-2014 లో కేంద్రానికి పంపడమైనది. రిపోర్టు కోసం మనం వేచి ఉన్నాము. ప్రాజెక్టు రిపోర్టు అనుమతిచబడిన వెంటనే పని ప్రారంభించబడును.

ఈ ప్రాజెక్టు వివరాలు: ఈ ప్రాజెక్టు చిత్తూరు జిల్లా మీదుగా పోవుచున్నది. ముఖ్య పట్టణం గ్రామాలు. నాగమండలం, గాంధీనగర్, చిత్తూరు కెజి సత్రం, బంగారు పాల్యం, వెంకటగిరి మరియు పలమనేరు మీదుగా ఈ ప్రాజెక్టు పోవుచున్నది. ఏదేమైనప్పటికీ రెడ్డెప్పరెడ్డిగారు మన దృష్టికి తీసుకువచ్చిన విధంగా అవసరమైతే ఒకసారి కేంద్రప్రభత్వం దగ్గరకు వెళ్లి ఈ ఫైలుపై అనుమతిని తీసుకుని వెంటనే పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవటం జరుగుతుంది. అలాగే బాలసుబ్రహ్మణ్యం గారు నాయుడుపేట, తిరుమల రోడ్డును నాలుగు లైన్లు చేయమని అడగడం జరిగింది. దాని విషయమై తప్పకుండా విచారణ చేస్తాం. నిన్ననే మా ముఖ్యమంత్రిగారు ఆరోడ్డులో ప్రయాణం చేయడం జరిగింది. వారు కూడా నాకు ఈ విషయ చెప్పారు. తప్పకుండా దానికి సంబంధించి అంచనా వ్యయం నివేదికను తయారు చేయించి ఫోర్‌లైను చేయడానికి చర్యలు తీసుకోబోతున్నాం.

అలాగే శ్రీ జూపూడి ప్రభాకర్ గారు చీమకుర్తి, ప్రకాశం జిల్లాలోని కొన్ని రోడ్లు బాగలేవని మాదృష్టికి తీసుకువావడం జరిగింది, తప్పకుండా వాటిని గుర్తించ తగు చర్యలు తీసుకుంటాం. నిన్ననే నేను 13 జిల్లాలోని ఈయన్‌సీలందరితీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎక్కడైతే పార్ట్‌హోల్స్ ఉన్న

రోడ్లున్నాయో వాటిన్నిటిని గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయడానికి కావలసిన నివేదికను తీసుకురావలసిందిగా వారిని ఆదేశించడమైనది. కనుక సభ్యులు అడిగినట్లుగా రోడ్ల మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. అలాగే శ్రీ పి.జె. చంద్రశేఖర రావుగారు బైపాస్ రోడ్డులో గురించి అడగడం జరిగింది. ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దానికి సంబంధించి రూట్ మ్యాప్ తీసుకురావడం జగిరిగింది. తరువాత అది ఎందువల్ల ఆగిపోయిందో ఆ విషయం నాకు తెలియదు. ఒక సారి అధికారులతో మాట్లాడి దానిపై కూడా చర్యలు తీసుకుంటాం. అలాగే శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు బకింగ్‌హామ్ కెనాల్ పనులు గురించి వేలంపాట జరుగుతున్నట్లు తెలియజేశారు, తప్పకుండా ఆ విషయమై కూడా తగు చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించడం జరుగుతుంది. అలాగే ఎడ్లపాడు దగ్గర బ్రిడ్జ్ గురించి చెప్పారు, దాన్ని పరిశీలించాలని కూడా అధికారులను ఆదేశిస్తాం.

అలాగే డా.ఎం. గేయానంద్ గారు బెంగుళూరు, అనంతపురం రోడ్డులో ఎక్కువ ప్రమాధాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రమాధాలకు సంబంధించి నేను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాను. ఈ మధ్యకాలంలో సేఫ్టీ సెలబ్రలేషన్స్ క్రింద ప్రతి రెండు నెలలకు ఒకసారి నాలుగురోజుపాటు రాష్ట్రమంతా నిర్వహించాలని అధికారులను ఆదేశించడమైనది. ఏమైనా ఈ విషయమై చాలా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. బ్లాక్ హోల్స్ వద్ద సోలార్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని, మరికొన్ని కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచన ఉంది. దానికి ఒక కమిటీ వేసి, చైర్మగా ముఖ్యమంత్రిగారిని చేసి, అందులో హెల్త్ మరియు పోలీసులను కూడా భాగస్వాములను చేసి ముందుకు పోవాలని నిర్ణయం తీసుకున్నాం. తప్పకుండా ప్రమాధాలు తగ్గడానికి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ గాదె శ్రీనివాసులు గారు రోడ్లు బాగుండటంలేదని అడిగారు, అంతకు ముందుకు క్వాలిటీ కంట్రోల్ ఉండింది. కానీ అది సరిగా పని చేయలేదు. నేను క్వాలిటీ కంట్రోల్ ఛీఫ్ ఇంజనీరును పిలిపించి ఈ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం ఎక్కడ జరిగినా మీరు వెళ్లి ఆ రోడ్డు నాణ్యతను సర్టిఫై చేస్తేనే మేము నిధులు మంజూరు చేస్తాం, లేకపోతే మంజూరు చేయమని గట్టిగా చెప్పడం జరిగింది. అలాగే శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు ఆర్ అండ్ బి భవనాలలో చాలా చోట్ల లీకేజిలున్నాయన్నారు, వాటిని తప్పకుండా సరి చేస్తాం.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు కల్పించుకొని ఛైర్మన్ గారి చాంబరులోనే లీకేజిలున్నాయని వ్యాఖ్యానింగా, అందుకు మంత్రి శ్రీ శిద్దా రాఘవరావు లీకేజిలున్న విషయాన్ని తాను త్రోసిపుచ్చడం లేదని, అందుకు తగు చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు)

అలాగే శ్రీమతి పమిడి శమంతకమణి గారు రోడ్లును మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తప్పకుండా అందుకు తగ్గ చర్యలు తీసుకుంటాం. అలాగే శాసన పరిషత్తు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి. రామచంద్రయ్య గారు రోడ్ల నిర్వహణ సరిగా జరుగుతుందా, లేదా అని ప్రశ్నించారు. రోడ్ల నిర్వహణకు సంబంధించి నిర్వహణ ఒప్పందాలున్నా సరిగా చేయడం లేదని మొన్ననే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఎవరైతే రోడ్ల నిర్వహణకు సంబంధించి ఒప్పందం చేసుకొని సరిగా చేయడంలేదో వారందరిపై కఠిన చర్యలు తీసుకొని ఒప్పందం రద్దు చేస్తామని కూడా చెప్పడం జరిగింది.

SRI C. RAMACHANDRAIAH : Sorry for the interruption Sir. Minister Garu, Maintenance is it compulsory or not?

శ్రీ శిద్దా రాఘవరావు : నిర్వహణ ఖచ్చితంగా ఉండాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : ఉండాలనన్నప్పుడు ఎందుకు ఎన్‌ఫోర్స్ చేయడంలేదు. రోడ్లు వేసిన ఒక సంవత్సరంలోనే రోడ్లు పాడవుతున్నాయి.

శ్రీ శిద్దా రాఘవరావు : నిర్వహణకు సంబంధించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, నిర్వహణా వ్యవస్థ సరిగా లేకపోతే దానికి కొద్ది కొద్దిగా సవరణలు చేసి సక్రమ నిర్వహణకు వెంటనే చర్యలు తీసుకునే విధంగా నేను ప్రయత్నం చేస్తాను. ఏది ఏమైనా రాష్ట్రంలోని రోడ్ల విషయంలో ఒక మంచి వాతావరణం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ముందుకుపోతున్నాను. ఏమైనా సమస్యలుంటే వాటిని నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా దాన్ని సవరించుకొని ముందుకుపోతాం.

(ఆ సందర్భంలో శ్రీ సి. రామచంద్రయ్య గారు మంత్రిగారిని ఉద్దేశించి మాట్లాడుతూ, మీ ముఖ్యమంత్రిగారు నూటికి 35 మార్కులు మించకుండా ఇస్తే, మేము నూటికి 95 మార్కులు ఇస్తున్నాం, చాలా బాగా సమాధానాలిచ్చారని వ్యాఖ్యానించారు.)

MR. CHARIAMAN: Now, the House is adjourned Tea Break for 20 minutes.

(Then, the House, adjourned for Tea Break at 11-36 a.m.)

* * *

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-09 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

## PAPERS LAID ON THE TABLE

1. A copy of the 39th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2012-13, as required under Section 619-A of the Companies Act, 1956.

## లఘుచర్చ – రాష్ట్రంలో కార్మిక విధానం

Now, Short Discussion on Labour Policy in the State. Chandrasekhar Rao garu, please initiate the discussion.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ముందుగా ఈ లేబర్ పాలసీ అనే అంశంపైన తమరు స్వల్ప వ్యవధి చర్చకు అనుమతించినందుకు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఉద్యోగ, కార్మికులందరి తరఫున మీ ద్వారా సభకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కార్మిక శాఖ మంత్రిగారు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కార్మిక విధానం, ఏ మాత్రం సబ్జెక్టుకి సంబంధించిన చర్చను ఫలప్రదంగాను, ఉపయోగకరంగాను లేదు. ప్రస్తుతం ఉన్నటువంటి సమస్యలను ఎదుర్కొనే క్రమంలో ప్రభుత్వ విధానాన్ని వ్యక్తపరచే తీరు సరిగా లేకపోవడం గురించి ముందుగా నా యొక్క నిరసనను తెలియపరుస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని కార్మిక వర్గం తరఫున, కష్టజీవుల తరఫున కొన్ని విషయాలను మీ ద్వారా ప్రభుత్వానికి, మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

లేబర్ పాలసీ అన్నప్పుడు మొత్తం భారతదేశంలోనే ప్రప్రథమంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ఆదర్శనీయమైనటువంటి లేబర్ పాలసీని ఆనాటి ప్రభుత్వం, కార్మికశాఖామంత్రుల యొక్క జోక్యంతోను, ట్రేడ్ యూనియన్ల యొక్క సహకారంతోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పరచడం జరిగింది. ఆ మేరకు మొత్తం భారతదేశంలో ఒక ఆదర్శవంతమైన పారిశ్రామిక సంబంధాలు మన ఆంధ్రప్రదేశ్‌లో దీర్ఘకాలం పాటు అంటే, సుమారు 1990 వరకూ కొనసాగింది. 1990 సంవత్సరం తరువాత నూతన మార్కెట్ ఎకానమీ లేదా వరల్డ్ బ్యాంక్ యొక్క గైడెన్స్, డబ్ల్యుటివో రూల్సు, ప్రపంచ బ్యాంక్ ఆదేశాలు లేకపోవడంవల్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి కొత్త ఉదారవాద ఆర్థిక విధానాల క్రమంలో ఈ లేబర్ పాలసీ అనేది రోజు రోజుకి బలహీనపడుతూ, చివరికి కనుమరుగయ్యే ప్రమాదానికి దారితీస్తున్నది.

ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరిగి శ్రమశక్తికి, కార్మిక వర్గానికి ఒక ఆశాదీపంగా, ఒక ప్రజాస్వామిక లేబర్‌కి, శ్రమశక్తికి సరైనటువంటి సామాజిక, ఆర్థిక న్యాయం జరిగే పద్ధతులలో ఉండాలని ఆశిస్తున్నాను. ఆ విధమైన చర్యలకు గౌరవ కార్మిక శాఖా మంత్రిగారు చొరవ తీసుకుని ఆ యొక్క విధివిధానాలను రూపొందించడానికి సహకరించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, గతంలో ఉమ్మడిగా గానీ, ఇప్పుడు నూతనంగా ఏర్పడుతున్న 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గానీ, లేబర్ అడ్వైజరీ బోర్డు, ఇంప్లిమెంటేషన్ అండ్ ఎవాల్యుయేషన్ కమిటీ, వివిధ రంగాలకు సంబంధించిన జ్యూట్, షుగర్, టెక్స్‌టైల్, సిమెంటు పరిశ్రమల ఉద్యోగులకు సంబంధించి గతంలో వేజ్ బోర్డ్స్ ఉండేవి. అలాగే వారి యొక్క సర్వీస్ నిబంధనలు, వేతనాలు, సెలవులకు సంబంధించి యాజమాన్యం, ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు కలిసి త్రైపాక్షిక సమావేశాలను నిర్వహించేవారు. అలాగే ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి విధివిధానాలను రూపొందించేటటువంటి ఒక సత్సంప్రదాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలాకాలం కొనసాగింది. దానిని మన నవ్యాంధ్రప్రదేశ్, సంతోషాంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ కూడా ఇటువంటి ఒక లక్ష్యంతోటి ప్రయాణం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదో, ఆ లక్ష్యంవైపుకి మనం ప్రయాణం చేయాలంటే, ప్రజాస్వామికమైన కార్మిక సంబంధాలను, పారిశ్రామిక విధానాలను రాష్ట్రప్రభుత్వం ఈ దశలో రూపొందించుకోవడం అత్యంతావశ్యకమైన విషయమని నేను తమ ద్వారా మనవిచేస్తున్నాను. వీటికి సంబంధించి ప్రభుత్వం తనయొక్క విధివిధానాలను రూపొందించుకునే క్రమంలో కార్మికవర్గం యొక్క ట్రేడింగ్ యూనియన్ సలహాలతోపాటు వారి భాగస్వామ్యాన్ని కొనసాగించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అలాగే, స్వాతంత్ర్యం వచ్చిన మరుసటి సంవత్సరమే అంటే 1948 సంవత్సరంలో ఏర్పడిన కనీస వేతన చట్టమునకు సంబంధించిన ప్రాథమికమైన అంశాలు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలుకావడం లేదు. ఈ చట్టాలకు సంబంధించిన అడ్వైజరీ కమిటీ ఒక ఉమ్మడి రాష్ట్రంలోనే తనయొక్క కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో కనీస వేతనాలను ప్రకటించే విధివిధానం మరియు చట్టం ప్రకారంగా చేయవలసినవన్నీ మృగ్యమైనటువంటి దశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వ వైఖరిని, చట్టాన్ని అమలుచేసే విధానాన్ని, అలాగే అడ్వైజరీ కమిటీని ప్రారంభించడం గురించి, ఆ కమిటీలో కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వబోతున్నారా? ఇటువంటి విషయాలమీద స్పష్టతగా ఉండాల్సిన ఈ చర్చా పత్రంలో ఇవన్నీ కొరవడడమనేది దురదృష్టం.

ఇకపోతే, కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ రెగ్యులేషన్ యాక్టు 1970లో చట్టం ఒకటి ఉంది. ఆ చట్టానికి సంబంధించిన కొన్ని అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమశక్తి అనేది అత్యంత సిగ్గుపడాల్సిన విషయమని ఈ చట్టంలోని ఉపోద్ఘాతంలో వ్రాయడం జరిగింది. అయితే, అప్పుడు 20 శాతం కాంట్రాక్టు కార్మికులు, 80 శాతం రెగ్యులర్ కార్మికులు అని పరిశ్రమలలోనూ, ఇతర రంగాలలోనూ ఉండేవారు. ఈనాడు అది తారుమారైపోయి 80 శాతం కాంట్రాక్టు కార్మికులు, 20శాతం పర్మనెంట్ కార్మికులు అనే దశకి వచ్చినందుకు మనం సిగ్గుతోటి తలవంచుకోవాలి. కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్టుకి దురదృష్టం ఏమిటంటే, మొత్తం భారతదేశంలోనే మొట్టమొదటి కాంట్రాక్ట్ లేబర్ అబాలిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్టులో కోర్ వర్కర్ అంటే ఎవరు? కోర్ రంగం అంటే ఏమిటి? లేకపోతే కాంట్రాక్టు వర్కర్స్‌ని ఎక్కడెక్కడ పెట్టుకోవచ్చు, అంతకుముందు నిషేధించబడినటువంటి అనేక రంగాలలో కాంట్రాక్టు వ్యవస్థని తీసుకురావడానికి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ చట్టాలలో కొన్ని అమెండ్‌మెంట్స్ చేసింది. దురదృష్టవశాత్తు దానికి అప్రూవల్ కూడా రావడం కూడా జరిగింది. అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు దీనికి వ్యతిరేకంగా ఉద్యమించినప్పటికీ, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధానాన్ని అవలంబించినప్పటికీ, అవి కాంట్రాక్టు లేబర్‌కు ఉండేటటువంటి

సెక్షన్ 5 క్రింద కానీ లేదా అనేక ఇతర క్లాజెస్ క్రింద కానీ కాంట్రాక్టు లేబర్‌కి అడ్వైజ్ చేసే కమిటీ రద్దు చేయబడింది. కాంట్రాక్టు లేబర్‌కి సంబంధించిన అనేక అంశాలలో కార్మికుల యొక్క ఇన్‌వాల్వ్‌మెంట్‌ని అది ఎత్తివేయడం జరిగింది. దానిని తిరిగి పునరుద్ధరించడమే కాకుండా, కాంట్రాక్ట్ లేబర్ అబాలిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్టు యొక్క పదాన్ని, స్పిరిట్‌ని కూడా యధాతథంగా ముందుకు తీసుకుపోవడానికి ఈ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో కూడా కాంట్రాక్టు లేబర్లందరినీ రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. నిన్న గౌరవ ఆర్థిక శాఖామాత్యులు కూడా ఒక ప్రత్యేక కమిటీని వేశామని, కాంట్రాక్టు వర్కర్స్‌ని క్రమంగా రెగ్యులరైజ్ చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. చాలా సంతోషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు 60,000 మంది కాంట్రాక్టు కార్మికులు ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కాంట్రాక్టు కార్మికులని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రంలో ఈ చట్టం ద్వారా కాంట్రాక్ట్ లేబర్ అనే దానిని తాత్కాలికమైన పనులలో మాత్రమే వినియోగించుకునే దిశగా దీనికి తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే, లేబర్ వెల్ఫేర్ బోర్డు కూడా ఉంది. ఈ బోర్డు మహిళా కార్మికులకు గానీ లేకపోతే అసంఘటిత రంగ కార్మికులకు గానీ లేదా కార్మికుల పిల్లల యొక్క చదువులకు సంబంధించి గానీ అనేకరకాలైన సంక్షేమ కార్యక్రమాలు చేసే లేబర్ వెల్ఫేర్ బోర్డు కూడా కేవలం కాగితాలకే పరిమితమవుతున్నది. కార్మికులు కూడా ఈ వెల్ఫేర్ బోర్డు మాకు రక్షణగా ఉన్నదనే మెసేజ్‌ని ఇవ్వడంలో వెల్ఫేర్ బోర్డు విఫలమవుతున్నది.

మ.12.20

దానిని బలోపేతం చేయవలసినవసరం ఎంతైనా ఉన్నది. ఆ దిశగా దీని కన్సల్టేటివ్ కమిటీని ఏర్పాటు చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.ఇక రెండవ విషయం ఎందుకంటే, మీరు బెల్లు కొట్టిన తరువాత నేను ఎక్కువ సమయం మాట్లాడలేను కాబట్టి, నాకు మీరు కొంచెం సమయం ఇవ్వాలి.

MR. CHAIRMAN : When you are talking with regard to Labour Policy I won't give bell.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : థాంక్యూ సార్. అందువలన వీటిల్లో అనేక ముఖ్యమైన చట్టాలు ఉన్నాయి. అందులో ఫ్యాక్టరీస్ యాక్టు, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు మొదలైనవి రకరకాలుగా ఉన్నాయి. ఇందులో ఫ్యాక్టరీల యాక్టుకి సంబంధించి, బాయిలర్ యాక్టుకి సంబంధించి, వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ యాక్టుకు సంబంధించి, కార్మికులకు తక్షణమే ఉండేటటువంటి భద్రతా ప్రయోజనాలు, అక్కడ ఉండేటటువంటి వారి పని ప్రయోజనాలకు సంబంధించి వారికి నష్టం జరగకుండా ఒక ఆరోగ్యకరమైనటువంటి పని పరిస్థితులు కల్పించేందుకోసం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లోనే ఆ రోజు అనేక రక్షణలు కార్మికులకు కల్పించడం జరిగింది. దురదృష్టవశాత్తు కాంట్రాక్టు బేసుల్లోనే మొత్తం మారిపోతున్నాయి. ఫ్యాక్టరీలలో 250 మంది కంటే ఎక్కువ పనిచేసే దగ్గర లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ఒక ప్రొడక్టివ్ యూనిట్‌గా భావించి క్యాంటీన్లను స్థాపించాలనే ప్రొవిజన్ ఉంది. కానీ, దానిగురించి పట్టించుకునే వారే లేరు. కాంట్రాక్టు కార్మికులను లెక్కల్లో చూపించాలనుకునేటప్పటికి వారిని లెక్కల్లో

చూపించకుండా మా దగ్గర 250మంది కంటే తక్కువ ఉన్నారని, దాదాపు 90 శాతం ఫ్యాక్టరీలలో క్యాంటీన్లే లేవు అధ్యక్ష. ఇంకా అనేక విషయాలు ఫ్యాక్టరీల యాక్టులో ఉన్నప్పటికీ, వారికి సెలవులు ఇచ్చే విషయంలో కానీ, ఓవర్‌టైం చేసే విషయంలో కానీ, వీక్లీ ఆఫ్‌లు మార్చే విషయంలో కానీ లేదా ఒక ఫ్యాక్టరీని ఎస్టాబ్లిష్ చేసే విషయంలో కానీ, వర్కర్స్‌ని కాంట్రాక్టులోకి తీసుకునే విషయంలో కానీ, వర్కర్స్‌తో కలిపి అక్కడ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసే విషయంలో కానీ, ఏవిధమైనటువంటి చర్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవించబడడం లేదు, అమలుచేయబడడం లేదు. కార్మికులనేటటువంటి వారు వెట్టివారు. వెనుకటి ఫ్యూడల్ వ్యవస్థలో దొరల దగ్గర, భూస్వాముల దగ్గర జీతగాళ్లు ఏ పరిస్థితులలో పని చేస్తున్నారో దాదాపు ఆ స్థాయికి ఈనాడు ఉన్నటువంటి కార్మిక వర్గం నెట్టివేయబడుతోంది. మీకందరకూ ఇవన్నీ తెలుసు. స్టీల్‌ప్లాంట్‌లో యాక్సిడెంట్లు అయినాయి, హిందూస్థాన్ పెట్రోలియంలో యాక్సిడెంట్లు అయినాయి. నేను దాదాపు 30 సంవత్సరాలుగా కార్మికుడిగా పనిచేశాను. ఒక ట్రేడ్ యూనియనిస్ట్‌గా పని చేశాను. రాష్ట్రం అంతా తిరిగాను. ఏ ఒక్క పరిశ్రమ అయినా సరే ఆ పరిశ్రమలో ఒక్క కార్మికుడు కూడా చనిపోలేదని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పేటటువంటి పరిస్థితి లేదు. ఎంతోమంది కార్మికుల యొక్క రక్తం చిందించి, ప్రాణాలు తీసి, లాభాలు సంపాదించుకునే దిశగా ఈ పరిశ్రమల యొక్క యాజమాన్యాలు ఫ్యాక్టరీల యాక్టులో ఉండే ప్రొవిజన్స్ గానీ, బాయిలర్ యాక్టులో ఉండే ప్రొవిజన్స్‌ని కానీ బహిరంగంగా ఉల్లంఘన చేసి వాటిని అసలు లేనట్లుగానే పరిగణించే పరిస్థితి ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడడం అత్యంత దుర్భరమైన విషయం. నేను మనవిచేసేదేమిటంటే ఒక సిమెంటు కంపెనీకి గానీ, ఒక మైనింగ్‌కి గానీ, ఒక ఐరన్‌ఓర్‌కి గానీ, ఒక ఫార్మాస్యూటికల్ కంపెనీకి గానీ ఎక్కడికైనా వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించినట్లయితే, నేను మీకు ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. నేను ఒక మందుల కంపెనీలో పనిచేశాను. నేను పని చేసి ఇంటికి వెళ్ళడం అంతా అయిపోయిన తరువాత నా బట్టలు తొడుక్కుని వారం, పదిరోజుల తరువాత మా ఊరికి వెడితే, మా అమ్మగారు నా దగ్గరకి వచ్చి ఏంటి రా నీ దగ్గర మందుల వాసన వస్తోంది అన్నది. ఇది వారం రోజుల తరువాత. ఈ వారం రోజుల్లో రోజూ స్నానం చేస్తున్నాను, బట్టలు మార్చుకుంటున్నాను. అంటే, ఒక కార్మికుడి మీద, వ్యక్తి మీద, బయట ఉన్న పొల్యూషన్ గానీ రకరకాలుగా మనం పిలుస్తున్నాము. దాదాపు 8 గంటల పైబడి ఆ క్లోరిన్, యాసిడ్స్, సుమారు 60,000 కెమికల్ కాంపొనెంట్స్‌తోటి డీల్ చేస్తున్న అక్కడ ఉన్నటువంటి కార్మికులు, ఆ గొట్టాల దగ్గర ఇలా ముక్కులు పెట్టేసి, వారి జీవితం కొనసాగిస్తున్న దగ్గర ఈ మందుల పరిశ్రమలు, పెస్టిసైడ్స్, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌లో గానీ, కెమికల్ ఇండస్ట్రీలోగానీ ఎక్కడైనా పనిచేస్తున్నటువంటి లక్షలాదిమంది కార్మికులకి ఏం జరుగుతోందని పరిశీలిస్తే, కళ్ళవెంట నీళ్లు వస్తాయి. చనిపోయిన వారి పరిస్థితి వేరే రకంగా ఉంటోంది. నేను ఒక విషయాన్ని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఎందుకంటే, ఇది నా వ్యక్తిగతంగా కూడా చాలా సమస్యలు ఎదుర్కొ న్నాను. మన హైదరాబాద్‌లోనే షాద్ నగర్ దగ్గర 5, 6 నెలల క్రితం ఒక యాక్సిడెంట్ జరిగింది. దాదాపు 11 మంది కార్మికులు ఆ ఫర్నేస్‌లో పడి చనిపోయారు, వారిని గుర్తుపట్టడానికి కూడా లేనటువంటి పరిస్థితి ఉంది. నాకు ఈ విషయం తెలిసి నేను వెడితే, ఆ కంపెనీలో దాదాపు 400మంది పనిచేస్తున్నారు. వారిలో చాలామంది పశ్చిమబెంగాల్‌కి సంబంధించిన వారు ఉన్నారు. ఈ యాక్సిడెంట్ జరిగిన నాలుగు గంటలలో ఆ నాలుగు వందల మంది కూడా కలకత్తా వెళ్ళిపోయారు. అక్కడ ఎవరూ లేరు. ఎవరిని పరామర్శించాలో తెలియదు. ఒక 10 మంది ఇక్కడ ఆసుపత్రిలో అడ్మిట్ అయితే, వారిని పరామర్శించడానికి వెళ్ళినప్పుడు వారు చెపుతున్నటువంటి విషయాలు వింటే ఆశ్చర్యపోతాము. ఇవన్నీ స్థానికత అని చెప్పి అప్పుడు తెలంగాణాలో గొడవలు చేశారు, కానీ, అక్కడ తెలంగాణాలో ఒక్క ఉద్యోగి కూడా స్థానికుడుగా

లేకపోగా, అక్కడకు వెళ్ళినతరువాత అక్కడ ఉండేటటువంటి కొద్దిమంది పెద్దమనుషులు, రాజకీయ పార్టీ నాయకులు, ఆ యాజమాన్యం దగ్గర నెలనెలా కమీషన్లు, డబ్బులు దండుకుంటూ, వారే ట్రేడ్‌యూనియన్ లీడర్లు, వాళ్ళే గ్రామనాయకులు, వాళ్ళే వర్కర్ల లీడర్స్, వాళ్ళే సంతకాలు పెట్టి, వారే కార్యక్రమాలను నిర్వహిస్తారు. యాజమాన్యంతో సహా మొత్తం పశ్చిమ బెంగాల్‌కి సంబంధించినవారే ఉన్నారు. ఈవిధంగా అక్కడ జరుగుతోంది. నేను తమకి మనవిచేసేదేమిటంటే, మన మంత్రిగారు కూడా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వారే కాబట్టి, వారి ప్రక్కనే ఉన్నటువంటి విశాఖపట్టణంలో ప్రఖ్యాతిగాంచినటువంటి స్టీల్ పరిశ్రమలో కానీ, హిందూస్థాన్ పెట్రోలియంలో కానీ వరుసగా ప్రతిసంవత్సరం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవి ప్రఖ్యాతిగాంచినటువంటి పబ్లిక్ సెక్టార్ కంపెనీలు. నేను ప్రైవేటు సెక్టార్ల గురించి చెప్పడం లేదు. మీరు ఇంకా బయటకు వచ్చి చూసినట్లయితే, ఇంకా మందుల పరిశ్రమలు, ప్రమాదాలు, చనిపోవడాలు, అసలు ఆ విషయాలన్నీ పత్రికల వారికి గానీ, వార్తలకు గానీ అందకుండా అక్కడికక్కడే దానిని మూసేటటువంటి పరిస్థితులు, ఇంకా భయంకరమైన పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అంతేగాకుండా, కార్మికుల ప్రాణాలకు ఎటువంటి విలువ లేని పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అత్యంత ప్రమాదకరమైన పనులలో కాంట్రాక్టు కార్మికులను నియమించడం వల్ల, వారికి ఆ పనులలో ఉండేటటువంటి రక్షణకు సంబంధించిన జాగ్రత్తలు, ఏవి తీసుకుంటే, ఏ ప్రమాదం రాకుండా ఉంటుంది మొదలైన సేఫ్టీ మెజర్స్ గురించి ఏ మాత్రం ప్రాథమిక అవగాహన లేని వారితోటి పశువులులాగా పనిచేయించుకుని, లాభాపేక్షతో మనుషుల ప్రాణాల మీద వీళ్లు లాభాలు సంపాదిస్తున్న పరిస్థితికి ఈ ప్రభుత్వ విధానాలు సహకరించడమనేటటువంటిది చాలాచాలా అన్యాయమైనటువంటి విషయం. ప్రజాస్వామ్యానికి అపహాస్యం చేసేటటువంటి విషయం. అది కాంగ్రెస్ ప్రభుత్వమైనా, తెలుగుదేశం ప్రభుత్వమైనా, ఏ ప్రభుత్వమైనా సరే here I am not referring the political establishment on the affairs of the Management. సిస్టంలో ఉన్నటువంటి పరిస్థితిని గురించి మనమందరం కూడా శ్రమశక్తికి ఉండవలసిన మర్యాద గురించి, శ్రామికులకు ఉండవలసిన గౌరవం గురించి, శ్రామిక చట్టాలకున్నటువంటి ప్రాతినిధ్యం దానిని అమలుచేయవలసినటువంటి ఆవశ్యకత గురించి లేబర్ పాలసీని ఎవాల్వ్ చేస్తున్నటువంటి క్రమంలో వీటిని మానవతా దృక్పథంలో Labour Rights are Human Rights. Labour Rights are not confined only to the…….. అంతేగాకుండా, మినిస్టర్‌గారు రెఫర్ చేసినటువంటి కేంద్ర, రాష్ట్రాల చట్టాలే కాదు, లేబర్ రైట్స్, బేసిక్‌గా హ్యూమన్ రైట్స్ అని మనం గుర్తుపెట్టుకోవలసినవసరం ఉందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎన్ని ఆర్గనైజ్డ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి అనేటటువంటిది ప్రభుత్వం దగ్గర లెక్క ఉంది. అది లేబర్ డిపార్టుమెంటులోను, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటులోను లేకపోతే అన్నింటిదగ్గరా ఉంటుంది. ఎన్ని కంపెనీలలో ఎన్ని ట్రేడ్ యూనియన్స్ ఉన్నాయి? అక్కడ పనిచేసుకునే కార్మికులకి ప్రాతినిధ్యాన్ని వహించేసి వారి సమస్యల గురించి ఇక్కడి యాజమాన్యంతోగానీ, లేదా లేబర్ డిపార్టుమెంటుతో కానీ లేదా ప్రభుత్వంతో కానీ విన్నవించుకునే దానికి కావలసినటువంటి బేసిక్ ప్రజాస్వామ్యమికమైనటువంటి హక్కు ఎన్ని కంపెనీలలో నిరాకరించబడుతున్నది, ఎన్ని కంపెనీలలో ఆమోదించబడింది అనే విషయాన్ని చూస్తే ప్రజాస్వామ్యానికి ఉన్నటువంటి నేతిబీరకాయ చందంగా ఉన్న పోలిక మనకర్థమవుతుంది. నిజంగా మనం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నామంటే, ఎక్కడైనా ఒక పరిశ్రమలో సంఘం లేకపోతే, అక్కడ ఉన్న కారణం ఏమిటనే దానిని పరిశీలించడం అత్యంత అవసరం. ఎక్కడైనా కాదు, ఇక్కడెక్కడా కార్మిక సంఘాలు లేనటువంటి పరిస్థితి ఉందని నేను తమకు మనవిచేస్తున్నాను.

మ. 12.30

ఇప్పుడు మల్టీ నేషనల్ కంపెనీల్లో గానీ, కార్పోరేట్ సెక్టార్‌లో గానీ యూనియన్లు లేనటువంటి పరిశ్రమలు వాళ్లకు కావాలి. కొన్ని పరిశ్రమల్లోనైతే కార్మికుడు కూడా లేనటువంటి పరిశ్రమలు కావాలి. అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి, మంత్రి గారు దీన్ని పరిశీలించాలి. మొదటగా యూనియన్లు లేనటువంటి పరిశ్రమ కావాలి, రెండవది కార్మికుడు లేనటువంటి పరిశ్రమ కావాలి. కార్మికుడు లేనటువంటి పరిశ్రమంటే – ఆ పరిశ్రమలో మొత్తం కాంట్రాక్టు కార్మికులే ఉంటారు. కంపెనీ రోల్స్‌లో కార్మికుడు అనేటటువంటి వాడు ఉండడు. అక్కడ చిమ్మే వాడు ఉన్నా కూడా వాడిని కార్మికుడు అనరు. స్వీపింగ్ ఎగ్జిక్యూటివ్ అంటారు. వాడు చేసే పని స్వీపింగే అయినప్పటికీ, కార్మికుడు అనే నిర్వచనంలోకి రాకుండా ఉండటానికి వాడి డిసిగ్నేషన్‌ని మాత్రం స్వీపింగ్ ఎగ్జిక్యూటివ్ అని పెడతారు. ఈ రకమైనటువంటి మోసపూరితమైన ఆలోచనతో పరిశ్రమలు వ్యవహారం చేస్తుంటాయి.

కార్మికుడు లేనటువంటి పరిశ్రమలు అనంటే – అడ్డూ అదుపూ లేనటువంటి దోపిడీకి కావాల్సినటువంటి పారిశ్రామిక విధానం రాష్ట్రంలో అమలౌతున్న క్రమంలో, వీటిని నియంత్రించేందుకు, దోపిడీని కట్టడి చేసేందుకు పెట్టుబడి స్వభావం తెలిసినటువంటి పెద్దలే కార్మికులకు, శ్రమశక్తికి రక్షణగా ఏర్పాటు చేసిన అరకొర చట్టాలను కూడా భూస్థాపితం చేస్తున్న క్రమంలో, శ్రమశక్తి తరఫున, కార్మిక వర్గం తరఫున నిక్కచ్చిగా మేం నిలబడతాం, ప్రజాస్వామ్య విలువలకు మేం అద్దం పడతామనే ఆత్మ విశ్వాసాన్ని ఈ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కల్పించాల్సినటువంటి అవసరముందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఇంకా అత్యంత ఘోరమైన విషయం మరొకటి ఉంది. మనకు ఎంప్లాయ్‌మెంట్ స్టాండింగ్ ఆర్డర్స్ అనే చట్టం ఉంది. ప్రతి కంపెనీలో ఎక్కడైతే 20 మంది కార్మికుల కంటే ఎక్కువ మంది ఉంటారో, అక్కడ స్టాండింగ్ ఆర్డర్స్‌ని అమలు చేసేందుకు గాను, అక్కడి కార్మికులతో, ట్రేడ్ యూనియన్లతో కలిసి డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ దగ్గర కార్మిక సంఘాల వాళ్లు రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరముంది. కానీ, ఏ కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ అనే ఛాయలకే పోవడం లేదు. ఈ కార్మికులు ఎంత దూరంగా ఉంటున్నారంటే – స్టాండింగ్ ఆర్డర్స్ క్రింద కొన్ని రక్షణలు తమకున్నాయనే విషయం కూడా ఈ కార్మికులకు తెలియని స్థాయికి, ఈ వ్యవస్థని దిగజార్చడం జరిగింది. గవర్నమెంట్ మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ రూపంలో ప్రభుత్వం చట్టాన్ని ప్రింట్ చేసి పెట్టింది. కానీ, ఏ యాజమాన్యం దాన్ని పట్టించుకోదు. కార్మికులకు ఆ విషయమే తెలవదు. కార్మికులకు సంఘం పెట్టుకునే అవకాశం లేదు. ఒకవేళ సంఘం పెట్టుకుంటే, వాళ్లందర్నీ ఎత్తేయడం జరుగుతుంది. ఇక వాడు కోర్టుల చుట్టూ తిరిగీ తిరిగీ చేద్దామనంటే అదీ కూడా సాధ్యం కాదు.

ఈ రోజున ఎంత మంది కార్మికులకు గాను, ఎంతమంది ఉద్యోగులు లేబర్ డిపార్టుమెంటులో ఉండాలి, ఎవరుండాలనేది చట్టంలో స్పష్టంగా ఉంది. ఇంతకు ముందే చెప్పినట్లుగా, 17,000 మంది మనుషులుంటే, వాళ్లకు ఒక డాక్టరుండాలని డబ్ల్యూహెచ్‌ఓ నిబంధన ఉంది. అదే క్రమంలో మన రాష్ట్రంలో ఎంత మంది కార్మికులుంటే, ఎంత మంది లేబర్ ఆఫీసర్లుండాలి, ఎంత మంది కమీషనర్లు ఉండాలి, ఎంతమంది ఇన్స్పెక్టర్లుండాలి అనేటటువంటి

ఈక్వేషన్స్ గానీ, ఆ రకమైనటువంటి కాలిక్యులేషన్స్‌గానీ మన వద్ద లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ లేబర్ డిపార్టుమెంటు పరిస్థితిని చూస్తే, వాళ్లకు అడ్డమైన పనులన్నీ చెబుతారు. ఈ కేంద్ర చట్టాలను గానీ, రాష్ట్ర ప్రభుత్వ చట్టాలని గానీ నిజంగా అమలు చేయడానికి లేబర్ డిపార్టుమెంటుకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. బోనస్ యాక్టు, వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్టు, ఇఎస్ఐ యాక్టు, పిఎఫ్ యాక్టు, బాయిలర్స్ యాక్టు వంటివి కొన్ని ఉన్నాయి. అలాగే, చైల్డ్ లేబర్ యాక్టు కూడా ఇప్పుడు లేబర్ డిపార్టుమెంటుకు హ్యాండోవర్ చేయడం జరిగింది. వీళ్లు ప్రతిరోజూ తనిఖీకి వెళ్లడం, ఎక్కడ బాల కార్మికులున్నారు, ఎక్కడ లేరు అని తనిఖీ చేయడం, ఈ క్రమంలో ఒక్కోసారి వాళ్లు తన్నులు కూడా తింటున్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి.

కాబట్టి, నేను మనవి చేసేదేమంటే – ఇటీవల హైదరాబాదులో మైగ్రెంట్ లేబర్‌కు సంబంధించి ఐఎల్ఓ వాళ్లు ఒక కన్వెన్షన్ పెట్టి, నన్ను కూడా ఆహ్వానిస్తే అక్కడకి వెళ్లాను. ఆశ్చర్యకరమైన విషయమేమంటే – భారతదేశం నుండి ఇతర దేశాలకు రెండు కోట్ల మంది కార్మికులు వలస వెళ్లారు. ఈ మైగ్రెంట్స్‌గా వెళ్లిన కార్మికులను ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గానీ, అటు జాతీయ ప్రభుత్వం గానీ ఏ విధంగా కాపాడుతోందని పరిశీలిస్తే, ఏ విధంగానూ లేదు. ముఖ్యంగా చెప్పాలంటే, మిడిల్ ఈస్ట్‌కి చాలా మంది కార్మికులు ఏజెంట్స్ ద్వారా వలస వెళ్లడం, అక్కడ ఏజెంట్ల చేతుల్లో బలి కావడం జరుగుతోంది. ముఖ్యంగా రాయలసీమలోని కర్నూలు, కడప జిల్లాల నుండి ఎక్కువ మంది మహిళలు అక్కడికి వలస వెళుతుంటారు. వీరి తరువాత పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నుండి ఎక్కువ మంది వెళతారు. వాళ్ల కథలు చూస్తే, వారిలో పిచ్చి పట్టి జైళ్లలో ఉన్నటువంటి మహిళలున్నారు. అంతేకాకుండా అక్కడి షేకుల ఇళ్లలో పనిచేసి, వాళ్లు జీతాలివ్వకపోవడంతో వాళ్ల దౌర్జన్యాలు ఎదిరించి, తన్నులు తిన్న వాళ్లున్నారు. ఒళ్లంతా కాల్చుకుని జైళ్లలో ఉన్నటువంటి మహిళల సంఖ్య కూడా తక్కువేం కాదు. మన కార్మిక శక్తి అలాంటి పరిస్థితుల్లో అక్కడికి వలస వెళుతోంది.

ఇరాక్‌లో యుద్ధం జరుగుతోంది. గాజాలో దాడులు జరుగుతున్నాయి. అక్కడ కూడా మన వాళ్లున్నారు. మన నర్సులున్నారు. మన కన్‌స్ట్రక్షన్ వర్కర్లున్నారు. వాళ్లకి సంబంధించినటువంటి విషయాల మీద పరిశీలించేందుకు, వాళ్లకు రక్షణగా నిలిచేందుకు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా మా దేశపు కార్మికుడి మీద ఒక్క చిన్న మాట పడిందంటే, వాళ్ల సంగతి చూస్తామనేటటువంటి ఒక ఖచ్చితమైన స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేనటువంటి అత్యంత దయనీయమైన విదేశాంగ విధానం, విదేశాంగ కార్మిక విధానం, మైగ్రెంట్ లేబర్ పాలసీ మన భారతదేశంలోను, అందునా ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉండటమనేది మనమందరం సిగ్గుపడాల్సినటువంటి విషయం. అధ్యక్షా, ఇదే సందర్భంలో రెండు కోట్ల మంది మైగ్రెంట్ లేబర్ ప్రస్తుతం భారతదేశంలో పనిచేస్తున్నారు. I am not speaking about the internal migration. ఒక జిల్లా నుండి ఇంకో జిల్లాకో, లేకపోతే ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికో వెళ్లిన మైగ్రాంట్ లేబర్ గురించి నేను మాట్లాడటం లేదు. శ్రీలంక, బర్మా, నేపాల్, బంగ్లాదేశ్ మొదలైన అనేక ప్రాంతాల నుండి మన దేశానికి వలస వచ్చి, ఇక్కడ పొట్టగడుపుకుంటూ మైగ్రాంట్ లేబర్‌గా ఉన్నటువంటి రెండు కోట్ల మంది ప్రజల గురించి మాట్లాడుతున్నాను. When coming to Inter-District, Inter-State migrants, it has become a way of life. చదువు గురించి, ఉద్యోగం గురించి, ఉపాధి గురించి మైగ్రేషన్ జరుగుతోంది.

అధ్యక్షా, ఇదే అంశానికి సంబంధించిన మరో విషయం మీకు మనవి చేయాలి. శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి కంపెనీల్లో శ్రీకాకుళం వాళ్లని కార్మికులుగా చేర్చుకోరు. అక్కడి కంపెనీలు కృష్ణా జిల్లా యాజమాన్యాల చేతుల్లో ఉంటే, వాళ్లు శ్రీకాకుళం జిల్లాలోని స్థానికులని ఉద్యోగంలో పెట్టుకోరు. ఒరిస్సా నుండి వచ్చిన కార్మికులనో, లేకుంటే వేరే జిల్లాల నుండి వచ్చిన వాళ్లనో పెట్టుకుంటారు. ఎందుకంటే – మైగ్రెంట్ లేబర్ అయితే, వాడు అణిగిమణిగి ఉంటాడు. పెళ్లిళ్లని–పెటాకులని, అదనీ–ఇదనీ ఎక్కడికీ పోకుండా ఉంటాడు. బందీ అయిన వ్యక్తిలా ఉంటాడని భావిస్తారు. దీన్ని కూడా శ్రమ దోపిడీ విధానంలో భాగంగా ప్రభుత్వం గుర్తించాలి. Inter-District migrant labour అనార్గనైజ్డ్ సెక్టార్‌లో విపరీతంగా ఉన్నారు. మా ప్రకాశం జిల్లాని ఉదాహరణగా తీసుకుంటే, మన హైదరాబాదులో గానీ, భారతదేశంలో సూరత్‌కి గానీ, బొంబాయికి గానీ, మరెక్కడికైనా వెళ్లండి. భవన నిర్మాణ మేస్త్రీలెవరంటే – ఒకళ్లు ప్రకాశం జిల్లా వాళ్లు, రెండవ వాళ్లు శ్రీకాకుళం జిల్లా వాళ్లు. ఇది మొత్తం భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితి.

అధ్యక్షా, వాస్తవానికి ఈ మైగ్రెంట్ లేబర్‌కి సంబంధించి ఆయా కంపెనీలు వారికి గుర్తింపు కార్డులివ్వాలి. అలాగే, వీళ్లకి సంబంధించి మైగ్రాంట్ లేబర్ యాక్టు కూడా ఉంది. దీన్నెవరు పట్టించుకున్నారు? ఎంతమంది మన జిల్లా నుండి బయటకు వెళ్లారు? ఎంత మంది మన జిల్లాలో వచ్చి పనిచేస్తున్నారు? వాళ్లకు మనం ఐడెంటిటీ కార్డులిచ్చామా? అన్నది ఎవ్వరూ పట్టించుకోవడం లేదనేది నేను మనవి చేస్తున్నాను.

ఇటీవల సిక్కిం రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాళ్లు, అనార్గనైజ్డ్ సెక్టారలో పని చేయడానికి కాంట్రాక్టు లేబర్ క్రింద వెళితే, అక్కడ పని చేయించుకుని కూడా వాళ్లకి జీతాలివ్వకపోతే, వాళ్లు తన్ని తగలేస్తే, టిక్కెట్లు కూడా పెట్టుకోవడానికి వాళ్ల దగ్గర డబ్బుల్లేకపోతే, అక్కడున్నటువంటి మా కేంద్ర కార్మిక సంఘాలను కలిసి, మేం వెనక్కి రప్పించే ప్రయత్నం చేశాము. సిక్కింలో ట్రేడ్ యూనియన్లు లేవు. దానికున్న చరిత్ర వేరు. అక్కడున్నటువంటి మా పార్టీ వాళ్లు, బాధిత కార్మికులను కలిసి మాకు ఫోన్లు చేస్తే, మేం ఇక్కడ నుండి మనుషులని పంపించి వాళ్లను రాష్ట్రానికి తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చిందే గానీ, ప్రభుత్వమేమీ పట్టించుకోలేదు. ఇదే విషయంలో మేం లేబర్ డిపార్టుమెంటు వాళ్ల సహాయం కోరితే వాళ్లు మాకు సంబంధం లేదంటారు. నిజమే మరి, వాళ్లు ప్రభుత్వం చెప్పిన గీతల్లో పని చేసే అధికారులే గానీ, గీతలు దాటి పని చేసే వాళ్లు కాదు గదా? అధ్యక్షా, ఈ మైగ్రెంట్ లేబర్‌కు సంబంధించి ఒక ముఖ్యమైన విషయమేమంటే – అనేక రంగాల్లో మార్పులొచ్చాయి. ఉత్పత్తి రంగంలో, ఉత్పత్తి విధానంలో, జీవన విధానంలో, ఆహారపు అలవాట్లలో పలు మార్పులొచ్చాయి. అలాగే, లేబర్‌లో కూడా మార్పులొచ్చాయి. ఇది సామాజిక పరిణామ క్రమంలో ఒక భాగం. ఈ వచ్చిన మార్పులకు అనుగుణంగా, ప్రజాస్వామిక పద్ధతుల్లో శ్రమకు విలువనిచ్చి, శ్రమని కాపాడే తీరుగా ఉన్నటువంటి చట్టాలని మరింత మెరుగపరచి, రక్షణ కల్పించాల్సిన చోట్ల, ఇప్పటికే ఉన్నటువంటి చట్టాల్ని మరింత మొద్దుపరిచి, నిద్దురపుచ్చి, అటకెక్కించి, తమకు సంబంధం లేనటువంటి సమస్యగా ప్రభుత్వం వారు దీన్ని పరిగణిస్తున్నారు.

మ.12.40

దీనికి సంబంధించి ఒక్క ఉదాహరణ చెబుతాను. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేటు హాస్పిటల్స్, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. వీటిల్లో పని చేసే కార్మికులకు/ఉద్యోగులకు ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం అమలు చేయాలని భావించి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 సంవత్సరాల క్రితం ఒక జీఓని తీసుకొచ్చింది. ఈ రెండు రంగాలకు సంబంధించి ఆనాటి 23 జిల్లాల్లో గానీ, నేటి 13 జిల్లాల్లో గానీ దాదాపుగా రెండు లక్షల పైచిలుకు టీచింగ్, నాన్ టీచింగ్, ప్యారామెడికల్, స్వీపింగ్ డిపార్టుమెంట్లకు సంబంధించిన కాంట్రాక్టు కార్మికులున్నారు. ఈ రెండు లక్షల మందిలో ఎవ్వరికీ కూడా ఇఎస్ఐ సౌకర్యం గానీ, పిఎఫ్ సౌకర్యం గానీ కల్పించబడటం జరగలేదు. ఇది లేబర్ డిపార్టుమెంటు పరిధిలోకి రాదు. ఇఎస్ఐ చట్టం వేరు, పిఎఫ్ చట్టం వేరు. అధ్యక్షా, ఈ చట్టాలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి అయినంత మాత్రాన మనం చూస్తూ ఊరుకోవాలా? ఇవి కేంద్ర చట్టాలు కాబట్టి, మాకేం సంబంధం లేదు, అది కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి మోడీ గారు చూసుకోవాలని అంటామా? మరి ఇక్కడున్న ప్రజలు మన వాళ్లు, పని చేస్తున్న వాళ్లు మన వాళ్లు, శ్రమ శక్తి మనది. దీనికి సంబంధించి ఏ విధంగా జోక్యం చేసుకోవాలనే విషయంలో మాత్రం మన దగ్గర స్టాండింగ్ రూల్సేమీ లేకపోవడం చాలా దురదృష్టకరం.

అధ్యక్షా, నేను మరో మాట మనవి చేస్తున్నాను. బ్రిటీషు వారి హయాంలో మా తాతముత్తాతలు మద్రాసులో పని చేశారు. బిన్నీ కంపెనీలో, ప్యారిస్ కంపెనీలో, ఇలా రకరకాల కంపెనీల్లో పని చేశారు. ఇక్కడ తెలంగాణాలో కూడా విఎస్టి కంపెనీలో గానీ, గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో గానీ పర్మినెంట్ ఉద్యోగాలుండేవి. The nature of employment in these companies was regular employment. Sir, not only regular employment. It is purely permanent employment. It is like property. నేను నాకిష్టం లేనప్పుడు నా ఉద్యోగాన్ని నా పిల్లలకు గానీ, నా తరపు వాళ్లకు గానీ, లేదా నాకిష్టం వచ్చిన వాళ్లకు గానీ నేను అమ్మేసుకోవచ్చు, లేదా ఇచ్చుకోవచ్చు. కానీ, అదే వేతనంతో అది కొనసాగేది. అది పర్మినెంట్ ఎంప్లాయ్‌మెంట్. ఆ పద్ధతి ఇప్పుడు పూర్తిగా సమసిపోయింది. ఈ రాష్ట్రంలో గానీ, ఆ రాష్ట్రంలోగానీ ఇప్పుడెక్కడా ఆ విధానం లేదు. పోనీ, రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంట్ విషయంలో స్టాండింగ్ ఆర్డర్స్ చూసినట్లయితే, ఎన్ని పేర్లున్నాయి అధ్యక్షా! హిందూ మతంలో ఎన్ని కులాలలున్నాయో.. పనికిమాలిన కులాలు... అన్ని కులాల కంటే ఎక్కువగా డిజిగ్నేషన్స్ ఇచ్చారు. Regular worker, Trainee worker, Casual Worker, Contract Worker, Seasonal Worker, Part time worker, Scheme worker, Chip Worker, బదిలీ వర్కర్ అంటూ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. వీరెవ్వరికీ రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంట్ లేకుండా, కనీసం ఫలానా కంపెనీలో నేను ఒక కార్మికుడిని అని చెప్పుకునే అవకాశం కూడా లేకుండా, ఈ చట్టాలనేవి ఏవీ వాళ్లకు వర్తించకుండా, మెజారిటీ వర్కర్లని యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నారు. ఈ శ్రమదోపిడీ అనేది కూడా ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో జరుగుతున్న విషయం చెబుతున్నాను. I am not referring to the un-organized sector. తోపుడు బండ్ల వాళ్లు, నెత్తి మీద బుట్ట పెట్టుకుని అమ్ముకునే వాళ్లు, ఫుట్ పాత్ వ్యాపారులు, వెండర్లు, ఆటో డ్రైవర్లు, కన్‌స్ట్రక్షన్ వర్కర్ల గురించి నేను చెప్పడం లేదు. ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో పని చేస్తున్న ఎంప్లాయీస్ గురించి, స్టాండింగ్ ఆర్డర్స్ అమలయ్యేటటువంటి వాళ్ల గురించి ఇన్ని రకాల పేర్లు పెట్టి దోపిడీ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: అగ్రికల్చర్ లేబర్ దేని క్రిందకి వస్తారు?

SRI P.J.CHANDRASEKHARA RAO: Sir, agricultural labour is a different sector. With regard to rural and agricultural based workers, అనార్గనైజ్డ్ సెక్టార్ మీద ఒక కమీషన్‌ని వేయడం జరిగింది. ఆ కమీషన్ అన్ని రాష్ట్రాల్లో పర్యటించింది. ఆ రోజుల్లోనే అర్జున్ సేన్ గుప్తా గారు దాని మీద ఇంత పెద్ద పుస్తకం రాసిచ్చారు. అనార్గనైజ్డ్ సెక్టార్‌లో ఈ అగ్రికల్చరల్ లేబర్‌కి

సంబంధించి సెపరేట్ రూల్స్, సెపరేట్ పద్ధతుల్లో చేయాలని చెప్పారు. ఈ అనార్గనైజ్డ్ సెక్టార్‌లో ఉన్నటువంటి మిగిలిన వర్కర్లు అంటే అగ్రికల్చరల్ అండ్ నాన్ అగ్రికల్చరల్ విభాగంలోని వాళ్లు మొత్తం వర్కింగ్ క్లాస్‌లో 92 శాతమని ఆయన నిగ్గుతేల్చారు. ఆయనేదో మా కమ్యూనిస్టు పార్టీ వాడో, లేక మా ఏఐటియూసీ వాడో, లేదా నాలా ఎర్ర చొక్కా తొడుకున్న వాడో కాదు. ఆయనొక మేధావి, ఒక శాస్త్రవేత్త, పెద్ద ఎకనామిస్ట్, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజ్యసభ సభ్యుడు. ఆయన రాష్ట్రవ్యాప్తంగా తిరిగారు.

మిస్టర్ ఛైర్మన్ః వీళ్లకి బోనస్ యాక్టు అప్లై అవుతుందా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అప్లై కాదు సార్. ఆ యాక్టు చాలా మందికి అప్లై కాదు. రైల్వేలకు, ఆర్టీసీకి, కోపరేటివ్ సెక్టార్‌కు, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లకి అప్లికబుల్ కాదు. కానీ, ఎవరి దగ్గర శక్తి ఉన్నదో, ఎవరి దగ్గర బార్‌గెయినింగ్ కెపాసిటీ ఉన్నదో వాళ్లు తీసుకుంటున్నారు. రైల్వే వాళ్లు మాత్రం ఎఫిషియెన్సీ లింక్డ్ బోనస్ తీసుకుంటున్నారు. అదే ఎలక్ట్రిసిటీ వాళ్లు కూడా తీసుకుంటున్నారు. కానీ, అనార్గనైజ్డ్ సెక్టార్ వాళ్లకి అసలు బోనస్ అంటే ఏమిటో కూడా తెలియదు. అసలు ఆ శబ్దమే విననటువంటి వ్యవహారం అక్కడ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ అప్రెంటీసులు, ట్రైనీలని చెప్పి రకరకాల పేర్లు పెట్టి ఈ రకమైన మార్పులు, చేర్పులు జరుగుతున్నటువంటి క్రమంలో లేబర్ పాలసీ అనే దాన్ని ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆలోచించి, అందర్నీ ఇన్‌వాల్వ్ చేసుకునే పద్ధతుల్లో ఆలోచన చేసి, తగినటువంటి ఏర్పాట్లు గనుక మీరు చేయకపోయినట్లయితే తీవ్రంగా వారు నష్టపోతారు.

ఇకపోతే కనీస వేతనాలు అధ్యక్షా. ఈ కనీస వేతనాల చట్టానికి అడ్వైజరీ బోర్డు లేదు. 2000 నుండి 3000 మంది పని చేసేటటువంటి ఏ రంగంలోనైనా సరే, ఆ ప్రభుత్వం దాన్ని గుర్తించి, దానికి కనీస వేతనాలను నిర్ణయించి, దానికొక అడ్వయిజరీ బోర్డు పెట్టి, ఆ బోర్డులో ఇంత వేతనాలుండాలని చెప్పి మినిమం వేజెస్ యాక్ట్‌లోఉంది. ఈ మినిమం వేజెస్ యాక్టు పరిధిలో దాదాపు 62 సెక్టార్లని గుర్తించారు. ఉన్నవాళ్లకే దిక్కులేదు. ఇంకా కొన్ని వందల సెక్టార్లను మారినటువంటి ఉత్పత్తి క్రమంలో, రంగాల క్రమంలో ఇంకా దీంట్లో కలపాల్సిన పరిస్థితి ఉంది. అసలు మినిమం వేజెస్ యాక్టులోకి రావాలని వాళ్లు అడగడం లేదు. అలాగే చట్టంలో కవర్ చేయాలని ప్రభుత్వం కూడా ఆలోచించడం లేదు. ఇంత అసమంజసంగా, ఇర్రెగ్యులర్‌గా, అక్రమంగా అన్నీ ఉన్నా కూడా వాళ్లకేదీ అమలుచేయనటువంటి పరిస్థితుల్లో మనల్ని మనం ప్రజాస్వామిక ప్రభుత్వాలని చెప్పుకోవడం గానీ, స్వర్ణాంధ్రప్రదేశ్ అని గానీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ అని గానీ మనం చంకలు గుద్దుకుంటే, అవి నొప్పులు పుట్టడం తప్పితే, ప్రజలకి ఏమాత్రం ప్రయోజనం ఉండదు.

మన చంద్రబాబు నాయుడు గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసంఘటిత కార్మికులెవరు, ఏ రంగంలో ఎంతమంది ఉన్నారనేది లెక్కలు తీయమని చెప్పి, వాళ్లకేం చేయాలనేది ఒక నిర్ణయం చేశారు. ఆ నిర్ణయంలో భాగంగా 2001 జనాభా లెక్కల ప్రకారం చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి మొత్తం 23 జిల్లాలు కలిపి 2 కోట్ల 80 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులున్నారని చెప్పి, 186 రంగాల్లో వాళ్లు పనిచేస్తున్నారని చెప్పి దాని మీద లెక్కలు తేల్చారు. దీని మీద కేరళలో ఏం జరుగుతున్నది, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో ఏం

జరుగుతున్నది, మన రాష్ట్రంలో ఏం చేయడానికి వీలున్నదని చెప్పి, ఆ తరువాత ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రెండ్రోజుల పాటు ఒక వర్క్‌షాపు కూడా జరిపింది. అది వర్క్‌షాపులకే పరిమితమైపోయిందే తప్ప, ఫలితం మాత్రం శూన్యం. మళ్లీ అవి ఎక్కడికి పోయాయో తెలియదు.

కాబట్టి, నేను మనవి చేసేదేమంటే – అసంఘటిత రంగ కార్మికులతోబాటు, ఒక కొత్త ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. నేను పెట్టుబడిదారుల గురించి మాట్లాడటం లేదు. ప్రభుత్వమే స్కీం వర్కర్స్ అని కొత్తగా డిసిగ్నేషన్ పెట్టింది. ఇందిరా కాంతి పథం (ఐకెపి) వాళ్లు ఎవరైనా గర్భిణీ స్త్రీ ఉంటే, వాళ్లని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. వాళ్లకు సమయానికి మందులివ్వాలి, ఆరోగ్య సహాయం చెయ్యాలి. ప్రతి వెయ్యి మందికి ఒక ఆశా కార్యకర్త ఉంటుంది. అలాంటి వాళ్లు కొన్ని లక్షల మంది ఈ రాష్ట్రంలో ఉన్నారు.

ఇవి గాక, మనం అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్నటువంటి టీచర్ల విషయంలో చాలాసార్లు నెత్తీ నోరూ కొట్టుకున్నాము. అంత గురుతరమైన, ప్రాథమికమైన, మౌలికమైన బాధ్యతలు వాళ్లు నిర్వహిస్తుంటే, వాళ్లకిచ్చేది మాత్రం గౌరవ వేతనం అని అంటున్నాము. కానీ, వాళ్లని పొద్దున్నే ఈ టైంకు పోవాలి, ఈ టైంకు ఈ పని చేయాలి, ఈ పని చేయకపోతే మీకు ఉద్యోగం పోతుంది అని చెప్పి, రకరకాల సర్వీస్ కండీషన్లు పెట్టి, వాళ్లకు విధివిధానాలు నిర్ణయించి, బాధ్యతలు నిర్ణయించి, వాళ్ల మీద డిసిప్లీనరీ యాక్షన్స్ పెట్టి ఇదంతా చేసినా కూడా, చివరికి వాడు కార్మికుడు కూడా కాదు. కార్మికుడు కాదనంటే అర్థమేమిటంటే – నీకు ఏ కార్మిక చట్టం వర్తించదు. ఈ ఆకాశం క్రిందున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టాలు ఏవైతే లిస్టవుట్ చేశారో, అవేవీ నీకు వర్తించవు. ఎందుకంటే, నీవు గౌరవమైన కార్యకర్తవు కాబట్టి! నీ అంతట నీవే ఏ పనీ–పాటా లేకుండా వచ్చి, ఈ పని చేసుకుంటున్నావు కాబట్టి! నీ అంతట నువ్వే స్వచ్ఛంద కార్యకర్తగా వచ్చి ఇక్కడ పని చేస్తున్నావు కాబట్టి! ఇంకా నీ ఇంట్లో ఏమన్నా కందులూ, పెసలు వుంటే తీసుకొచ్చి దీంట్లో కలుపు గానీ, మమ్మల్నేమీ అడగొద్దనే దుర్భరమైన, అనిర్వచనీయమైన కష్టానికి వారిని గురిచేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో శ్రమశక్తికి చెప్పలేనంత అవమానం చేసేటటువంటి పద్ధతుల్లో ఈ వ్యవహారం నడుస్తోంది.

అధ్యక్షా, మొన్ననే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ని ప్రవేశపెట్టే సందర్భంగా జాతీయ స్థాయిలో మొన్ననే సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టిఎన్‌టియుసి సంఘాల వారందరం కలిసి లక్షలాది మందిమి ఢిల్లీ వెళ్లాము. జాతీయస్థాయిలో 12 లక్షల మంది అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు. మేం వెళ్లి మంత్రిగారిని కలిసి, ఈ పరిస్థితేంటని అడిగాము.

మ.12.50

50వ లేబర్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో రూ.15,000 కనీస వేతనం అమలు చేయాలని కోరారు. పెద్దమనుషులు అందరూ కూర్చున్నప్పుడు మాత్రం మంచి మంచి సూత్రాలు పెడతారు. అమలు చేయమంటే మాత్రం ఎవరికి వారు మాకు తెలియదంటే మాకు తెలియదంటారు. ఇదే లేబరు మంత్రిగారు, ఇవే కార్మిక సంఘాలు అందరూ అప్పుడు సమావేశమయ్యారు. కనీసం నెలకు రూ.15,000లు లేకపోతే మనుషులు ఎలా బ్రతుకుతారు అని అన్నారు. రూ.15,000లు చెయ్యాల్సిందే అని అన్నారు. ఆ మొత్తాన్ని మేము పరిశీలిస్తామని ప్రధానమంత్రిగారు కూడా

అన్నారు. ఈ విషయమై బడ్జెట్‌లో కేటాయింపులు, వేతనాలు వంటివన్నీ పరిశీలించాలి. మధ్యాహ్నభోజన పథకానికి మేము మొత్తుకోగా రూ.1000లు ఇచ్చారు. గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు ఇవ్వమంటే అదీ ఇవ్వడం లేదు. ఏదైనా కావాలంటే ఎమ్ఆర్వో కార్యాలయం చుట్టూ తిరగాలి, ప్రతిదానికి పర్సంటేజీలు ఇవ్వాలి. అందరికీ పర్సంటేజీలు తీసుకునేవాడు తనకు పర్సంటేజీ కొంత కేటాయించుకుంటారు కదా! కాబట్టి, ఉన్నదంతా ఈ పైపై పర్సంటేజీలకు పోతే అసలైన లబ్ధిదారులకు మనం ఏం అందిస్తున్నాము? 15పైసలు అసలు వాళ్లకు చేరుతున్నాయి, 85పైసలు మధ్యలోవాళ్లు తినేస్తున్నారని స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు అన్నట్లుగానే ఉన్నది ఈ వ్యవహారం. ఇది కూడా అదే పద్ధతిలో జరుగుతున్నది. అత్యంత పవిత్రమైన భావంతో, నిజాయితీతో పనిచేస్తున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఐకెపి, మధ్యాహ్న భోజన పథకం వారు గానీ, ఇంకా వివిధ స్కీములక్రింద పనిచేస్తున్న వారికి కార్మిక చట్టాలు అమలు చేసే క్రమంలో కనీసం కార్మికులుగానైనా వారిని గుర్తించవలసిందిగా కోరుతున్నాను. కార్మికులకుండే మిగిలిన హక్కులు వీరికి కూడా వర్తించేలా చేయాలి. కనీస వేతనాల చట్టపరిధిలోకి వాళ్లు వస్తే, ప్రభుత్వానికి గల paying capacity ప్రకారం వారికి న్యాయమైన వేతనాన్ని నిర్ధారించే ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించవలసిందిగా కోరుతున్నాను. పక్కనున్న గోవా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలోని ప్రభుత్వాలు మానవత్వంతో ఆలోచిస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో మన రాష్ట్రంకంటే MMR, IMR తక్కువగా ఉన్నాయంటే అందుకు కారణం ఆయా రాష్ట్రాలలో అంగన్‌వాడీవర్కర్లు చేసిన కృషి కారణమనే విషయాన్ని గుర్తించాలి. కార్మిక వర్గాల హక్కులకు తగిన ప్రాధాన్యతనిచ్చే క్రమంలో, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సంక్షేమ రాష్ట్రాలుగా పనిచేస్తున్న ప్రస్తుత క్రమంలో వివిధ చట్టాలను రూపొందించుకోవాలి. ఆ చట్టాలను ఇంకా ఇంకా అభివృద్ధి చేయవలసిన తరుణంలో వాటిని నిర్లక్ష్యం చేస్తూ, క్షీణింపచేస్తుంటే ఈ దేశంలో ఉన్న కార్మికవర్గాలకు ప్రభుత్వాల మీద విశ్వాసం కోల్పోయి, తిరుగుబాటే మాకు ప్రత్యామ్నాయం అనే దిశగా ఈ పరిణామాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలయొక్క ఆలోచనలు ఇదే తీరుగా కొనసాగితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితులు ఉంటాయి. కనీస మానవహక్కులు, ప్రజాస్వామిక హక్కులు, కనీసంగా ఉన్నటువంటి చట్టాలను మరింతగా అమలు చేసేదానికి ప్రభుత్వం తక్షణమే లేబర్ పాలసీని నిర్ధారణ చేయాలి. కార్మిక సంఘాలను ఇన్‌వాల్వ్ చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : వర్కింగ్ జర్నలిస్టులు, న్యూస్‌పేపర్ ఎంప్లాయిస్ గురించి చెప్పలేదు. 1955 చట్టం ఒకటి ఉన్నది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : వాటన్నింటిగురించి నేను ప్రస్తావిస్తూ పోతే, సమయం అయిపోయిందని తమరు అంటారని నేను మాట్లాడలేదు సార్. అగ్రికల్చరల్ వర్కర్స్‌కు సంబంధించి కూడా చట్టాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం దయచేసి ఇదేదో రాజకీయపరమైన అంశం కాకుండా వర్కర్స్‌ని, కార్మిక వర్గాన్ని, అసంఘటిత రంగాన్ని ఏ మేరకు మనం own చేసుకోగలుగుతామో, ఏ మేరకు ప్రభుత్వ విధానాలలో మనం భాగస్వాములను చేయగలుగుతామనే దిశగా, లేబర్ పాలసీని కాంప్రహెన్సివ్‌గా వర్కవుట్ చేయాలని రాష్ట్రంలో ఉన్న కార్మికవర్గం తరఫున మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీనిని ప్రజాస్వామ్య క్షేమం కోసం, మనందరి క్షేమం కోసం చేస్తున్న విజ్ఞప్తిగా పరిగణించాలని, లేకపోతే మనం ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. కార్మిక శాఖామంత్రిగారిని నేను మొదటిసారి 2007వ సంవత్సరంలో శ్రీకాకుళంలో డిఆర్‌సి సమావేశంలో చూశాను. అప్పుడు వారు ఎమ్ఎల్ఏగా ఉన్నారు. ఆ సమావేశంలో వారు సమస్యల మీద అనేక ప్రశ్నలు వేసి అధికారులనుండి సమాధానాలు ఎక్స్‌ట్రాక్ట్ చేయడం మొదటిసారిగా నేను చూసి చాలా ప్రభావితమయ్యాను. అప్పటికి నాకు లెజిస్లేటివ్ యాక్టివిటీ కొత్తగా ఉండేది. అటువంటి ఎఫిషియంట్ వ్యక్తికి కార్మికశాఖ అప్పజెపితే ఖచ్చితంగా మేలు జరుగుతుందనే ఆశాభావం నాకుంది. I am approaching the issue with a positive frame of mind. ఇక్కడ నోట్ మాత్రం నిరాశాజనకంగా ఉంది. పారిశ్రామిక శాంతి ఉంది, ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నట్లుగా నోట్‌లో ఉన్నది. లేబర్ డిపార్ట్‌మెంట్ పాత్ర కూడా చాలా పరిమితంగా ఉన్నట్లు చెప్పారు. It is mentioned in the Note that "The Labour Department performs the twin role of enforcement of Labour Laws and implementation of Welfare Schemes." అని ఒక పరిమితమైన భాగంగా చెప్పారు. కానీ, నా అభిప్రాయం లేబర్ డిపార్ట్‌మెంట్ అనేది ప్రభుత్వంలో ఒక భాగం. దానికి అతీతమైనది కాదు. ప్రభుత్వానికి రెండు బాధ్యతలు ఉన్నాయి. ఒకటి – రాష్ట్రంలో ఉన్న ఇతర యజమానులందరూ కార్మికచట్టాలను అమలు జరిపేట్లు చూడడం, దానికన్నా ముందు ఒక మోడల్ ఎంప్లాయర్‌గా ఉండడం అనేది ప్రధానమైనది. పెద్దలు చంద్రశేఖర రావు గారు మాట్లాడిన అన్ని అంశాలతో నేను ఏకీభవిస్తున్నాను. వాటిని నేను మళ్లీ చెప్పడమంటే సమయం వృథా అవుతుంది. ఈ రెండు పాత్రలు వచ్చేసరికి ఒక ఆదర్శమైన యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వం ఆ పద్ధతిలో లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలైంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కూడా చాలా చెప్పాము. పెద్దలు శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు గారికి తెలుసు. విశాఖపట్టణం ఎస్ఈజడ్‌లో యూనియన్ పెట్టడానికి లేదని అన్నారు. మీకేమైనా గ్రీవెన్సెస్ ఉంటే గ్రీవెన్సెస్ బాక్స్‌లో వేసుకోండి, మేము పరిశీలిస్తాము. అంతే గానీ, ఎస్ఈజడ్‌లో యూనియన్ అడుగు పెట్టడానికి వీలు లేదని ఒక నిబంధన చేశారు. దానికి ఒక రూల్‌లాగా పాస్ చేశారు, లేబర్ డిపార్ట్‌మెంట్ వారిని మేము అప్రోచ్ అయితే, వాళ్లు – ప్రభుత్వం మమ్మల్ని ఆ వైపుకి వెళ్లవద్దని ఆదేశించింది, మేము వెళ్లడం లేదని చెప్పారు. ఇప్పటికీ అదే స్టేటస్ కొనసాగుతున్నది. అప్పటికీ, శ్రీ అయ్యన్నపాత్రుడు గారు సహకరించి అక్కడున్న డిస్ప్యూట్‌ని రిజాల్వ్ చేయడానికి ప్రయత్నం చేశారు, అందువల్ల కొంత పరిష్కారమైంది. అయితే, as a model employer గా వచ్చినప్పుడు నేను కొన్ని అంశాలను ప్రత్యేకంగా చెబుతాను. Act 2/94, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి, శాశ్వత స్వభావంగల పనులలో టెంపరరీగా గానీ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌గా గాని మరే పేరుతో నియమించడానికి వీలు లేదు. శాశ్వత ప్రాతిపదికన ఉన్న ఖాళీలలో పర్మినెంట్ ఉద్యోగులనే నియమించాలి. అలా కాకుండా మీరు చేసిన నియామకాలు ఆపివేయాలి. డిసెంబరు 1993నాటికి 5 సంవత్సరాలు పూర్తయినవారందరినీ పర్మినెంట్ చేయమన్నారు, అప్పటికి 5 సంవత్సరాలు పూర్తి కానివారిని టైం స్కేల్‌లో ఉంచమన్నారు. భవిష్యత్తులో అటువంటి రిక్రూట్‌మెంట్ చేయవద్దని అన్నారు. చట్టం రాష్ట్రప్రభుత్వమే చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చేశారు. కానీ, ఆ చట్టాన్ని చాలా ప్రమాదకరంగా ఉల్లంఘించారు. ఈ రోజు రాష్ట్రప్రభుత్వ సర్వీసులలో పర్మినెంట్ ఉద్యోగులు ఎంతమంది ఉన్నారో, అంతమంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కంటిన్‌జెన్సీ, డైలీవేజ్ ఇంకా శ్రీ చంద్రశేఖర్‌గారు చదివిన లిస్ట్‌లో ఉన్నంతమంది ఉన్నారు. అన్ని రకాల ఉద్యోగులను కలిపితే ఎంతమంది ఉన్నారో వీరంతా పర్మినెంట్ ఉద్యోగులకంటే ఎక్కువమంది ఉన్నారు.

మ. 1.00

అధ్యక్షా, ఒక మోడల్ ఎంప్లాయర్‌గా లిస్ట్‌లో ఇచ్చిన అన్ని చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుంది. నేను మిగతా యజమానుల గురించి మాట్లాడటం లేదు. ఎందుకంటే తన లాభం గురించి ఆలోచించుకునే యజమానితో మాట్లాడే భాష వేరుగా వుంటుంది. అది చట్ట సభలలో తెలీదుగాని, పరిశ్రమలలో బాగా తెలుస్తుంది. గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు గారు చెప్పినట్టు ఇక్కడ మనం ఎన్ని మాట్లాడుకున్నా, ఫ్యాక్టరీ వర్కర్లు యజమాని పోట్లాడితే వారి బలం బట్టి బోనస్, జీతాలు తెచ్చుకోవడం జరుగుతుంది. కాబట్టి వాళ్ల గురించి నేను మాట్లాడను, ఎందుకంటే ఇక్కడ ఎంత మాట్లాడినా వారికి ఏమి ప్రయోజనం జరుగదు. కాని ఒక మోడల్ ఎంప్లాయర్‌గా నేను కార్మిక చట్టాలను అమలు జరుపుతానా ? లేదా? అని ప్రభుత్వం జవాబు చెప్పాలి. ప్రభుత్వం అమలు జరుపడం లేదని పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ గురించి మనం రోజు చర్చిస్తున్నాం . ఒక ప్రిన్సిపాల్ ఎంప్లాయర్‌గా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టులలో పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్‌ను మొదటగా ఉల్లంఘిస్తుంది రాష్ట్ర ప్రభుత్వమే. నెలలో ఒక నిర్దేశిత తేదీన జీతం ఇవ్వాలి. కానీ, అలా ఎక్కువ మందికి జీతం నిరాకరిస్తున్న వాళ్లలో మొదటిది రాష్ట్ర ప్రభుత్వం.

మిస్టర్ ఛైర్మన్ః పాలసీ నోట్‌లోనే ఇవ్వడం జరిగింది. కార్మి క చట్లాలను, సంక్షేమాన్ని అమలు చేయడం మా బాధ్యత అని ప్రభుత్వం చెప్పింది.

శ్రీ ఎం.వి.యస్. శర్మః కానీ, ఆ బాధ్యతని ప్రభుత్వం చేయడం లేదు. అదే మేము చెప్పదలచుకున్నది. మేము ఇన్ని చోట్ల చేయలేకపోతున్నాము, ఇన్ని చోట్ల చేయడానికి ప్రయత్నిస్తున్నాం అనే వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించాలి. పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్‌ను అమలు పరచాలని ఉదయాన్నే చర్చించాం. 9 నెలలు, 11 నెలలు అని కంప్యూటర్ టీచర్లు రెండేళ్ల జీతాలు లేకుండా పనిచేశారు. ఆనాడు ఇదే సభలో ఈ ప్రశ్నను అడిగితే ఆనాటి ముఖ్యమంత్రి కె.రోశయ్య గారు "ఇన్నాళ్ల జీతాలు లేకుండా ఎలా పనిచేస్తున్నారంటూనే, ఇన్నాళ్ల జీతాలు లేకుండానే వాళ్లు బతక గలుగుతున్నారన్నమాట " అని ఒక సిద్దాంతం పలికారు. అంటే ఎంత అమానవీయమైన మైండ్ వర్క్. ప్రభుత్వం మారినా అధికారులు వాళ్లే వున్నారు కాబట్టి, వారిమైండ్ సెట్ మారిందని నేనను కోను. మరి శ్రీ అచ్చెన్నాయుడు గారు ఏ కొరడా ఝుళిపించి కొంత మానవత్వాన్ని ప్రవేశపెడతారో, అది వారి చేతిలోనే వుంది. అందుకని, ప్రభుత్వం పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్‌కు సంబంధించి, నిర్దేశిత తేదీకే జీతాలు చెల్లించటానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలి. ఇలా జీతాలు రానటువంటి వారు మన రాష్ట్రంలో చాలామంది వున్నారు. పర్మనెంటు ఉద్యోగాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగలను నిలిపివేస్తారా? లేదా? అనే అంశాన్ని గత ప్రభుత్వాన్ని అడిగాము. కానీ, ఇది మా పాలసీ, దీనిని ఇలాగే కొనసాగిస్తాం అని ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి గారు అన్నారు. ఆయన చట్టాలను మేము ఉల్లంఘిస్తామని, చట్టసభలలోనే తెలిపారు. మెజారిటి వుంది కాబట్టి, వాళ్లను ఏమి చేయలేకపోయాము. ఈ ప్రభుత్వానికి మెజారిటీ వుంది కాబట్టి, ఇప్పుడు ఇక్కడ ఏమి చేయలేకపోవచ్చు. కానీ, ప్రభుత్వం కూడా ఇదే తమ విధానం అని ప్రకటిస్తే, మేము కూడా దానికి బయటనే ప్రిపేర్ అవుతాం. లేదా చట్టాలను అమలు పరచమనండి, మేము కూడా దానికి సంతోషిసాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం యాక్ట్ 2/94 చేసింది. దానిని ఉల్లంఘించి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టెంపరరీ పద్ధతులలో ఈ రాష్ట్ర ప్రభుత్వమే నియామకం చేస్తుంది. ఇది ఏ విధంగా లా అబైడింగ్ ప్రభుత్వానికి చెల్లుతుంది. దానికి వారు సమధానం చెప్పాలి. ఇకముందు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌లకు స్వస్తి చెప్పి, ఇప్పుడు వున్న వాళ్ల

జీవితానికి భద్రత కల్పించడానికి ఏం చేస్తారు ? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్థిక మంత్రిగారు ఈ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి ఒక మంత్రివర్గ ఉపసంఘం వేసి, పరిశీలిస్తున్నామని మంచి మాట అన్నారు. అది ఒక కాంప్రహెన్సీవ్ సమాధానంగా నేను అనుకోవడం లేదు. ఒక ఎకనామిక్ యాంగిల్ నుంచి బడ్జెట్ వరకు ఆయన చెప్పాలనుకున్నది చెప్పారు, కాని మొత్తం సిస్టమ్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్‌ను మోడల్ ఎంప్లాయర్‌గా రాష్ట్రప్రభుత్వం ఏం చేయనుంది, దీనికి ఒక ఫులిస్టాప్ పెట్టనుందా ? లేదా?తెలియజేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగా చేయకపోతే సమాజంలో చాలా వైవిధ్యాలు వస్తాయి. రెగ్యులర్ వేకెన్సీలు నింపడంలేదని నిరుద్యోగులు గోలపెడుతున్నారు, మా ఉద్యోగాలకు భద్రత లేదని వీళ్లు ఆందోళన పడుతున్నారు. ఇది చాలా ప్రమాదకరమైనటువంటి పరిస్థితికి దారితీస్తుంది. లెజిస్లేచర్‌లోను, ఛైర్మన్ గారి దగ్గర, సి.యమ్ గారి పేషీలో కూడా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లలో చేసే వాళ్లు వున్నారు. ఒకసారి కిరణ్‌కుమార్ రెడ్డిగారి దగ్గరకు వెళితే, ఆయనకు టీలు ఇస్తున్నాయన బయటికి వస్తూ, సార్ మా విషయం కూడా అడగండి అన్నారు. ఆయన దగ్గర రోజూ నువ్వే వుంటావు, నువ్వే అడగవచ్చుగా అంటే, ఆయనకు టీలు ఇవ్వడం తప్ప, ఇలాంటివి అడగడం కుదరదని అంటూ, మా తరుపున కూడా మీరే అడగమని చెప్పాడు. అంటే సి.యమ్ దగ్గర కూడా సంఘం మేమే నడపవలసి వస్తే, అది వారికి గౌరవం కాదని నేననుకుంటున్నాను. ఆయన నడపమంటే మేమే నడుపుతాం, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఆయనకు అది గౌరవం కాదు, అటువంటి వారికి పర్మనెంటు ఉద్యోగం వుండాలని నాఅభిప్రాయం . కాబట్టి కార్మిక చట్టాల అమలులో రాష్ట్రప్రభుత్వం ఏవిధంగా భరోసా కల్పిస్తుంది. ఎటువంటి ఇన్ హ్యూమన్ కండీషన్స్ వున్నాయంటే, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సెలవులు లేవు, వారిని సెకండ్ రైట్ సిటిజన్స్‌గా చూస్తున్నారు. ఈ ఉద్యోగులకు మెటర్నిటీ లీవ్ లేనందువల్ల, వాళ్లు కనుక గర్భవతులైతే ఉద్యోగం పోతుందని భయపడుతున్నారు. ఇది మానవహక్కులకు ఉల్లంఘన. దానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. కాంట్రాక్టు లెక్చరర్స్ విషయంలో గట్టిగా పోరాడితే, 45 రోజులు without pay ఇచ్చారు. వాస్తవంగా 180 రోజులు మెటర్నిటీ లీవ్ విత్ పే వుంది. కానీ, మేము 180 రోజులు ఇవ్వలేము, 90 రోజులు,100 రోజులు యిస్తామని, 45 రోజులు without pay ఇచ్చామని ప్రభుత్వం అంటుంది. ఒక ప్రభుత్వం అంత కరుడుగట్టినట్టు వుండవలసిన అవసరం ఏమి వుంది ? వాళ్లు కూడా సామాన్య మానవులని ప్రభుత్వం గుర్తించాలి. 45 సంవత్సరాలు వచ్చిన తరువాత కూడా ఈ కాంట్రాక్టు ఉద్యోగులు పిల్లల్ని కనాలంటే భయపడుతున్నారు. ఆ తరువాత వాళ్ల జీవితానికి ఎవరు బాధ్యత వహిస్తారు. వాళ్లకు సెలవులు లేవు, జీతాలు సమయానికి అందవు, ఉద్యోగం పర్మనెంటు చేయక వాళ్ల జీవితాలు దినదినగండంగా గడుపుతున్నారు. వాళ్ల నుంచి ఎటువంటి పెర్ఫార్‌మెన్స్ మనం ఆశించలేము. ఉదాహరణకు – ఒక గొర్రెను బాగా మేపి దానికి కండ పట్టాక కోస్తారు. కాని మీరు మేపడంలేదు. ఈ ప్రభుత్వం వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుంది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విషయంలో జీతాలు ఇవ్వడం, సెలవులు ఇవ్వడం, ప్రావిడెంట్‌ఫండ్‌లు, మెటర్నిటీ లీవ్ విత్ పే, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా హెల్త్‌కార్డ్ ఇవ్వడం వంటి కనీస చట్టాలను అమలుచేయాల్సి వుంటుంది. తెల్లకార్డు ద్వారా ఆరోగ్య శ్రీ ఇస్తారా అంటే, ఉద్యోగం చేస్తున్నారు కాబట్టి, తెల్లకార్డులు ఇవ్వమంటారు. చాలా విచిత్ర మైన పరిస్థితులలో ఈ ఉద్యోగులు ఉన్నారు. షిప్‌యార్డు, బి.హెచ్.పి పబ్లిక్‌సెక్టారులలో రిటైర్ అయిన వారికి పెన్షన్ గాని, తెల్లకార్డుగాని లేదు. అటువంటి వారికి ఆదాయం రూ. 200,రూ.300 లే వుంది, కనుక వారికి తెల్లకార్డు ఇవ్వాలని మేము కలెక్టరు గారిని అడిగితే, ఇది చాలా కాంప్లికేటెడ్ క్వశ్చన్ , నేను రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తానని అన్నారు. అంటే వారికి ఏవిధమైన సదుపాయాలు ప్రభుత్వం

తరుపున అందడం లేదు. వర్కింగ్ అవర్స్, మినిమమ్ వేజెస్ వంటి సదుపాయాలు కూడా వారికి అందడంలేదు. ఒక మోడల్ ఎంప్లాయర్‌గా, నేను లేబర్ మంత్రి గారిని కోరేదేంటంటే you please revisit Act No.2/1994 and make upto date Sir. ఇప్పుడు ఏమైందంటే ఆరోజుకు 5 ఏళ్లు పూర్తిగాని కొంత మందిని టైమ్‌స్కేల్‌లో పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వాళ్లు అదే జీతం మీద పనిచేస్తున్నారు. ఇప్పుడు వాళ్లు రిటైరై ఇంటికి వెళ్లిపోయిన రోజున, 30-35 ఏళ్లు ప్రభుత్వ రంగంలో వెచ్చించిన రోజున ఒక్క రూపాయి పెన్షన్‌గాని, గ్రాట్యుటీ గానీ లేదు, అకస్మాత్తుగా రోడ్డు మీద నిలబడిన వారందయా ఎలా బ్రతుకుతారు. పోనీ వీళ్లు ఎంతమంది వున్నారంటే ఈ టైమ్‌స్కేల్‌లో వున్నవారంతా కలిపి దాదాపు 5,6 వందల మంది కూడా లేరు. వారందరికీ పెన్షన్, గ్రాట్యుటీ ఫిక్స్‌డ్ అమోంట్ అంతా కలిపితే సుమారు రూ.10 కోట్లు కూడా కాదు. వాళ్ల విషయంలో ఎందుకలా వ్యత్యాసం చూపిస్తున్నారు. వాళ్లందరి సర్వీసెస్‌ను ఇన్నాళ్లు ఎందుకు వాడుకున్నారు. 2, 3 నెలలు తాత్కాలికంగా చేస్తే వారి గురించి మనం అడగము. కానీ, ఈ కాంట్రాక్టు, టెంపరరి, ఔట్‌సోర్సింగ్ అనేవి ఏళ్లకొద్ది గడిచిపోతున్నాయి. ఇప్పుడు 40 ఏళ్ల తరువాత వారిని బయటకు పొమ్మంటే వారికి వేరే ఉద్యోగం ఎలా వస్తుంది. బతుకలేరు, ఈ ఉద్యోగం వదిలి పెట్టలేరు. అందుకని ఒక మోడల్ అంప్లాయర్‌గా వివిధ రకాలుగా జరుపుతున్న ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకోవాలి. ఒక ఎఫిషియంట్ గవర్నమెంటుకి ఒక ఎఫిషియంట్ లేబర్ పాలసి వుండాలని నా అభిప్రాయం. ఇది ప్రభుత్వానికి ఒక అదనపు ఖర్చు కాదు. We are for efficientycy. We are for discipline. We are here for very good turnover. But, for that we need efficient Labour Policy also Sir. అది మొదట నేను చెప్పదలచుకున్నది.

రెండోది మిగతా యజమానుల విషయంలో చాలా సందర్భాల్లో లేబరు డిపార్టుమెంటు ప్రేక్షక పాత్ర వహిస్తుంది. రెండు ఉదాహరణలు చెబుతాను. ఒకటి గంగవరం పోర్టు విషయంలో ప్రభుత్వం కూడా యజమాని, అందులో ఒక యూనియన్ పెట్టుకున్నారు. ఆ యూనియన్ ప్రెసిడెంట్‌ని, జనరల్ సెక్రటరీని ఉద్యోగంలోంచి తీసేశారు, తరువాత మేము లేబర్ డిపార్ట్‌మెంట్‌కి యూనియన్ నుంచి ఫిర్యాదు ఇచ్చాము. లేబర్ డిపార్ట్‌మెంటు వారికి నోటీసు ఇచ్చినా వారు రాలేదు. రాకపోతే మేమేమి చేస్తామని ఆ డిపార్ట్‌మెంట్ వాళ్లు అన్నారు. మేము జిల్లాకలెక్టర్ దగ్గరకి వెళ్లి, విషయం చెప్పి వారిని పిలిపించి మాట్లాడవలసిందిగా చెప్పాము. వాళ్లని పిలిపించి మాట్లాడారో, పిలిపించకుండా మాట్లాడారో తెలీదు కాని, ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు.

మ. 1.10

ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం ఒక యూనియన్ పెట్టుకుంటే, ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ మొదలైన inside workmen ఎవరుంటారో వారంతా protected workmen అవుతారు. యూనియన్ పెట్టుకున్నందుకు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి వీలులేదు. కానీ, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉద్యోగాల్లోంచి తీసివేయడం జరిగింది. మీరు ఉద్యోగాల్లోంచి తొలగిస్తామంటే మళ్లీ కొత్త యూనియన్‌ను పెట్టడానికి ఎవరు వస్తారు? కార్మికశాఖ యూనియన్లు పెట్టుకోవడాన్ని కాపాడడానికి కదా ఉంది. కార్మికశాఖకు ట్విన్ రోల్స్ ఉన్నాయి. గంగవరంలో యూనియన్‌ను పెట్టుకున్నందుకు కక్షసాధింపు చర్య తీసుకున్నటువంటి మేనేజ్‌మెంటు విషయంలో కార్మికశాఖా మంత్రిగారు జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలి. యూనియన్లను నడవనివ్వండి. వారు ఏదైనా unreasonable demands మీద ఆందోళనలు

చేస్తే, you take a firm stand. కానీ, యూనియన్లు పెట్టుకోవడానికే వీలులేదనేది మానవహక్కులకే వ్యతిరేకం. దానిని మనం ఎలా సమర్థిస్తాము? అదే విధంగా విజయనగరంలో ఎస్.ఎమ్.ఎస్. సంస్థ. ఉంది. ఈ రెండింటి గురించి మేము ఎందుకు చెబుతున్నామంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండూ మాదృష్టికి వచ్చిన సమస్యలు. పాత ప్రభుత్వంలో జరిగిన వాటికి వారినెలా జవాబుదారీ చేస్తాము? విజయనగరంలో ఉన్న ఎస్.ఎమ్.ఎస్. సంస్థలో యూనియన్ పెట్టుకున్నందుకు అక్కడ కూడా అదే తగవు వచ్చింది. మధ్యలో జిల్లా కలెక్టరుగారు జోక్యం చేసుకుని యూనియన్‌ను సమ్మతించవలసిందే అని చెప్పడం జరిగింది. అలాగే అని యజమాని బుర్ర ఊపి బయటికి వచ్చి, మళ్లీ మరునాటి నుంచి వారికి పనులకు రాకుండా ఆపేస్తున్నాడు. ఎస్.ఇ.జడ్.లు చాలా చోట్ల, చాలా సంఘాలకు యూనియన్లు పెట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడంలేదు. ఈ విధంగా భయపెట్టి, బెదరగొడుతూ మేనేజ్‌మెంట్లు సంస్థలను ఎన్నాళ్లు నడుపుతారు? కొన్నాళ్లు బాగానే ఉన్నట్టు ఉంటుంది. కానీ, అది పారిశ్రామిక శాంతికి దారితీయదు. అది ఎప్పుడో కంట్రోలు చేయడానికి వీలు లేకుండా బద్దలైపోవడానికి దారితీస్తుంది. అప్పుడు ట్రేడ్ యూనియన్లు కావాలని యజమానులే వారి వెనకాల పడవలసిన పరిస్థితి వస్తుంది. గత చరిత్ర కూడా అదే. ట్రేడ్ యూనియన్లు ప్రారంభంలో లేవు. యూనియన్లు లేకపోతే ఈ కార్మికులను రెగ్యులేట్ చేయలేమని యజమానులే ఈ యూనియన్లను పెట్టించి, “బాబూ, మీరు ఒక పద్ధతి ప్రకారం మాతో మాట్లాడితే మేమూ మీతో మాట్లాడతామనే” పరిస్థితి వచ్చింది. The Trade Unions have not come into existence because of the workers initiative. The Trade Unions have come into existence only because of the initiative taken by the Owners. మళ్లీ అటువంటి అనాగరికమైన ఆలోచనలో యజమానులు వెళ్తున్నప్పుడు, “అసలు యూనియనే ఉండకూడదు, నా దగ్గర యూనియన్ ఉంటే ఒప్పుకోను” అని కార్మికశాఖ చెప్పడం, అదేమిటి సర్? యునియన్ ఉంటే ఒప్పుకోనని చెప్పే హక్కు వారికి లేదు కదా! యజమానులు, they should be told that they should respect the Laws, మీరు, వర్కర్ల ప్రతినిధులు కూర్చుని మాట్లాడుకుంటే మీ సమస్యలు పరిష్కారమవుతాయి. ఆ పనిని మీరు చేయండి. ఒకవేళ unreasonable గా ఉంటే we can always intervene అని చెప్పడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

కార్మికశాఖకు చెందిన డి.సి.ఎల్. స్థాయి వరకూ ఉన్న అధికారులు కూడా దాదాపు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. అంతకుమించి వారు ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. వారికి తగినన్ని అధికారాలు కల్పించాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ESI ఆసుపత్రులను చాలా ప్రాంతాల్లో పెట్టవలసి ఉంది. ఎందుకంటే, చాలామంది లేబర్ పెరిగారు. కేంద్రప్రభుత్వం కూడా దీనిలో భాగస్వామ్యం కాబట్టి అన్నిచోట్లా ESI system ను అమలుజరిపితే ప్రభుత్వంపై కూడా భారం తగ్గుతుంది. మెరుగైన వైద్యసేవలు కార్మికులందరికీ అందడానికి వీలవుతుంది.

సంక్షేమ పథకాలను బిల్డింగు వర్కర్లకు మాత్రమే అమలుచేస్తున్నారు. ఇంకా వివిధ తరగతులకు చెందిన కార్మికులున్నారు. వారందరికీ కూడా అమలు చేయాలి. దీనిలో ఇంకా చేర్చని వారు కూడా ఉన్నారు. ఈమధ్యకాలంలో అనేక ప్రయివేటు విద్యాసంస్థలు పెరిగాయి. ఆ సంస్థలలో పనిచేయుచున్న బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది కనీసం 3 లక్షలమంది వరకూ ఉంటారు. వారికి సంబంధించి ఎటువంటి చట్టం లేదా రక్షణ గానీ లేదు. వారికి కూడా ఏదైనా వెల్ఫేర్ బోర్డు లాంటిది ఏర్పాటుచేయాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

అలాగే, వర్కింగ్ జర్నలిస్టుల గురించి చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టుల గురించి వచ్చేసరికి నేను మిగతా అంశాల గురించి ఎక్కువ మాట్లాడను. ఎందుకంటే, జర్నలిస్టులు, వారు అందరి తరపున మాట్లాడగలిగేవారు, వారి గురించి కూడా వారు మాట్లాడగలరు. కానీ, stringers, లైన్ అక్కౌంట్ మీద పనిచేసేవారు కొన్ని వేలమంది ఉన్నారు. వారిని కూడా ఈ చట్టం క్రింద కవర్ చేయాలి. వారు దాదాపు రోజంతా పనిచేస్తూనే ఉంటారు. కానీ, వారికి కనీస జీతాలు కూడా రావడం లేదు. కాబట్టి వారికి సంబంధించిన సంక్షేమ పథకం కోసం ప్రభుత్వం ఆలోచిస్తే మంచిదనేది నా అభిప్రాయం. ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Media employees also.

SRI. M.V.S.SARMA: Sir, Media employees are of two types. ఫ్రీ లాన్సర్స్ కాకుండా ఉద్యోగులుగా ఉన్న వారు వేజ్ బోర్డు క్రిందకు వస్తారు. Stringers గా ఉన్నవారు రెగ్యులర్ ఎంప్లాయిమెంటు లెక్కలోనికి రానివారు ఎవరైతే ఉన్నారో వారికోసం ఒక సంక్షేమ పథకం ఉండాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కార్మికశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. Inspection కోసం వెళ్లాలంటే వారు వెళ్లలేరు. చాలా వరకూ వెళ్లడం మానేశారు. Shops and Establishments Act అనే ఒక చట్టం ఉంది. షాపులన్నింటికీ వెళ్లి కనీస వేతనాలు అమలవుతున్నాయా, లేవా వారి సంక్షేమానికి అన్నీ అమలు జరుపుతున్నారా, లేదా అని అధికారులు తనిఖీలు నిర్వహించాలి. వారు తనిఖీకి వెళ్లి కొన్ని సంవత్సరాలు అయింది. ఎందుకంటే, అక్కడ సిబ్బంది లేరు. కార్యాలయానికి వచ్చిన తర్వాత తగవులు తీర్చడానికి కూడా వారికి సమయం చాలడంలేదు. అందుచేత, కార్మికశాఖలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలి. లేబర్ కోర్టులలో జడ్జి పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా భర్తీ చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లేకపోయినప్పటికీ అంతకుముందు నుంచి ఉన్న దీర్ఘకాల సమస్య, మాప్రాంతంలో చిట్టివలస జూట్ మిల్లుకు చెందిన ఇద్దరు యజమానులు తగవులు పడడం వల్ల ఆ మిల్లు మూతపడడం జరిగింది. అది కార్మికుల తగవు కాదు. కార్మికులు సమ్మెలు చేస్తుంటే పరిశ్రమలు మూతపడతాయని చాలామంది అంటారు. కానీ, గణాంకాల ప్రకారం, యజమానుల తప్పిదాల వల్ల నష్టపోయిన పనిదినాలు 98 శాతం, కార్మికుల ఆందోళనల వల్ల నష్టపోయిన పనిదినాలు 2 శాతం. ఈ గణాంకాలు మావద్ద ఉన్నాయి. ప్రభుత్వానికి కావాలంటే వీటిని ఇవ్వగలం. కార్మికులు తమ పొట్టను తాము ఎప్పుడూ కొట్టుకోరు. కాబట్టి, ఇద్దరు యజమానులు కొట్టుకుని ఆ చిట్టివలస జూట్‌మిల్లును మూతవేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని, "మీరిద్దరూ కొట్టుకుంటూ తరువాత తేల్చుకోండి. ఈలోగా మీ ఫ్యాక్టరీని మేము నడిపిస్తాము, మీ సంగతి తరువాత చూస్తాము" అని ఒక firm stand తీసుకోకపోతే, దాదాపు 4 వేలమంది వర్కర్లు ఏళ్ల తరబడి రకరకాల పనులకు పోయి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ యంత్రాలు కూడా పాడైపోయే పరిస్థితి ఉంది. కాబట్టి దాని విషయంలో కూడా కార్మికశాఖా మంత్రిగారు జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కూడా తమరిద్వారా నేను కోరుతున్నాను.

మరొక విషయం, ఒక ప్రత్యేకమైన అధ్యయనం చేసి కొన్ని చర్యలు తీసుకోవలసిన అంశం ఏమిటంటే, నాన్ లోకల్ వర్కర్లను హెచ్చు సంఖ్యలో నియమిస్తున్నారు. విశాఖపట్నంలో రెండు ఉదాహరణలున్నాయి. రాచపల్లిలో ఒక బాక్సైట్ శుద్ధి కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు. ఆ కర్మాగారంలో దాదాపు 2 వేలమందిని బీహార్ మరియు ఒరిస్సా రాష్ట్రాల నుంచి తెచ్చి పెట్టారు. ఆ లోపలే ఒక పెద్ద షెడ్డును నిర్మించి కోళ్ల ఫారంలో కోళ్లను పెట్టిన మాదిరిగా వారిని పెట్టారు. మెల్లిగా లోపలకు దూరగలిగితే నాకర్థమయ్యింది. శ్రీ అయ్యన్నపాత్రుడిగారికి కూడా తెలిసే ఉంటుంది, ఎందుకంటే అది వారి నియోజకవర్గానికి దగ్గరగానే ఉంది. ఆ లోపల వారిని బయటకు రానివ్వరండి. మనిషి చనిపోయినా ఆ లోపలే పూడ్చిపెట్టడం తప్ప బయటకు ఏమీ తెలియదు. పాత సినిమాల్లో మనం బానిసల జీవితాలు చూశాము కదా సర్? అందులో ఉన్న బానిసల కంటే రాచపల్లిలో ఉన్న వారి పరిస్థితి ఘోరంగా ఉంది. కనీసం వారు నివసించడానికి సరైన స్థలం కూడా లేదు. అంత అన్యాయంగా వారిని చూస్తున్నారు. హెటిరో డ్రగ్స్‌లో కూడా దాదాపు 4 వేలమంది నాన్‌లోకల్స్ పనిచేస్తున్నారు. చిన్నచిన్న షెడ్లలో సుమారు 10 నుంచి 12 మంది ఉంటారు. వారు నిరంతర అసంతృప్తితో ఉంటారు. వారు అదే విధంగా పనిచేస్తూనే ఉంటారు. వారికి పనిగంటలు గానీ, శెలవులు కూడా ఏమీ ఉండవు. ఒక్కసారి అది బద్దలైతే ప్రభుత్వం కంట్రోలు చేయలేదు. మనం అనుకుంటున్నాము కానీ, స్విచ్ వేస్తే కరెంటు బల్బు వెలిగినట్లు ఉండదు. Human relations are having different angles. దానిని రాంగ్ సైడ్ రబ్ చేస్తే ప్రభుత్వానికి చాలా ఇబ్బందులొస్తాయి. గత పది సంవత్సరాలుగా అలా రబ్ చేస్తూనే ఉన్నారు. అది పగిలి ఈ ప్రభుత్వానికి కొట్టకుండా ఉండాలంటే ఈ ప్రభుత్వం ఇటువంటి విషయాలను కొంచెం ముందుగానే సెటిల్ చేస్తే వర్కర్లు, ప్రజలు ఏ ఆశలైతే పెట్టుకున్నారో వాటిని ఒక మేరకు meet అవ్వగలిగితే, industrial peace, growth కు, విభజన జరిగిన ఈ కొత్త రాష్ట్రంలో అభివృద్ధి అనే ఒక ఛాలెంజ్‌ను మొత్తం ప్రజానీకం అంతా కలిసి తీసుకోవాలంటే, ఆ అభివృద్ధికి చెందిన ఫలితాలను delivery చేయవలసింది, కిందకు ఆ ఫలితాలను తీసుకురావలసింది ఉద్యోగులు మరియు వర్కర్లు. వారికి సంబంధించినటువంటి విషయాలను నిర్లక్ష్యం చేసి, యజమానులకు 24 గంటల్లో వారి grievances అన్నీ పరిష్కరించే single window mechanism చాలా పెడుతున్నాం కానీ, 24 సంవత్సరాలు పూర్తయినా లేబర్ తాలూకా grievances ను రిజాల్వ్ చేసే మెకానిజం లేకపోతే it will be in the lopsided priority. Definitely, it is going to create serious unrest. దానిని ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతూ, వీలైనంత త్వరలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఉద్యోగులకు సంబంధించి ఒక కొత్త H.R. Policy ని ప్రకటించి ఉద్యోగుల విధివిధానాలను రూపొందించి చట్టాలన్నీ గౌరవించబడే విధంగా చేయాలని, ప్రయివేటు సంస్థల యాజమానులు మిగిలినవన్నీ ప్రక్కన పెట్టి టాప్ ప్రయారిటీ క్రింద యూనియన్లు పెట్టుకునే హక్కును యజమానులు గౌరవించడంలో ఎటువంటి రాజీ పడడానికి వీలు లేదని ఒక స్టాండ్ తీసుకోగలిగితే చాలా సమస్యలు పరిష్కరించడానికి దారి ఏర్పడుతుందనే విషయాన్ని కూడా ఆలోచించాలని కోరుతూ నేను ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

మ.1.20

శ్రీ కె.అచ్చన్నాయుడు ః అధ్యక్షా కార్మికుల పాలసీమీద పెద్దలు శ్రీ పి.జె. చంద్రశేఖర్ గారు, శర్మ గారు, చాల అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి నాకు అవి ఉపయోగపడతాయి. ఈరోజున్న జనాభాలో ఎనభైశాతం మంది జనాభా

కార్మిక శాఖకు సంబంధించిన వారున్నారు. వారికి ప్రాతినిధ్యం వహించడం నాకు ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నేను మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత దాదాపు మూడు మాసాలు పూర్తవుతుంది. కార్మిక శాఖ చాలా పెద్ద శాఖ. మన చంద్రశేఖర రావు గారు చెప్పిన విషయాలలో కొన్ని నాకు తెలియని విషయాలు ఉన్నాయి. నాకు తెలుసుకునే అవకాశం కలిగింది. ఏప్రాంతమైనా అభివృద్ధి జరగాలంటే ఆ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలి. దానితోపాటుగా కార్మికుల శ్రేయస్సు చూడాల్సిన బాధ్యత కూడా నాపైన ఉంది. పరిశ్రమలు రావాలి తద్వారా కార్మికులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఉద్దేశ్యం. నాబాధ ఏమిటంటే.. చట్టాలైతే ఉన్నాయి, కేంద్రప్రభుత్వం 22చట్టాలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 4 చట్టాలు చేసింది. ఈ చట్టాలన్నీ కూడా సక్రమంగా అమలు చేయగలిగితే కార్మికుల సమస్యలు చాలా వరకు పరిష్కరించబడతాయి. చట్టాలన్నీ కూడా పరిపాలించిన వారికి గానీ, పెద్దలకు గానీ చుట్టాలుగా మారిపోవడం వల్లనే ఈ సమస్యలన్నీ కూడా వస్తున్నాయని సభకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ చట్టాలు వచ్చిన ఇన్ని సంవత్సరాలు తరువాత నేను కొత్త విధానంలో వాటిని రెవ్యూ చేస్తున్నాను. ఇంతవరకు ఏ మంత్రీ ఈ విధంగా చెయ్యలేదు. నేనైతే కార్మికులకు, యాజమాన్యాలకు కూడా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాను. సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు అందులో నేను పరిశీలించిన విషయం ఏమంటే, ఉత్తరాంధ్ర జిల్లాల్లో యాజమాన్యం పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు రాకుండా ఒక బూచి చూపిస్తున్నారు. అక్కడ కార్మిక సంఘులు ఎక్కువుగా ఉన్నాయి. పరిశ్రమలు పెట్టాలంటే భయంగా ఉందంటూ దాన్ని అడ్డుగా పెట్టుకొని పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. అసలు సమస్య ఎక్కడుందో ముందు తెలుసుకుంటే దానిని పరిష్కరించేందుకు మార్గాలు వెతకవచ్చని, నేను ఈ రెండు మూడు మాసాల్లో ఎక్కువుగా సమావేశాలు పెట్టాను. ఇప్పడే శర్మ గారు చిట్టివలస జూట్ మిల్లు గురించి చెప్పారు. నేను మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 5రోజుల్లోనే ఆ నియోజక వర్గానికి చెందినటువంటి మంత్రి గంటా శ్రీనివాసరావు గారు కలిసి, మా లేబర్ శాఖ కమీషనర్‌ను పిలిపించి విశాఖపట్నంలో ఒక సమావేశం ఏర్పాటు చేశాం. అది చాలా మంచి ఫ్యాక్టరీ , మేనేజ్‌మెంట్ మధ్య గొడవల వల్ల దాన్ని మూసి వేశారు. దాన్ని మరలా తెలిరిపించేకు ప్రయత్నాలు చేస్తున్నాం. నిన్ననే నా ఛాంబర్‌లో రాత్రి 10గంటల వరకు సమావేశం పెట్టాం. ఈ రోజు పాలసీ ఉందని కూడా నాకు తెలియదు. మా ఉత్తరాంధ్రలో ఉన్నటువంటి ఫార్మాష్యూటికల్ ఇండ్రస్ట్రీస్ అన్నీ ట్రేడ్ యూనియన్స్‌ను, మొత్తం పెద్దలందరినీ కూడా పిలిపించాను. ఏ పరిశ్రమ అయినా కూడా చక్కగా జరగాలంటే ట్రేడ్ యూనియన్ తప్పకుండా ఉండాలి. ట్రేడ్ యూనియన్ చాలా ఫ్యాక్టరీల్లో ఉంటుంది. కానీ యూనియన్ ముఖము మేనేజ్‌మెంట్ ఒక్కరోజు కూడా చూసి ఉంటుందని నేను అనుకోవడం లేదు. అందుకనే యాజమాన్యానికి నేనేమి చెప్పానంటే, ఫార్మాష్యూటికల్స్ ఇండ్రస్ట్రీ మాత్రమే కాదు ప్రతి దగ్గర కూడా ట్రేడ్ యూనియన్ ఉండాల్సిందేనని చెప్పాను.

ప్రతినెల ట్రేడ్ యూనియన్, యాజమాన్యాలు ఒక దగ్గర కూర్చొని సమస్యలపై చర్చించుకోవాలి. నిన్నటి నా సమావేశంలో చాలా చిన్న చిన్న సమస్యలు కనిపించాయి. ఈ రోజున ప్యాక్టరీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 5000మంది ఆధారపడి ఉన్నారు. ఒక చిన్న సమస్యను పట్టుకొని 9 నెలల పాటు లాకౌట్ చేశారు. నేను ఆ సమస్యపై కూర్చొని చర్చిస్తే అది చాలా చిన్న సమస్య. అలా కూర్చోక పోవడంవల్లలే ఆ సమస్య గత 7 మాసాలుగా ఆ సమస్యతో కిందా, మీదా పడి సుమారు 5000 మంది కార్మికులు, ఫ్యాక్టరీపై ఆధారపడిన ఆ గ్రామంలోని వ్యక్తులు చాలా బాధపడ్డారు. దానిపై నేను కూర్చోనబెట్టి పరిష్కార మార్గాలు అన్వేషించాను. నేను బాధపడుతున్న

విషయం ఏమిటంటే ఈ రోజుకు కూడా కనీసవేతనాలు తీసుకోలేని కార్మికులు కొన్ని లక్షలమంది ఉన్నారు. కొన్ని ఫ్యాక్టరీస్‌లో కనీస వేతనం కంటే ఎక్కువ ఇస్తున్నారు. అది అవసరం. ఎందుకంటే అక్కడున్నటువంటి పని పరిస్థితులను బట్టి అవసరమే. దానికి మనం సంతోషపడాలి. కానీ, ప్రతి పరిశ్రమ చట్టం నిర్ణయించిన ప్రకారం కనీన వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితులున్నాయి విజయనగరం జిల్లా పూసపాటి ఎస్ఎంఎస్ కంపెనీలో అక్కడున్న మేనేజ్‌మెంట్‌ను కూడా పిలిపించి సమస్యలు తెలుసుకున్నాం. ఆ సమస్యను పరిష్కరించేందుకు నేను అన్నీ ప్రయత్నాలు చేస్తున్నాను. ప్రతి ఫ్యాక్టరీలో వేతన బోర్డ్ ఉండాలి. అవి ఎక్కడా కనిపించని పరిస్థితి ఉంది. ప్రతి ఇండస్ట్రీలో కూడ క్యాంటిన్ ఉంటే ఆ క్యాంటిన్‌కు కమిటీని వేసుకోవాలి. ఇవన్నీ చట్టాల్లో ఉన్నాయి. కాని ఎక్కడా అమలు జరుగడం లేదు. దీని విషయమై ఏవైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేశాయో వాటన్నింటినీ తూ. చ. తప్పకుండా అమలు చేయాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈరోజు మనం పాలసీ గురించి చర్చించుకుంటున్నాం. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలసీ లేదు. ఏదైతే కార్మికుల పాలసీ ఉందని పెద్దలు చంద్రశేఖర్ గారు చెప్పారో ఆ పాలసీ మన దగ్గర లేదు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని రాష్ట్రాల్లోని ఈపాలసీని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా అమలులోకి తీసుకురావాలని మేము నిర్ణయించుకున్నాం. మేము నిర్ణయించుకోవడమే కాకుండా మీరు ఇచ్చిన సలహాలను కూడా పొందుపరచాలి, ఇంకా ట్రేడ్ యూనియన్స్‌తో కూడా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వాళ్ల సలహాలు, సూచనలు కూడా తీసుకొని భారతదేశంలోనే ఒక బ్రహ్మాండమైన కార్మిక పాలసి మీ అందరి సలహాలుతో, సహాకారంతో తయారు చేసుకోవాలని ఒక ప్రయత్నం చేస్తున్నాం. వీలైనంత త్వరగా ఆ పాలసీ కూడా తీసుకురావడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా సంక్షేమ బోర్డుల వివిషయంలో, గత ప్రభుత్వంలో వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేసినా, ఆయన అకస్మాత్‌గా చనిపోయినందువలన బోర్డులను ఫిలప్ చేయలేదు. కనుక మనం బోర్డులను పునరుద్ధరిద్దాం. బోర్డులను ఏర్పాటుచేసేటప్పుడు ప్రతి ట్రేడ్ యూనియన్‌కు కూడా అందులో భాగస్వామ్యం కల్పించాలి. ఏదో మన చుట్టూ ఉన్నవారిని బోర్డులో నియమించుకొని డబ్బాకొట్టుకోవడం, సమావేశం పెట్టుకొని లేచిపోవడం వలన ఉపయోగం లేదు. ఎవరి గురించి అయితే ఈ బోర్డులు ఏర్పాటు కాబడ్డాయో వారికి కూడా బోర్డుల్లో భాగస్వామ్యం కల్పించ గలిగితే వారికున్న సమస్యలను మనం తెలుసుకో గలిగితే వారి సమస్యలను పరికష్కరించేందుకు మనకు చాలా సులువుగా ఉంటుంది. ఇప్పటికే ట్రేడ్ యూనియన్స్ నుండి ఒకరిద్దరిని తీసుకోడానికి ఆహ్వానించాం. వేతన బోర్డులను గానీ, ప్రభుత్వపరమైన బోర్డ్స్‌గానీ ఏర్పాటు చేయడానికి వీలైనంత త్వరగా మేము నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను. రెండవది అసంఘటిత కార్మికులు. ఇప్పుడే పెద్దలు చంద్రశేఖర్ గారు, 23జిల్లాలు ఉండేటప్పుడు వీరి సంఖ్య 2కోట్లా 20లక్షల మంది ఉన్నారన్నారు. ఈ రోజు 13 జిల్లాలలో కూడా 2కోట్లా 20లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం వీరి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఆటో డ్రైవర్స్ కానీ, ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు కానీ వీరందరూ అందరూ కూడా అసంఘటిత కార్మికుల కిందకు వస్తారు. వీళ్లను కూడా కార్మిక చట్టంలోకి తీసుకు వచ్చి వారికి సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా వారందరికీ సహాయం అందివ్వాలని చెప్పి కేంద్ర ప్రభుత్వం 2008లో అసంఘటిత కార్మికుల చట్టాన్ని చేసింది. వాటి నిర్వహణ బాధ్యతను రాష్ట్రాలకే అప్పగించి తగు విధమైన మార్పులతో చట్టాన్ని నిర్వహించుకోవచ్చని సూచించింది.

మ. 1.30

అయితే దురదృష్టవశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ఆ చట్టం అమలుకాలేదు. నేను మంత్రి అయిన తరువాత ఇటీవల ఒకసారి ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్రమంత్రిగారి సమావేశంలో పాల్గొనడం జరిగింది. అక్కడ్నుంచి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ఎంతవరకు అమలు జరుగుతోందని అధికారులను అడిగితే మన రాష్ట్రంలో అమలు జరగడంలేదని తెలిసింది. ఆ చట్టంలో ఏవైనా సవరణలు అవసరమైతే చేసి, దానిని మనం ఉపయోగించుకోగలిగితే అన్ని వర్గాలవారు 80 శాతం వరకు ఆ చట్టం పరిధిలోకి వస్తారు. ఎస్.ఆర్.ఇ.సి ఉంది. అందులో కూడా కాంట్రాక్టు లేబర్‌గా చేస్తున్నారు. వాళ్ళని కూడా మనం తీసుకుంటే తప్పనిసరిగా ఈ బెనిఫిట్స్ అన్నీ అందడానికి అవకాశముంటుంది కాబట్టి రైతాంగం, వ్యవసాయ కార్మికులు, ఆటో డ్రైవర్ ఇలాంటి వారిని అసంఘటిత కార్మికుల కిందకు తీసుకువచ్చి వారికి కూడా మన శాఖ ద్వారా సహాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే ఈరోజు ప్రధానమైనటువంటిది కాంట్రాక్టు కార్మికులు. ఈ పాలసీ ఎప్పటి నుంచో నడుస్తోంది. దీనికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఇప్పుడే శర్మగారు చెప్పారు 1994 సంవత్సరంలో జీ.ఓ ఇచ్చి ఆ రోజుకి ఎవరైతే 5 సంవత్సరాలున్నారో వారిని మనం పర్మినెంట్ చేసే విధంగా ఈ వ్యవస్థని బలపరచే విధంగా ఒక చట్టాన్ని తెచ్చారు. కానీ అది అమలు జరగడంలేదు. ఏ ప్రభుత్వంలోనైనా ఇది అమలు జరగక పోవడంవల్ల సమస్యలన్నీ వస్తున్నాయి.

కొత్తగా ఇప్పుడు అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ వచ్చింది. దీనికి అర్థమే లేకుండా పోయింది. దానికొక నిబంధన లేదు, విద్యార్హత కానీ లేదు. ఏం చేస్తారో తెలియదు. ఎవరైతే చుట్టూ తిరుగుతూంటారో అటువంటి వ్యక్తులకు సంబంధించి అవుట్‌సోర్సింగ్ వ్యవస్థని మొదలుపెట్టారు. అందుకే మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడో ఒకచోట దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్దేశంతో అవుట్ సోర్సింగ్ వ్యవస్థని ఒకరకంగానూ, కాంట్రాక్టు వ్యవస్థని ఒకలాగాను చూడాలని చంద్రబాబు నాయుడుగారు ఒక కమిటీ వేశారు. అందులో కూడా నేను మెంబర్‌గా ఉన్నాను. 13 జిల్లాలలోనూ కలిపి సుమారుగా 32,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. వారందర్నీ కూడా క్రమబద్ధీకరించి, ఇకనుంచి మనం రెగ్యులర్ నియామకాలనే చేపాట్టాలనే ఆలోచన అయితే ఉంది. అది అమలు జరగడానికి మనందరమూ కూడా ప్రయత్నం చేద్దామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

నాకు ఈ అవకాశం లభించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులకే ఈ శాఖను కేటాయించడం జరిగేది. అలాగే కొంతమంది ఈ శాఖ తమకే కావాలని కోరుకున్నటువంటి రోజులు కూడా ఉన్నాయి. అయితే దీనివలన గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పరిశ్రమల మీద, కార్మికుల సమస్యల మీద ఆ మంత్రులు దృష్టి పెట్టకపోవడం కూడా కొంత ఈ జాప్యానికి కారణమైంది. అనుకోకుండా నాకు అవకాశం వచ్చింది కాబట్టి ప్రతిదానికీ మనసుంటే మార్గముంటుంది. నాగురించి మీకు తెలుసు. నేను, ఎర్రంనాయుడు గారు ప్రజల గురించే మా రాజకీయాలను కొనసాగించిన వాళ్ళము. ప్రజల గురించి తప్ప నాకు ఇంకే ఆలోచన లేదు. ఈ శాఖను ప్రతీ ఒక్కరి నోట్లో మెలిగే శాఖగా తీసుకురావాలనేదే నా ఆలోచన. అదేవిధంగా నా గురించి నేను, నాచుట్టూ ఉంటున్న వాళ్ళు గొప్పగా చెప్పుకోవడం కాదు. ఫలానా మంత్రి చక్కగా అనుసంధానం చేస్తూ బాగా పనిచేస్తున్నారని ట్రేడ్ యూనియన్స్, యాజమాన్యం, కార్మికులు చెప్పుకునే విధంగా చేస్తాను.

పి.జె.చంద్రశేఖర రావుగారితో మాట్లాడితే చాలా విషయాలు తెలుస్తాయి. ఎందుకంటే ఆయన అందులో పుట్టి పెరిగిన వ్యక్తిగా, ఆయన మాట్లాడినట్లు మనం మాట్లాడలేము. ఎవరైనా బాగా మాట్లాడాలంటే అందులో పూర్తిగా ప్రావీణ్యత, సబ్జెక్టు మీద కమాండ్ ఉండాలి. అలా ఉంటేనే మనం మాట్లాడగలము. ఆయన క్రింది స్థాయి నుంచి వచ్చారు. కార్మికుల బాధలు చూశారు. ఎన్నో ఉద్యమాలలో ఉన్నారు కాబట్టి ఆయన అనేకమైన విషయాలు చెప్పారు. శర్మగారు కూడా మా ప్రాంతంలో కార్మికుల యొక్క కష్ట సుఖాల్లో భాగస్వామ్యులైనటువంటి వ్యక్తి. ఇంకా మిగిలిన పెద్దలందరితో సమావేశం నిర్వహించి ఇంకా మంచి మంచి సలహాలు, సూచనలు తీసుకుని ఈ దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఒక బెస్ట్ కార్మిక పాలసీ ఉండే విధంగా తప్పనిసరిగా నేను చేస్తానని చెప్పి తెలియజేస్తున్నాను. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల గురించి మాట్లాడారు. మొన్ననే మా జిల్లాలోనే స్టేట్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎలక్షన్ జరిగి ఒక మీటింగ్ పెడితే దానికి నేను వెళ్ళాను. శ్రీనివాస్‌గారు, అమర్‌గారు వీళ్ళందరూ కూడా వచ్చారు. వారికి కూడా అసెంబ్లీ అయ్యేలోపే మా అధికారులు, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌ని నా ఛాంబర్‌కి పిలిపించి కూడా ఒక సమావేశం నిర్వహించి వాళ్ళకి ఉన్న సమస్యలు కూడా తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశాను. ఎలక్ట్రానిక్ మీడియాను కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేసి సమావేశం పెట్టి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలనే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే ఇప్పటివరకు 26,436 పరిశ్రమలలో యూనియన్స్ ఉన్నాయి. ఇంకా ఎక్కడైనా లేకుండా ఉండి, యూనియన్ పెట్టుకుంటామంటే ఏ అధికారి అయినా ఇబ్బంది పెడుతున్నారంటే నేరుగా నాకు చెప్పండి. అటువంటి అధికారిమీద తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎందుకంటే యూనియన్ అనేది కార్మికునియొక్క హక్కు. ప్రతి దగ్గరా ఒక యూనియన్ ఉండి, ఆ యూనియన్ కూడా యాజమాన్యంతో సామరస్యంగా వెళ్ళి ప్రతి ఒక్క సమస్యనీ అడగాలి. కార్మికులు పడుతున్న ప్రతీ ఇబ్బందినీ అడగాలి. అయితే సామరస్యంగా పరిష్కరించుకోగలిగితేనే సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం రావడానికి అవకాశముంటుంది.

నిన్న కొంతమంది పరిశ్రమల యాజమాన్యం వచ్చి కలిశారు. పరిశ్రమలు పెట్టి ఇన్ని సంవత్సరాలైనా, మమ్మల్నీ, యూనియన్స్‌ను పిలిపించి మంత్రిగారు మాట్లాడడం మాత్రం ఇదే మొట్టమొదటిసారి. ఇంతవరకూ ఆ సాంప్రదాయం లేదు. నేను ప్రతీ మూడు మాసాలకు ఒకసారి నేనే కాకుండా మా కమీషనర్, జాయింట్ కమీషనర్‌లతో సమావేశం నిర్వహిస్తాము. ఎప్పుడూ సమావేశాలు నిర్వహిస్తేనే కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. యాజమాన్యం ఏం చేస్తుందంటే యూనియన్ ఉంటే ఏదో మామీద దాడి చేయడానికే యూనియన్ పెడుతున్నారు, వారు మమ్మల్ని భయపెట్టి లొంగదీసుకోవడానికే యూనియన్లు పెడుతున్నారనే ఆలోచనతో యాజమాన్యం ఉన్నారు. దానినికూడా తప్పనిసరిగా మనం పక్కకు పెట్టి ప్రతి దగ్గరా ట్రేడ్ యూనియన్స్ పెట్టి సామరస్యంగా గతంలో ఉన్నటువంటి లోపాలన్నీ కూడా సరిచేసి, ఉన్న చట్టాలను తు.చ తప్పకుండా అమలుచేయడానికి మీ అందరి సహాయ సహకారాలను తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ కూడా మంచి ఆలోచనలు, సలహాలనిచ్చారు. వీటన్నింటినీ కూడా పరిగణనలోకి తీసుకుని, నావంతు బాధ్యతగా వాటిని అమలు చేయడానికి పూర్తి సహాయ సహకారాలనందించి, కార్మిక శ్రేయస్సు గురించి పనిచేస్తానని ఈ సభకి, సభ ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మిక నాయకులకు, కార్మిక సోదరులందరికీ తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

SRI C. RAMACHANDRAIAH: Sir, it is a holistic answer. ప్రభుత్వ సెక్టారులో ఉండే ఉద్యోగుల విషయాలను రెఫర్ చేశారు. చాలా అవసరం అది. But, in future Government is no longer a big employer compared to Private Sector. అంటే అలాగని విస్మరించమని కాదు. విభజన తరువాత మనకి పెట్టుబడి చాలా అవసరముంది. పెట్టుబడులు రావాలంటే సుహృద్భావ కార్మిక వాతావరణం ఉండాలి. లేకుంటే పెట్టుబడులు రావు. Labour department is a catalystic department. సమస్య ఉత్పన్నమైన తరువాత ఇద్దర్నీ పిలిచి కూర్చోబెట్టి మాట్లాడడమనేటటువంటిది ఒక పద్ధతి. పెట్టుబడికి వచ్చేదానికి ఉండేటటువంటి వాతావరణం కూడా చాలా ముఖ్యమైనది. 22 కేంద్ర ప్రభుత్వ చట్టాలు, 2 రాష్ట్ర ప్రభుత్వ చట్టాలున్నాయని నా పరిశీలనలో తేలింది. చట్టాలు ఎక్కువగానే ఉన్నాయి. ఎప్పుడూ కూడా చట్టాన్ని కఠినంగా అమలుచేస్తేనే ఇతరులు పాటించే అవకాశముంటుంది. ఇప్పుడు నేను తప్పు చేస్తే మీరు తప్పకుండా దానిమీద చర్య తీసుకుంటే మిగిలినవాళ్ళు ఆ చట్టాన్ని ఫాలో అవుతారు. ఎప్పుడు నన్ను ఫ్రీగా వదిలేస్తారో మిగిలిన వాళ్ళు కూడా తప్పు చేయవచ్చనే ధోరణిలోనే ఉంటారు. మీరు ఆ విధంగా కఠినంగా అమలుచేస్తే తప్ప రాబోయే కాలంలో పెట్టుబడులు ఎక్కువగా తెచ్చుకోలేము. పెద్ద వాళ్ళుంటారు, చిన్న వాళ్ళుంటారు ఏదైనా ఒక యాక్సిడెంట్ జరిగితే మంత్రిగారికి ఫోన్‌చేసి చెప్పవచ్చులే అనే రకమైన భావనలనన్నింటినీ తీసేస్తే తప్పకుండా అటువంటి మంచి వాతావరణమొస్తుంది. అటువంటి వాతావరణాన్ని కల్పించమని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మ. 1. 40

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు: అధ్యక్షా, ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే – అసలు కార్మికులకు సంబంధించి ఒక పాలసీ అంటూ ప్రభుత్వం దగ్గర లేదని, దాన్ని ఇనీషియేట్ చేయడం కోసం మీ సలహాలు కోరుతున్నామని మంత్రిగారు చాలా open hearted గా చెప్పినట్లు కనబడుతోంది. భారతదేశ ప్రభుత్వం – కార్మిక చట్టాలు/వాల్యూం నెం. 22 లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారు. మంత్రిగారు చాలా పాజిటివ్‌గా ఉన్నారు కాబట్టి అందులో ఉన్న ఒక విషయాన్ని చెబుతున్నాను. ఒక ధర్నా చేయలేని పని ఒక డైలాగ్ చేస్తుందని అంటారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు. ప్రపంచంలో పారిశ్రామిక విప్లవం తర్వాత వచ్చిన కార్మిక చట్టాలు, ట్రేడ్ యూనియన్స్ గానీ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా మన thoughts చాలా వరకు unorganised గానే ఉంటున్నాయి. మనం గవర్నమెంటు ఎంప్లాయిస్‌గా ఉన్నంత మాత్రాన it does not mean that we are all organised. చాలా unorganised events అక్కడ జరుగుతున్నాయి. Agricultural labour ఎలా ఉందంటే, it is totally an unorganised sector. ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కాడితే గానీ డొక్కాడని పేదలు, కూలీలు ఎంతో మంది ఉన్నారు. కాబట్టి voiceless people తరఫున voice గా నిలబడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఒకవేళ చట్టాలుంటే వాటిని సరైన పద్ధతుల్లో అమలు చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈరోజు సెంట్రల్ లిస్ట్ చూస్తే – 1923 చట్టం నుంచి 2014 వరకు కార్మిక చట్టాలున్నాయి. ఇన్ని ఉన్నా మనం మళ్లీ ఈరోజు చర్చించుకుంటున్నాం . స్వాతంత్ర్యం తెచ్చుకున్నాం, గ్లోబలైజేషన్ చూశాం, ప్రైవేటైజేషన్ చూశాం, మళ్లీ 2014లో కార్మిక

చట్టాల గురించి మాట్లాడుకుంటున్నాం . మంత్రిగారికి ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. మీరు చేసే చట్టాలలో human touch ఉండాలి. కార్మిక వేతనాలు, శ్రమ మాత్రమే గాకుండా వాళ్ల వెల్ఫేర్ చూస్తూనే human touch ని miss కాకుండా మీరు చట్టాలు తేగలిగితే it would be very useful to the State and to the entire Country. Thank you very much for giving me this opportunity.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక విధానం మీద పిఆర్‌టియు ఫ్రంట్ ఫ్లోర్ లీడర్‌గా ముందుగా నేను మాట్లాడడానికి కొంత ఉత్సుకత చూపించాను. కానీ తర్వాత మాట్లాడమని మీరు చెబితే నేను ఆగిపోయాను. కానీ మంత్రిగారు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడకుండా ఉంటేనే మంచిదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే కార్మికుల కోసం ఏమి చేయబోతున్నారో మంత్రిగారు చాలా స్పష్టంగా చెబుతూ, మీరు కూడా మాతో కలిసి వస్తే కూర్చుని అన్నీ సెటిల్ చేద్దాం, భవిష్యత్తులో ఒక కొత్త కార్మిక విధానం అమలులోకి తీసుకొస్తామని చెబితే నేను నిజంగా సంతోషించాను. ఎర్రన్నాయుడు గారి నుంచి అచ్చన్నాయుడు గారి వరకు మా శ్రీ కాకుళం ప్రాంతంలో కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు చేసి, అలాగే పేదల కోసం అనేక కార్యక్రమాలు చేసి వాళ్లకంటూ దేశంలోనే ఒక గుర్తింపు తెచ్చుకున్న కుటుంబం నుంచి వారు రాష్ట్రానికి కార్మిక శాఖా మంత్రిగా రావడం నిజంగా కార్మికుల తాలూకు అదృష్టమని నేను భావిస్తున్నాను. ఎక్కువ కష్టపడే తత్వం ఉన్న వాళ్లే కార్మికులవుతారు. ఆవిధంగా కష్టపడే తత్వం ఉన్న వాళ్లు 13జిల్లాల్లోకన్నా శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా ఉన్నారు కాబట్టి వాళ్లను skilled labour గా తయారు చేసుకుంటే బాగా పని చేస్తారని, ఆ మేరకు ప్రభుత్వం తరఫున ఒక మిషన్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ప్రతిపాదిస్తామన్నారు. అసంఘటిత కార్మికులు ఎంత మంది ఉన్నారో వాళ్లను గుర్తించి వారికి సంబంధించిన భద్రత, పే తదితర విషయాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ఎడ్యుకేషన్‌కి సంబంధించి ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యా సంస్థలున్నాయి. దశల వారీగా చేసేటప్పుడు ముందు ఎడ్యుకేషన్‌కి ప్రాధాన్యతనిచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలి. ప్రైవేటు విద్యా వ్యవస్థలో పెద్ద పెద్ద సంస్థలున్నాయి. అందులో పని చేసే టీచర్స్‌కి మినిమమ్ స్కేల్స్ కూడా అమలు చేయడం లేదు. వాళ్లందరికీ మినిమమ్ స్కేల్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

అధ్యక్షా, కార్మికులకు సంబంధించి 20, 30 చట్టాలున్నాయి. కానీ మనకు కూడా వాటి మీద అంత అవగాహన లేదు. ఆ చట్టాలపై కార్మికులకు శిక్షణ ఇచ్చి అవగాహన వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేసే సోదరులకు కూడా ఒక ఇళ్లు కట్టుకునే అవకాశం, పిల్లలను చదివించుకునే అవకాశం ఉండదు. వాళ్లకు సంబంధించిన పేపర్ లాభాలలో ఉంటే ఇబ్బంది లేదు, ఏవో రెండు, మూడు పేపర్లు మాత్రం ఆవిధంగా లాభాలలో ఉన్నాయి. మిగతా వాళ్లంతా ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి వాళ్లకు సంబంధించి కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇంత చక్కగా, ఓపెన్‌గా ప్రభుత్వం తరఫున కార్మిక శాఖా మంత్రి గారు కార్మికుల పట్ల కమిట్‌మెంట్‌తో, ఆత్మ విశ్వాసంతో ముందుకు వచ్చి ఈ చర్చ పెట్టినందుకు, మూడు రోజుల తర్వాత పెట్టవలసిన చర్చను ముందే పెట్టి, ఈ హౌస్ గౌరవాన్ని ఇనుమడింపు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కె. యస్. లక్ష్మణరావుః అధ్యక్షా, అచ్చన్నాయుడు గారు, నేను ఆంధ్రా యూనివర్శిటీలో కలిసి చదువుకున్నాం . ఈరోజు ఆయన సభలో మాట్లాడుతుంటే ఆ విషయం గుర్తుకొచ్చింది. ఆంధ్రా యూనివర్శిటీలో ఆయన లా చదివారు. ఉత్తరాంధ్రలో ఉన్న కొన్ని పరిశ్రమల గురించి చెప్పారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో గత ఐదు సంవత్సరాలలో 65 పెద్ద స్పిన్నింగ్ మిల్స్ వచ్చాయి. వాటిల్లో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వారికి కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు, యూనియన్స్ కూడా లేవు. గుంటూరు మరియు గుంటూరు చుట్టుప్రక్కల 120 కోల్డ్ స్టోరేజీలు ఈ మధ్య కాలంలో వచ్చాయి. వాటిల్లో కూడా వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వాళ్లకు కూడా కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు. గుంటూరు జిల్లాలో ప్రత్యేకించి క్వారీలున్నాయి. ప్రస్తుతం లేబర్ కమిషనర్‌గా ఉన్న అధికారి గతంలో మా జిల్లా కలెక్టర్‌గా పని చేశారు. వారికి కూడా ఆవిషయం తెలుసు . క్వారీలలో వేలాది మంది పని చేస్తున్నారు. మంత్రి అచ్చన్నాయుడు గారిని రిక్వెస్ట్ చేసేదేమంటే ఒకసారి గుంటూరు జిల్లాకి వచ్చి ఈ మూడు రకాల ఇండస్ట్రీస్‌ని సమీక్ష చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ప్రైవేటు స్కూల్స్‌లో సుమారుగా రెండు లక్షల మంది టీచర్స్ పని చేస్తున్నారు. ఇన్ని రోజులు కేవలం గవర్నమెంట్ టీచర్స్ గురించి మాత్రమే మాట్లాడుకున్నాం . ఈ ప్రైవేటు టీచర్స్‌కి సంబంధించి కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించడానికి మేము కూడా ప్రయత్నం చేస్తాం, ప్రభుత్వం తరఫున వారు కూడా కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ యం.గేయానంద్ః అధ్యక్షా, కార్మిక శాఖకి ఒక చిన్న అభినందన. ఎందుకంటే నేను మూడు రోజుల క్రితం కర్నూలులో ఉన్న రాయలసీమ పేపర్ మిల్లుకి యూనియన్ ప్రతినిధులతో కలిసి వెళ్లాను. ఆ పేపర్ మిల్లు మూసేసి ఒక సంవత్సరం దాటింది. అది అక్రమ లాకౌట్. ఆ విషయంపై నేను కమిషనర్ గారిని, ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని కలిశాను. నేను వాళ్లను కలిసి మాట్లాడిన తర్వాత, వెంటనే అక్రమ లాకౌట్‌ను ఎత్తేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంత prompt గా యాక్షన్ తీసుకున్నందుకు నాకు చాలా ఆశ్చర్యం వేసింది. మంత్రిగారి పాలసీ, డైరెక్షన్ వల్ల అలా పని చేసి ఉంటారని నేను అనుకుంటున్నాను. ఆ మిల్లులో అక్రమ లాకౌట్ ఎత్తేశారు గానీ దాన్ని అమలు చేయడానికి యూనియన్ ప్రతినిధులు, యాజమాన్యాన్ని ఆహ్వానించి చర్చలు జరపడానికి చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా పుంగనూరులో శ్రీనివాస చక్కెర కర్మాగారం ఉంది. ఆ కర్మాగారాన్ని ఒక సంవత్సరం క్రితం లాకౌట్ చేశారు. సంబంధిత కార్మికులు ఆరు మాసాల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ రెడ్డి సింగారెడ్డిః అధ్యక్షా, ఈ లేబర్ పాలసీలో అసలు లేబర్ అనే పదానికి సంబంధించే నాకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. లేబర్ అంటే కేవలం ఫ్యాక్టరీలలో పని చేసే వాళ్లేనా? రైతుల కోసం పని చేసే రైతు కూలీలు ఈ చట్టం క్రిందకి రారా? ఆర్గనైజ్డ్ సెక్టారులో ఉన్న కార్మికులు సమ్మెలు, ఆందోళనలు చేసి చట్టాలు చేయించుకుని వారికి అవసరమైన బెనిఫిట్స్‌ని పొందుతున్నారు. కానీ అన్‌ఆర్గనైజ్డ్ సెక్టారులో ఉన్న కార్మికులు ఏమీ సాధించుకోలేకపోతున్నారు. సాధారణంగా మా పొలాల్లో, భూముల్లో పని చేసే వాళ్లను మేము లేబర్ అంటాం. వాళ్లకు ఈరోజున్న వేతనాలు చెల్లిస్తే రైతు నష్టపోయే పరిస్థితి ఉంది. మా ప్రాంతంలో ఈ మధ్య కాలంలో కొన్ని చిన్న చిన్న కర్మాగారాలు వచ్చాయి. పులివెందులలో స్పిన్నింగ్ మిల్స్ వచ్చాయి.

మ. 1.50

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : తరువాత మా ఊరి ప్రక్కన ఉన్న గ్రామంలో కూడా సిమెంట్ సంచులు తయారు చేసే జిన్నింగ్ మిల్లులు వచ్చాయి. వాళ్లకు నెలకు ఐదారు వేల జీతం మాత్రమే ఇస్తారు. ఐదారు వేల జీతంతో సరిపెట్టుకొని తృప్తిగా ఉండేవారున్నారు. ఒకప్రక్క మానవీయతా కోణంలో ఆలోచన చేస్తే.. ఐదారు వేలతో వీళ్లు ఎలా బ్రతుకుతారా అని అనిపిస్తుంది. ఇప్పుడు మంత్రి గారు చెప్పినట్లు.. రూల్సు అన్నింటిని ఇంప్లిమెంట్ చేసి కనీస వేతనాలు ఇస్తే కనుక ఆ ఫ్యాక్టరీ నడిచే పరిస్థితి ఉండదు. కాబట్టి బ్యాలెన్స్‌గా ఉండే విధంగా మనం ఏమైనా evolve చేయాలి. What best we can do to both the Sectors? ఒక రకంగా మనం ఇండస్ట్రీలను బ్రతికించుకోవాలి. ఒక రకంగా ఎంప్లాయిమెంట్‌ను క్రియేట్ చేయాలి. ఆ రెండింటికి బ్యాలెన్స్ లేకుండా కేవలం హక్కుల గురించే మాట్లాడుతుంటే అక్కడ ఉండేటటువంటి నిరుద్యోగులు ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో ఉంటారు. మానవీయతా కోణంలో మనం చట్ట సభలలో కూర్చొని మాట్లాడినప్పుడు యూజీసీ స్కేల్స్ గురించి మాట్లాడతాము. ఒక లెక్చరర్‌కు లక్ష రూపాయల జీతం రావాలని మాట్లాడతాము. ఒక్కొక్క టీచర్‌కు రూ.40,000ల జీతం వస్తున్నా కూడా నాకు పిఆర్‌సీ రావాలని కోరికలు ఉంటాయి. ఈరోజు మనం లేబర్ గురించి, మినిమమ్ వేతనాలు గురించి మాట్లాడితే ఎక్కడి నుండి వారికి జీతాలు తీసుకువచ్చి ఇవ్వాలో అర్థం కాదు. ఒక ప్రక్కన ప్రభుత్వం ఇటువంటి రూల్స్‌ను పెట్టింది. కొన్ని, కొన్ని వర్గాల వారికి జీతాలు విపరీతంగా పెంచి వేసింది. మిగతా వారందరికీ జీతాలు ఇవ్వాలంటే ఇవ్వలేని పరిస్థితి ఉంది కాబట్టి కాంట్రాక్ట్ బేసిస్ మీద కాని, అవుట్‌సోర్సింగ్‌లో కాని తీసుకొని వాళ్లకు తక్కువగా జీతాలు ఇస్తున్నారు. వీళ్లు ఏమైనా ప్రభుత్వోద్యోగులకన్నా తక్కువ పని చేస్తున్నారా అంటే వారు కూడా ప్రభుత్వోద్యోగులు ఎంత పని చేస్తున్నారో అంతే పని చేస్తున్నారు. ఈ అసమానతలను ఏ విధంగా తొలగించాలనే దాని మీద సుదీర్ఘమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ అవసరం. ఎందుకంటే.. కొన్ని, కొన్ని వర్గాల వారికి మాత్రమే డబ్బులు వస్తున్నాయి. కొన్ని వర్గాల వారు ఫైట్ చేసి ఇంతకన్నా ఎక్కువ తీసుకుంటున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని బ్యాలెన్స్ మెయిన్‌టెయిన్ చేయాలి. ఎందుకంటే.. బడ్జెట్‌లో నాన్-ప్లాన్ క్రింద కేటాయించిన సొమ్ములో ఎక్కువ భాగం జీతాల క్రిందకే పోతుంది. ఇప్పుడు ఎవరినైతే కాంట్రాక్టు వర్కర్లు అని లేక అవుట్‌సోర్సింగ్ అని, లేక తాత్కాలికంగా పని చేస్తున్నవారని అంటున్నామో వారందరిని రెగ్యులరైజ్ చేస్తే దాదాపు మనకున్న రాష్ట్ర బడ్జెట్ అంతా జీతాలకే సరిపోయే పరిస్థితి ఉంది. మిగతా సంక్షేమ పథకాలు ఎలా అమలు చేసుకోవాలి? మిగతా రంగాలు ఎలా చేసుకోవాలి? ఏ విధంగా బ్యాలెన్స్ చేసుకావాలి? దీనిపై ఒక వాస్తవికమైనటువంటి పాలసీని తీసుకురావాలి. వీటిని అమలు చేయడానికి చట్టాలను తయారు చేస్తాం. వాస్తవంగా వాటిని అమలుపరచాలంటే ఆచరణ సాధ్యం కానటువంటి ఇబ్బందులు వస్తాయి. వాటిని అమలుపరిస్తే వేరే వేరే కాంప్లికేషన్లన్నీ డెవలప్ అవుతాయి. కాబట్టి కొత్తగా వచ్చిన ప్రభుత్వం వీటి మీద దృష్టి పెట్టి అన్ని రంగాల వారికి సమానంగా, సముచితంగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణాల కార్మికులకు కాని ఇతర నిర్మాణాలకు సంబంధించిన కార్మికుల కోసం ఒక సంక్షేమ మండలి ఉంది. భవనాల యజమానుల నుండి ఒక శాతం సెస్సును కూడా వసూలు చేయడం జరుగుతోంది. అదే విధంగా, కార్మికులు కూడా దానిలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే దానికి తగినంత ఫీజు కూడా చెల్లించవలసి ఉంటుంది. సామాజిక భద్రత కోసం, వారి సంక్షేమం కోసం ఈ అమౌంట్‌ను ఖర్చు

పెట్టడం జరుగుతుంది. ఈ సంక్షేమ మండలిని పెట్టిన తరువాత ఎంత మొత్తం సంక్షేమ నిధికి వచ్చింది? ఈ మొత్తాలను దేనికి ఖర్చు పెడుతున్నారు? దీని వల్ల ఎంతమందికి ప్రయోజనం కలిగిందో సమాధానం చెప్పవలసిందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గంగవరం దాని మీద క్లారిఫికేషన్ అడిగాను. దాని గురించి చెప్పమనండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. వాటన్నింటి గురుంచి సమాధానం చెబుతాను.

అధ్యక్షా, రేపు తీసుకోబోయే పాలసీలో సభ్యులు చేసిన సూచనలను ఇంక్లూడ్ చేసుకొంటూ, మూడు అంశాలను ప్రాధాన్యతా క్రమంలో తీసుకోవాలని అనుకున్నాము. పారిశ్రామికంగా ప్రశాంతతను ఏర్పరచి, పరిశ్రమలను ఆకట్టుకోవడమనే దానిని ప్రధాన అంశంగా తీసుకున్నాం. రెండవది, ఇప్పుడున్నవంటి చట్టాలను కార్మికులకు నూటికి నూరు శాతం అమలుపరచి కార్మికుల యొక్క సమస్యలను కూడా పరిష్కరించడానికి మనం ప్రయత్నం చేయడం. మూడవది, ఉన్న చట్టాలలో ఏవైతే లోపాలున్నాయో వాటికి సవరణలు చేయడం ద్వారా ఇంకా పగడ్బందీగా చేసి అమలు చేయాలని అనుకుంటున్నాము. ప్రధానంగా ఈ మూడు విషయాల మీద దృష్టి పెట్టాం. ఇంకా గౌరవ సభ్యులు చెప్పిన వాటిని కూడా చేయడానికి తప్పనిసరిగా కృషి చేస్తాం.

తరువాత, కార్మికులకు సంబంధించి ఇంకొక ప్రాధాన్యతా అంశం ఏమిటంటే.. ఈఎస్ఐ. నవ్యాంధ్రప్రదేశ్‌లో కార్మికులకు అవసరమైన ఆసుపత్రులు ఎక్కడా కూడా లేవు. ఉదాహరణకు, నిన్న నేను కార్మికుల నాయకులతో, అధికారులతో సమావేశం పెడితే శ్రీకాకుళం జిల్లా పరిధి అంతా కూడా ఫార్మా ఇండస్ట్రీ ఉంది. ఇటీవల అక్కడున్న ఒక పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగింది. అధునాతనమైన అగ్ని మాపక యంత్రాలు, ఫైర్ ఇంజన్లు లేకపోవడం వల్ల చాలా ప్రమాదం జరిగింది. మన ప్రాంతంలో ఫార్మా రంగంలో ఇన్ని పరిశ్రమలున్నప్పుడు ఎందుకు వాటిని ఏర్పాటు చేయలేకపోయారని అడిగితే అవి ఖర్చు ఎక్కువ అవుతుందనీ, ఒకటి, రెండు కోట్లు అవుతుంది కాబట్టి ఎవరూ ముందుకు రావడం లేదని తెలిసింది. ప్రభుత్వం తరఫున 50 శాతం ఇస్తాను, మిగతా 50 శాతాన్ని మీరు కలెక్ట్ చేసి వెంటనే పెట్టండి అది సేఫ్టీకి ఉపయోగపడుతుందని వారితో చెపితే వారు కూడా అంగీకరించారు కాబట్టి ఆ కార్యక్రమాన్ని కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

ఈఎస్ఐ ఆసుపత్రి మనకు హైదరాబాద్‌లో చాలా పెద్దది ఉండేది. రాష్ట్రం విడిపోయిన తరువాత మనం దానిని కోల్పోయాం. నేను మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర మంత్రి గారికి కొత్తగా రాజధాని ఏర్పడినా, ఏర్పడక పోయినా సరే ఒక పెద్ద ఈఎస్ఐ ఆసుపత్రి హైదరాబాద్‌లో ఏ రకంగా ఉన్నదో అదే విధంగా విజయవాడ దగ్గర ఏర్పాటు చేయడానికి మంజూరు చేయాలని అడిగితే మీరు ఒక లెటర్ ఇవ్వండి, రూ.1300కోట్లతో విజయవాడ దగ్గర ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది.

(సభ్యుల హర్షద్వానాలు)

దానితోపాటు, ఈఎస్ఐ మెడికల్ కాలేజీని కూడా ఇవ్వమని అడగడం జరిగింది. దానికి సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. దానిని తప్పనిసరిగా తీసుకురావడానికి ప్రయత్నం చేయడమే కాకుండా, పరిశ్రమలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో అక్కడ కూడా ఈఎస్ఐ ఆసుపత్రులను ఎక్కువగా ఏర్పాటు చేయడానికి నా వైపు నుండి ప్రయత్నాలు చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : స్పిన్నింగ్ మిల్లుల గురించి కూడా అడిగారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్లుల గురించి మొత్తం స్టడీ చేశాను. ఒక రాయలసీమ ప్రాంతంలోనే కాదు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో 60 స్పిన్నింగ్ మిల్లులుంటే అవి మూత పడి ఉన్నాయని రెవ్యూ మీటింగ్‌లో అధికారులు చెప్పడం జరిగింది. దానికి అనేకమైన కారణాలున్నాయి. వారికి ఇన్సెంటివ్స్ కావాలంటే ఇవ్వడానికి, ఇంకా ఏమైనా ఇబ్బందులుంటే వాటిని పరిష్కరించడానికి దృష్టి పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గంగవరం పోర్టులో సమస్య ఉందని ప్రశ్నను అడిగిన వెంటనే దీని మీద దృష్టి పెడితే వాళ్లు అన్నది ఏమిటంటే.. ముందు వీళ్లు ఎంప్లాయిస్‌గా ఉన్నారు. ఏదో ఒక చిన్న ఇబ్బంది వచ్చిందని సంఘం పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారిని తీసి వేయడం జరిగిందనీ, వారిని తీసేసిన తరువాత వీరు సంఘ నాయకులుగా వచ్చారనేది ఒక వాదన వినపడుతోంది. ఇద్దరి మీద మనం కక్ష తీర్చుకోవడం భావ్యం కాదు కాబట్టి వారిని కూడా పనిలో పెట్టుకోమని ఆ యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగింది. వారిని మరల పనిలోకి తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, కర్నూలు పేపర్ మిల్లు గురించి చెప్పమనండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, కర్నూలు పేపర్ మిల్లులో లాకౌట్ ఎత్తి వేయడం జరిగింది కాబట్టి ఇప్పుడు వారికి జీతాలు వస్తాయి. దానిని మరల ఇప్పుడు పూర్వ స్థాయిలో మాదిరిగా పని చేయించడానికి మా కమీషనర్ గారికి ఆదేశాలు ఇస్తున్నాం. తప్పనిసరిగా దాని మీద దృష్టి పెట్టి అది మరల పనులు ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నా వల్ల ఏమైనా పొరపాట్లు జరిగితే మొహమాటం లేకుండా నేరుగా నాతో చెబితే సరిచేసుకుంటాను. ప్రెస్టేజికి పోను అని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అన్ని విషయాలు తెలుసని నేను ఎప్పుడూ అనుకోను. ప్రతి విషయం కొత్తగా భావించి దానిని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాను. సభ్యులు ఎవరైనా సరే ఒక సంఘానికో, కార్మికునికో, ఒక ప్రాంతానికో సమస్య వచ్చినా సరే నాకు తెలియజేస్తే, దానికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని సభా ముఖంగా హామీ ఇస్తున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, చిత్తూరు జిల్లా పుంగనూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల గురించి చెప్పండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, దాని గురించి నోట్ చేసుకున్నాను. కమీషనర్ గారితో మాట్లాడతాను.

శ్రీ సి. రామచందయ్య : అధ్యక్షా, కొన్ని యూనిట్లు సిక్ అవుతాయి. నేను రాష్ట్ర ఆర్థిక సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు సిక్ అయిన యూనిట్ల గురించి స్టడీ చేయించాను. మంజూరైన అప్పు త్వరగా ఆలస్యంగా ఇవ్వడం, వాళ్లు ఊహించిన విధంగా ప్రభుత్వం అనుమతించిన దాని ప్రకారం ముడి పదార్థాలు సరఫరా కాకపోవడం మొదలైన వాటి వల్ల కొన్ని ఇనిషియల్ స్టేజీలోనే సిక్ అవుతున్నాయి. కర్నూలు ఫ్యాక్టరీ గురించి నాకు కొంత అవగాహన ఉంది కాబట్టి తెలియజేస్తాను.

మ. 2.00

కర్నూలు ఫ్యాక్టరీ విషయమై నాకు కొంత అవగాహన ఉంది కాబట్టి చెబుతున్నాను. It was taken up by a first generation entrepreneur with a social commitment. ఒక లక్ష టన్ కెపాసిటీ గల రెండు మెషీన్లలో ఒక మెషీన్ రివైవ్ చేశారు. ఇంకో మెషీన్ రివైవల్ ప్రాసెస్‌లో ఉన్నప్పుడు, devastating flood కారణంగా సగం కర్నూలు మునిగిపోయింది. ట్రాన్స్‌మిషన్ లైన్లతో కలిపి మొత్తం ఫ్యాక్టరీ మునిగిపోయింది. ఈ రోజుకీ దానిని టేకప్ చేసేందుకు ఇనిస్టిట్యూషన్లు ముందుకు రావడం లేదు. ఎవరైనా ఎంటర్‌ప్రెన్యూర్స్ దానిని మళ్లీ బిల్డప్ చేయలేరు. ఆ ఫ్యాక్టరీ 100 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్ కలది. ఆర్‌బిఐ కూడా ముందుకు రావడం లేదు. బ్యాంకులు రెస్క్యూకి రావడం లేదు. ఇటువంటివాటిని ప్రభుత్వం టేకప్ చేస్తే, దాదాపు 4,5వేల మందికి ఉద్యోగం కల్పించినట్లు అవుతుంది. Reasons ascertain చేసి, if necessary the Ministry of Labour has to take-up the issue with the Financial Institutions.

శ్రీ కె. అచ్చన్నాయుడు : తప్పనిసరిగా పరిశీలన చేస్తాము. గౌరవసభ్యులు శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మగారు చెప్పినట్లు లేబర్ సమస్యలవల్లే సుమారు రెండుశాతం పరిశ్రమలు ఆగిపోతున్నాయి. విద్యుత్తు సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు వంటి కారణాలు కూడా చాలా ఉన్నాయి. అందరితో మాట్లాడి వాటికి కారణాలు పరిశీలిస్తున్నాము. ఫ్యాక్టరీ ఓపెన్ అయితేనే కార్మికుడికి పని దొరుకుతుంది. పరిశ్రమే లేకపోతే ఈ చర్చే జరగదు. ఒక పరిశ్రమ ఉంటేనే పాలసీమీద చర్చ ఉంటుంది. దానిని మనం రివైవ్ చేయాలి. కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించాలి. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తామని మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN: Today, the House met for four hours from 10 a.m. to 2 p.m. అందరూ చాలా ప్రశాంతంగా చర్చించారు. అందరికీ ధన్యవాదాలు. Now, the House is adjourned to meet on Monday, the 1st September, 2014 at 10.00 a.m.

(Then the House adjourned at 2.02 p.m. to meet again on 1.09.2014 at 10.00 a.m.)

***